www.andhrajyothy.com
srikakulam
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
శ్రీకాకుళం
శుక్రవారం 25 ఆగస్టు 2017



16



నగరాన.. జోరువాన

16లో

- పెన్షన్ కోసం కలెక్టరేట్ చుట్టూ విశ్రాంత తహసీల్దార్ ప్రదక్షిణ
- తొమ్మిదేళ్లుగా ఎదురుచూపులు
- పట్టించుకోని అధికారులు

నమఃశివాయ.. దయనీయమయ్యా!

చేతిలో సంచి... నలిగిన దుస్తులు...అలసిన రూపం... మాసిన గడ్డం... ఎక్కే మెట్టు... దిగే మెట్టు...ఇది ఏ పాత సినిమాలోని దృశ్యమో కాదు. నిత్యం శ్రీకాకుళం కలెక్టరేట్ వద్ద కనిపించే ఓ వ్యక్తి వ్యథార్థ చిత్రం. అధికారుల అలసత్వానికి...సొంత శాఖ ఉద్యోగి పింఛను విషయమే పట్టించుకోని సిబ్బంది నిర్లక్ష్యానికి ఆ వ్యక్తి సజీవ సాక్ష్యం. ఒకటీ రెండూ కాదు...తొమ్మిదేళ్లుగా తిరుగుతున్నా కనికరించని యంత్రాంగం...కరుణ చూపని అధికార గణం.. మీద పడిన వయసు...దాడి చేస్తున్న అనారోగ్యం...ఇదీ జలుమూరు విశ్రాంత తహసీల్దార్ నమఃశివాయ బాధా చిత్రం.

(కలెక్టరేట్)

అసలే విశ్రాంత ఉద్యోగి.. ఆపై అనారోగ్యం.. పట్టుమని పదిమీటర్లు కూడా నడవలేని వృద్ధాప్యం. దేవుడి పేరు పెట్టుకున్నా దయచూపని యంత్రాంగం.. కంటతడి పెట్టి వేడుకున్నా కరుణ చూపని వైనం... ఓ విశ్రాంత తహసీల్దార్ వేదన ఇది. రెవెన్యూ శాఖలో సొంతింట్లోనే సమస్యలు పరిష్కరించే పరిస్థితి - మిగతా 14 లో



రిటైర్డ్ తహసీల్దార్ నమఃశివాయ



కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న ప్రధాన మార్కెట్

చవితి కళ

- వినాయక చవితికి ప్రజలు సన్నద్ధం
- జిల్లావ్యాప్తంగా రూ.30 కోట్ల లావాదేవీలు
- పెరిగిన ధరలతో ఆర్థికభారం
- పండుగ ముసుగులో దోచుకున్న వ్యాపారులు
- బ్యాంకులకు వరుస సెలవులతో ఇక్కట్లు

ఆకాశమంత పందిళ్లు...భూదేవంత మండపాలు అన్న తీరుగా గణనాథుని పూజకు ఊరూవాడా సన్నద్ధమయ్యాయి. ఉత్సవ కమిటీలు భారీ విగ్రహాలను సిద్ధం చేస్తున్నాయి. పూజా సామగ్రి కొనుగోలుదారులతో జిల్లా కేంద్రం శ్రీకాకుళంతోపాటు టెక్కలి, పలాస, నరసన్నపేట, పాలకొండ, రాజాం, ఇచ్ఛాపురం, సోంపేట తదితర ప్రాంతాలు కిటకిటలాడాయి. జిల్లా వ్యాప్తంగా భారీ స్థాయిలో క్రయ విక్రయాలు సాగాయి. ఈసారి అత్యధిక ప్రాంతాల్లో మట్టి విగ్రహాలు పూజలందుకోవడానికి సిద్ధం కావడం గమనార్హం.

- (శ్రీకాకుళం సిటీ)

14లో

ఆరోగ్యం... ఉపయోగం

- ఆరోగ్య ఉప కేంద్రాలపై ప్రభుత్వం దృష్టి
- శిక్షణ పొందిన సిబ్బంది నియామకం
- పైలెట్ ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో 12 కేంద్రాలు ఎంపిక

(శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి)

గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలందించేందుకు ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రతి పీహెచ్‌సీ పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రాలను ఆధునికీకరించేందుకు నిర్ణయం తీసుకుంది. జిల్లాలో 81 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. వీటి పరిధిలో 478 - మిగతా 14 లో



పొన్నాడ సబ్ సెంటర్



పరిశ్రమలో ధ్వంసమైన ఫర్నీచర్

కాన్‌కాస్ట్ లే ఆఫ్

- వ్యతిరేకించిన కార్మికులు.. ఫ్యాక్టరీపై దాడి
- ఫర్నీచర్, బస్సు అద్దాలు ధ్వంసం

3లో

వరములిచ్చే.. వరసిద్ధి వినాయక



(హిరమండలం)

శుక్లాంబరధరం విష్ణుం.. శశివర్ణం, చతుర్భుజం.. ప్రసన్న వదనం ధ్యాయేత్.. సర్వ విఘ్నోప శాంతయే.. వినాయకుడంటే గుర్తొచ్చే ఈ శ్లోకంలా గణపతంటే తెల్లని వస్త్రాలు.. చంద్రవర్ణం.. నాలుగు భుజాలు.. ప్రసన్న వదనమే కాదు 32 రూపాల్లో కొలువైనాడని శాస్త్రాలు చెబుతు న్నాయి. వీటిలో 16 షడోశ గణపతులు అత్యంత ప్రాశస్త్యమైనవి. ఒక్కో స్వామిని కొలిస్తే ఒక్కో ఫలితం లభిస్తుందని భక్తుల విశ్వాసం. వినాయక చవితిని పురస్కరించకుని ఆయా మూర్తుల రూపాలు మీకోసం.

పల్లె నుంచి ఢిల్లీ వరకు ఏటా గణేష్ ఉత్సవాల్లో అందరం పాల్గొంటున్నాం. ప్రజల్లో స్వాతంత్ర్య స్ఫూర్తికి నాటి బాల గంగాధర్ తిలక్ ప్రయత్నమే నేటి ఊరూరా గణేష్‌ల సందడి. ఉండ్రాళ్లు, గడ్డిపరకకే విఘ్నాలు తొలగిస్తూ సర్వ శుభాల్ని ప్రసాదించే బొజ్జ గణపతయ్య ఖం డాంతరాల్లో ఖ్యాతి చెంది 108 రూపాల్లో ఉన్నాడని ప్రతీతి. ముఖాల సంఖ్య, చేతుల్లో ధరిం చే ఆయుధాలు, మూర్తి స్వరూపాన్ని బట్టి 32 రూపాల్లో మనకు దర్శనమిస్తుండగా మనం నిత్యం కొలిచే 16 రూపాల గణపతులు వీరే.

మోక్షమిచ్చే ..

శరత్కాల చంద్రునిలా తెలుపు రంగులోని భక్త గణపతి ప్రశాంతత, నిర్మలత్వానికి గుర్తు. చేతుల్లో కొబ్బరి కాయ, మామిడి, అరటిపళ్లు, క్షీరాన్నం ఉంటాయి. ఉపాసన, మోక్షాన్ని కోరుకునేవారూ ఈయనను పూజిస్తారు.

భయాన్ని పారదోలే..

అస్తమించే సూర్యుని రంగులోని ఈ స్వామి తొడ పై అమ్మవారు (శక్తి)ని కూర్చుండబెట్టుకుని ఉంటాడు. అంకుళం, పూలదండ, అభయ ముద్రలో ఉండే ఈ స్వామిని తాంత్రిక ఉపాసకులు కొలు స్తుంటారంటారు. మనసారా ధ్యానిస్తే భయాలు తొలగిస్తా డని ప్రగాఢం.

జ్ఞానానికి..

శ్వేతవర్ణం.. నాలుగు ముఖాలతో పేరుకు తగ్గట్టుగానే బ్రాహ్మణుని స్ఫూరించేలా ఉంటాడు. ద్విజగణపతి. దండ, కమండాలు, తాళపత్ర గ్రంథాలు కలిగి ఉంటాడు. స్వామిని ధ్యానించే విద్యార్థుల్లో ఆలోచన శక్తి పెరుగుతుందని, ఆరాధించే భక్తులకు జ్ఞానాన్ని ప్రసాదిస్తాడని విశ్వాసం.

కోరికలు తీర్చే..

బంగారు వర్ణంలో మెరుస్తూ ఆనంద తాండవం చేసే నృత్యగణపతి ఆనంద ముఖానికి భిన్నంగా చేతుల్లో పాళం, అంకుళం, గొడ్డలి, దంతం వంటి ఆయుధాలుంటాయి. తక్షణ కోరికలు తీరుస్తాడని, తృప్తి, మనశ్శాంతి లభిస్తాయని ఈ స్వామిని ఆరాధిస్తారు.

రక్షణనిచ్చే ..

బంగారు రంగులో శుక్లాంబర ధరం శ్లోకంలో చెప్పినట్లు విష్ణురూపుడు. శ్రీహరిలాగే స్వామి చేతుల్లో శంఖ చక్రాలు కనిపిస్తాయి. చెరుకుగడ, విల్లు, బాణం, పాళం, గొడ్డలి, పూలదండ చేతుల్లోగల ఈయనను విఘ్నరాజ, భువనేత గణపతని కూడా అంటారు. శత్రువుల నుంచి రక్షిస్తాడని భక్తులు కొలుస్తారు.

వ్యాపారులకు ..

నీలివర్ణం. తాంత్రిక స్వరూపం. శక్తి సమేతుడై నీలి రంగు కలప. దానిమ్మ పండు, వరికంకులు, వీణ, జప మాలతో ఉంటాడు, వ్యాపార రంగాల్లో ఎదురయ్యే కష్టాలను తొలగిస్తాడని నమ్మకం. న్యాయం తమ పక్షాన ఉన్నా ఆలస్యం జరిగినపుడు ఆరాధిస్తే ఆదుకుంటా డంటారు. అయితే ఈ స్వామి ఆరాధనలో ఏ మాత్రం తేడావచ్చినా దుష్ఫలితాలు వస్తాయని పండితులు చెబుతున్నారు.

కష్టం తీర్చే ..

హరితవర్ణం.. ఐదు ముఖాలతో ఉండే స్వామి చేతుల్లో అభయ, వరద ముద్రలుంటాయి. పాశం, దంతం, జప మాల, పూలదండ, గొడ్డలి, సుత్తి, ఉండ్రాయిని, తీపి కుడుము, పండుతో దర్శనమిచ్చే ఈ స్వామి బలహీనులకు అండగా ఉంటాడంటారు. కష్టమైన పనిని చేయాల్సి వచ్చినపుడు, ప్రయాణాల్లో ప్రమాదాలు కలగకూడదన్నా మదిలో తలుచుకుంటే చాలు అండగా నిలుస్తాడంటారు.

విఘ్నాలు తప్పించే..

గోధుమ వర్ణంతో.. ఎడమ తొడపై శక్తి, మూడు కన్నులు, తలలో నెలవంకతో తండ్రి శివున్ని స్ఫురింపచేస్తాడు మహాగణపతి. చెరుకుగడ, దానిమ్మ పండు, కమలం, విల్లు, చక్రం, పద్మం, పాశం కలిగిన స్వామి కోరిన కోర్కెలు తీర్చుతూ సిరిసంపదలు, ఆయురారోగ్యాలు అందిస్తాడంటారు. ఏలినాటి శని ఉన్న సమయాల్లో విఘ్నాలు కలుగకుండా కాపడతాడని నమ్మకం.



వృత్తిలో వృద్ధినిచ్చే లక్ష్మీగణపతి

శ్వేతవర్ణంతో సిద్ధి.. బుద్ధి సమేతుడే రెండు చేతుల అమ్మవార్లను దగ్గరకు తీసుకున్నట్లు కనిపించే వినాయకుడే లక్ష్మీగణపతి. అంతే తప్ప ఒక్క లక్ష్మీతో కూడిన గణపతికాదు. వరదముద్రలో ఒక చేయి, పాశం, అంకుశం, చిలుక, కల్పవృక్షశాఖ, కమండలం, కత్తి, దానిమ్మ పండుతో ఉన్న ఈయనను కొలిస్తే వృత్తి, వ్యాపారాల్లో వృద్ధినిస్తాడని భక్తుల నమ్మకం.

సిరిసంపదలకు..

మందారపువ్వు రంగులో మనోహరంగా కనిపించే క్షిప్ర గణపతి చేతుల్లో విరిగిన దంతం, కల్పవృక్షశాఖ, పాళం, అంకుళం, తొండంతో రత్నఖచిత కలశాన్ని పట్టుకుని ఉంటాడు. నమ్మి కొలిచే భక్తులపై కరుణాకటాక్షాలు చూపుతూ సిరిసంపదలు కురిపిస్తాడంటారు.

సఖ్యతకు..

బంగారు మేనిచాయ.. ఒడిలో హరితవర్ణ శక్తితో తాంత్రిక స్వరూపుడు. నీలిరంగు పుష్పాలు, వరికంకి, తామరపువ్వు, చెరుకు విల్లు, బాణం, దంతం, దరించి ఉన్న స్వామిని పూజిస్తే భార్యభర్తల మధ్య సఖ్యత పెరుగుతుందని, తెలిసి చేసిన పాపాలు పోతాయంటారు.

విజయమిచ్చే విజయగణపతి

మూషికా వాహనంతో ప్రసన్నవదనుడైన ఈ స్వామినే మనమందరం పూజిస్తాం. నాలుగు చేతుల్లో పాళం, అంకుళం, దంతం, మామిడినండు కల్గి, వృత్తి, వ్యాపారం, ఉద్యోగం ఏ రంగంలోనైనా శాశ్వత విజయాన్ని భక్తులకు అందిస్తాడని ప్రతీతి.

పరిశీలనాశక్తి నిచ్చే బాలగణపతి..

ఉదయం సూర్యుని రంగులో మెరుస్తూ పసి మనస్త త్వం కలిగి ఉంటాడు స్వామి బాలగణపతి. పేరుకు తగ్గట్టుగా చేతు ల్లో ఆయుధాలు కాకుండా అరటి, మామిడి, పనస పండు, చెరకుగడ, ఉండ్రయిని తొండంతో పట్టుకుని ఉంటాడు. భక్తిగా పూజిస్తే పరిశీలించే శక్తి కలుగుతుం దని నమ్మకం.

వ్యాధుల నుంచి విముక్తికి..

రుధిర వర్ణంలోని తరుణ (యవ్వన) గణపతిలో రోషం, శౌర్యం ప్రతిబింబిస్తూ ఎనిమిది చేతుల్లో రెండింట్లో పాళం, అంకుళం, మిగతా వాటిల్లో వెలగ పండు, వరికంకులు, దంతం, కుడుము, నేరేడు, చెరకుగడతో ఉంటాడు. దీర్ఘకాలిక వ్యాధుల నుంచి విముక్తి, చేపట్టిన కార్యాన్ని సాధించాలనే పట్టుదల పెరుగుతుందని ప్రతీతి.



విజయమిచ్చే వీర..

ఎరుపు రంగు, పదహారు చేతులతో వీరత్వం ఉట్టిపడేలా ఉంటాడు. శత్రు సంహారుకుడిగా పూజించే ఈయన చేతుల్లో ధనస్సు, బాణం, చక్రం, త్రిశూలం, బేతాళం, పరశువు, ఖడ్గం, గద, పాళం, అంకుళం, ఈటె, సుత్తి, పాము, పలుగు, గండ్ర గొడ్డలి, శక్తితో భీకరంగా కనిపిస్తాడు. ధైర్యాన్ని అందిస్తాడని భక్తుల విశ్వాసం.

మంత్ర సిద్ధికి..

పసుపు, బంగారు వర్ణంలో పూజలు అందుకునే సిద్ధి గణపతి చేతిలో మామిడిపండు, పూలగుత్తి, చెరకుగడ, గొడ్డలి చేపట్టి ఉంటాడు. ఈయన్ను కొలిస్తే మంత్రసిద్ధి, కోరికలను తీర్చి మోక్షం ప్రసాదిస్తాడని ప్రతీతి.

నేత్రదానం.. మహాదానం

నేటి నుంచి 32వ నేత్రదాన పక్షోత్సవాలు

(శ్రీకాకుళం,ఆంధ్రజ్యోతి)

అన్ని దానాల్లో కంటే నేత్రదానం మహాగొప్పది అని పెద్దలన్నారు. కంటి చూపులేకుంటే లోకాన్ని చూడలేరు. మారుతోన్న కాలం... ఆధునిక సాంకేతికత, అవగాహనతో అంధత్వాన్ని జయించేయవచ్చు. మరణానంతరం నేత్ర దానం చేయడం వల్ల అవే కళ్లతో ప్రపంచాన్ని చూడవచ్చు. ఇప్పటికీ ప్రజల్లో అవగాహనలేమి కారణంగా ఆశించిన స్థాయిలో ముందుకు రావడంలేదు. నేటి నుంచి 32వ నేత్రదాన పక్షోత్సవాలను జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ నిర్వహించనుంది.

● నేత్రదానం అంటే...

మనిషి మరణానంతరం ఆరు గంటలలోపు కంటిలోని కార్నియా (నల్ల గుడ్డుపై పొర)ను తీసి మరొకరికి అమర్చే ప్రక్రియను నేత్రదానం (కార్నియల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ లేదా కెరటో ప్లాస్టీ) అంటారు. ప్రపంచంలో అంధులలో ఇరవై శాతం మన దేశంలోనే ఉన్నారు. దేశవ్యాప్తంగా 1.2 కోట్లు అంధులు ఉన్నారన్నది గణాంకాలు చెబుతున్నాయి. కళ్లను వ్యక్తి మరణం తర్వాత మాత్రమే ఎవరైనా దానం చేయగలరు. మన జిల్లాలో 27వేల మంది నేత్ర సమస్యలతో బాధపడుతున్నారు. అలాగే 2700 మంది అంధులు ఉన్నారని నివేదికల ద్వారా స్పష్టమవుతోంది.

● నేత్రదానం ఎవరికి అవసరం :

పౌష్టికాహార లోపం, ఇన్ఫెక్షన్లు, కెమికల్ బర్న్స్, కంజెనిటల్ డిజార్డర్స్ (పుట్టుకతో వచ్చిన లోపాలు), గాయాలు కొన్ని రకాల కంటి శస్త్రచికిత్సల తర్వాత నల్ల గుడ్డుపై పొర దెబ్బతిన్నవారికి అవసరం.

● వీరు నేత్రదానం చేయవచ్చు :

దృష్టిలోపాలు వల్ల కళ్లద్దాల ధరించేవారు, చక్కెరవ్యాధి, రక్తపోటు, గుండెపోటు, ఆస్తమా, క్షయవ్యాధి గ్రస్తులు, కేటరాక్ట్ శస్త్రచికిత్స చేయించుకున్నవారు, ప్రమాదాల్లో మరణించినవారు కూడా నేత్రదానం చేయవచ్చు.

● నేత్రదానానికి ఎవరి కళ్లు పనికిరావు ?

హెచ్ఐవీ, హెపటైటిస్ బి, రాబిస్, పాముకాటు, బ్లడ్‌కాన్సర్, సెప్టిసీమియా లాంటి వ్యాధిగ్రస్తులున్నవారి నేత్రదానానికి పనికిరావు.

● ఇదీ జిల్లాలో పరిస్థితి :

జిల్లాలో కార్నియా సేకరణకు సంబంధించి రెండు కేంద్రాలు ఉన్నాయి. నగరంలో మగటపల్లి కల్యాణ్ ఇండియన్ రెడ్‌క్రాస్ నేత్రసేకరణ కేంద్రం ఉంది. అలాగే సోంపేటలో ఆరోగ్యవరం కంటి ఆసుపత్రి నేత్రసేకరణ కేంద్రం ఉంది. 2008 నుంచి జిల్లాలో నేత్రదానానికి వేలాది మంది అంగీకారం తెలిపినా కేవలం 346మంది నుంచి మాత్రమే కార్నియాను సేకరించగలిగారు. 2008-09లో 8, 2009-10లో 38, 2010-11లో 126, 2011-12లో 90, 2012-13లో 70, 2013-14లో 96, 2014-15లో 96, 2015-16లో 80, 2016-17లో 64, 2017లో ఇప్పటివరకు 22 కార్నియాలను మొత్తం 692 కార్నియాలను సేకరించగలిగారు.

కార్మిక చట్టాన్ని ఉల్లంఘిస్తే ఆందోళనే..

● సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోవిందరావు ● కలెక్టరేట్ వద్ద కాన్‌కాస్టు కర్మాగార కార్మికుల ధర్నా

కలెక్టరేట్: కార్మిక చట్టాన్ని ఉల్లంఘిస్తే ఆందోళన తప్పదని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.గోవిందరావు హెచ్చరించారు. ఆమదాల వలస మండలం దూసి కాన్‌కాస్టు కర్మాగారం కార్మికులు సమస్యలపై సీఐటీయూ అధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాన్‌కాస్టు కర్మాగార యాజమాన్యం పూర్తిగా కార్మిక చట్టాన్ని ఉల్లంఘిస్తోందన్నారు. ఆరు నెలలుగా కార్మికులకు వేతనాలివ్వకుండా లే- ఆఫ్ ప్రకటించటం దారుణమన్నారు. ముందస్తు నోటీసు ఇవ్వకుండా అక్రమ లే-ఆఫ్ ప్రకటించటం కార్మిక చట్టం ఉల్లంఘనేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాజమాన్యం వేతన బకాయిలు చెల్లింపులో జాప్యం చేస్తే కర్మాగారం నుంచి యాజమాన్యాన్ని కదలనీయమని హెచ్చరించారు. కార్మికులకు వేతన బకాయిలు చెల్లించి కర్మాగారాన్ని తెరిపించాలన్నారు. అలాగే కార్మికులకు పనికి తగిన వేతనం అందించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె.ధనంజరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ ధర్నా కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు టి.రాము, డి.కాళీదాస్, బి.మోహనరావు, పి.రామచంద్ర రాజు, ఎన్. వాసు దేవరావు, ఎ. గోవిందరావు ఎం.లక్ష్మణరావు, పి. రాజశేఖర్, కె.రామానుజం, టి.రమణారావు, తమ్మినేని రామారావు, పేడాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న సీఐటీయూ నేతలు .. కార్మికుల దాడిలో పగిలిన కాన్‌కాస్ట్ బస్సు అద్దం

కాన్‌కాస్ట్ వద్ద ఉద్రిక్త వాతావరణం..

దూసి (ఆమదాలవలస రూరల్): మండలంలోని దూసి కాన్‌కాస్ట్ కర్మాగారంలో గురువారం నుంచి లే ఆఫ్‌ను యాజమాన్యం ప్రకటించింది. దీంతో యాజమాన్యం కార్మికుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. కర్మాగారం శాశ్వత ప్రతిపాదికన నియమితులైన కార్మికులను మాత్రమే లోపలకి అనుమతించడంతో కాంట్రాక్టు కార్మికులు ఒక్కసారిగా కర్మాగారంలోకి ప్రవేశించి కంపెనీ బస్సు, కారు అద్దాలతో పాటు ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. పరిస్థితి విషమించడంతో పోలీసుల విచ్చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. కర్మాగారంలోకి రావాల్సిన ముడిసరుకు కొనుగోలు ధరలు పెరగడం, మార్కెట్‌లో ఇక్కడ తయారయ్యే సరుకు ధర తగ్గడంతో కర్మాగారాన్ని లే ఆఫ్ ప్రకటించాల్సి వచ్చిందని యాజమాన్యం నోటీసులో తెలిపింది. అయితే కర్మాగారంపై దాడి చేసిన కార్మికులపై పోలీసులు కేసు నమోదు చేశారు. కార్మికులు బగాది మల్లేశ్వరరావు, తిర్లంగి దివాకర్, మొదలవలస శ్రీనివాసరావు, సనపల రాజు, దవళ కృష్ణ, లఖినేని నాగేశ్వరరావుతో పాటు మరికొంత మంది కార్మికులపై కేసులు నమోదు చేశారు.

పట్టపగలే చోరీ

4 తులాల బంగాం, రూ.40 వేల నగదు అపహరణ

భయాందోళనలో ప్రజలు

రణస్థలం : మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపాన జె.ప్రకాష్ ఇంట్లో గురువారం పట్టపగలే గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డారు. ఇంట్లో ఎవ్వరూ లేని సమయం చూసి 10:45 సమయంలో ఇంటి తాళం విరిచి, బీరువాను తెరిచి నాలుగు తులాల హారం, రూ.40 వేల నగదు చోరీ చేశారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాం తంలో పట్టపగలు చోరి జరగడంపై స్థానికులు భయాందోళనలు చెందుతున్నారు. ఘటనా స్థలానికి జెఆర్‌పురం ఎస్‌ఐ వి.సత్యనారాయణ చేరుకొని పరిశీలించారు. క్లూస్‌టీమ్‌కు సమాచారం ఇవ్వడంతో వారు చేరుకొని వేలిముద్రలను పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.



వేలిముద్రలను పరిశీలిస్తున్న క్లూస్ టీమ్

అంబేద్కర్ వర్సిటీలో ..

ఆరుగురు విద్యార్థులపై చర్యలు!

ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో మంగళ, బుధవారాల్లో జరిగిన సంఘటనలకు సంబంధించి ఆరుగురు విద్యార్థులపై చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధమైంది. వంశధార హాస్టల్‌లో మంగళవారం రాత్రి జరిగిన సంఘట నను వర్సిటీ అధికారులు తీవ్రంగా పరిగణించారు. విద్యార్థుల మధ్య ఇగో సమస్య చిలికి చిలికి గాలివానలా మారింది. స్నేహపూర్వక వాతావరణంలో చదువుకోవల్సిన విద్యార్థులు అనవసర పంతాలకు పోయి ఇంతవరకు తెచ్చుకున్నారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. వంశధార హాస్టల్ (పురుషులు)లో మంగళవారం రాత్రి భోజనానికి ముందు, ఆ తర్వాత జరిగిన సంఘటనలు, బుధవారం ఉదయం ఎల్‌ఎల్‌బీ విద్యార్థి వద్ద మొబైల్ లాక్కొన్న సంఘటనపై ఆరుగురు విద్యార్థులను బాధ్యులను చేశారు. ఇన్‌ఛార్జి వీసీ ప్రొఫెసర్ జి.నాగేశ్వరరావుకు విద్యార్థులు వేర్వేరుగా ఫిర్యాదు చేసుకున్న విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన ఇన్‌ఛార్జి వీసీ త్రిసభ్య కమిటీని విచారణకు ఆదేశించారు. వర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.చిరంజీవులు, చీఫ్ వార్డెన్‌ప్రొఫెసర్ బి.అడ్డయ్య, డిప్యూటీ వార్డెన్ డాక్టర్ జి.సంజీవయ్య విద్యార్థులతో వేర్వేరుగా మాట్లాడారు.

హాస్టల్ నుంచి సస్పెండ్ చేసే అవకాశం..

అంబేద్కర్ వర్సిటీలో జరిగిన సంఘటనకు సంబంధించి ఆరుగురు విద్యార్థులపై చర్యలకు త్రిసభ్య కమిటీ సూచించింది. ఇందులో ఎల్‌ఎల్‌బీ విద్యార్థులు ఇద్దరు, కామర్స్ అండ్‌మేనేజ్‌మెంటు విభాగానికి చెందిన విద్యార్థులు నలుగురు ఉన్నారు. ఎంకాం విద్యార్థిపై చేయి చేసుకున్నందుకు, హాస్టల్ సిబ్బంది అనుమతి లేకుండా వ్యవహరించినందుకు, ఓ విద్యార్థి నుంచి దౌర్జన్యంగా మొబైల్ లాక్కొన్నందుకు త్రిసభ్య కమిటీ తప్పుగా గుర్తించింది. దీనిపై రిజిస్ట్రార్ కార్యాలయానికి కమిటీ సభ్యులు విచారణ నివేదికను గురువారం సమర్పించారు.

పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

జలుమూరు: మండలం చిన్న దూగాం గ్రామానికి చెందిన దుంగ దుర్గారావు (31) బుధవారం పురుగు మందు తాగి అపస్మారక స్థితికి చేరుకుని బుధవారం రాత్రి మృతి చెందాడు. అతడు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని గ్రామస్థులు తెలిపారు. మందులు వాడినా వ్యాధి నయం కాకపోవడంతో మానసికంగా ఇబ్బందిపడేవాడని చెప్పారు. ఈ బాధతో అతడు ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. భార్య భారతి ఫిర్యాదు మేరకు హెచ్‌సీ కృష్ణమూర్తి సంఘటనా స్థలానికి చేరుకొని శవపంచనామా జరిపించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సి తెలిపారు. దుర్గారావుకు భార్య భారతి, కుమారుడు కార్తీక్ (7) కుమార్తె చాందిని (5) ఉన్నారు.



పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న దుర్గారావు

వైఎస్ విగ్రహం వద్ద యువతి హల్‌చల్

పలాస: కాశీబుగ్గలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం దిమ్మపైకి ఎక్కి గురువారం ఓ యువతి ఎక్కి హల్‌చల్ చేసింది. విగ్రహానికి నీటితో కడిగి పువ్వులు చల్లి చేతికి తాడు కట్టి బోరున విలపించింది. ఏడాదికోసారి వైఎస్ వర్ధంతి, జయంతి సందర్భాల్లో వైసీపీ నాయకులు వచ్చి విగ్రహాన్ని కడిగి పూలమాలలు వేయడం సహజం. కాని ఎటువంటి కార్యక్రమాలు లేకుండానే ఓ మహిళ విగ్రహానికి సంప్రోక్షణ చేయడం విశేషం.



వైఎస్ విగ్రహం వద్ద చేతికి తాడు కడుతున్న మహిళ



అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న వైద్యుడు రాజేంద్రప్రసాద్

అంబులెన్స్ సేవలు ప్రారంభం

హరిపురం: మందస మండలంలోని హరిపురం గురువారం గాయత్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంబులెన్స్ సేవలను వైద్యుడు సంపతిరావు రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజలకు ఏవిధమైన వైద్యసేవలు అవసరమైనా 8897554499 నెంబర్‌కు ఫోన్‌చేయాలని కోరారు. కార్యక్రమంలో మందస, హరిపురం వైద్యులు టి.పాపినాయుడు, చిన్నంనాయుడు, కొర్ల కన్నారావు, కనగల జగ్గారావు, పేర్రాజు, బాడ జగన్నాయుకులు, డొంకూరు తిరుపతిరావు, కర్రి గోపాలకృష్ణ, దుంపల లింగరాజు, వి.మాధవరావు, కె.వెంకటరావు, మురళీచౌదరి పాల్గొన్నారు.

మొక్కలతోనే మానవాళి మనుగడ



మొక్క నాటుతున్న సర్పంచ్ గోపాలకృష్ణ

జీఆర్‌పురం(హరిపురం):భావితరాల భవిష్యత్,మానవాళి మనుగడకు మొక్కలతోనే సాధ్యమని జీఆర్‌పురం సర్పంచ్ కర్రి గోపాలకృష్ణ తెలిపారు.గురువారం మందస మండలంలోని జీఆర్‌పురం కస్తూర్బాగాంధీ బాలికలపాఠశాల ఆవరణలో ఎస్‌వో శారద ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాఠశాల ఆవరణలో మొక్కను నాటి సంరక్షించుకునే బాధ్యతను తీసుకోవాలని కోరారు. మొక్కల పెంపకంపై చేపట్టిన వ్యాసరచన, వృక్తత్వ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, లక్ష్మి, కవిత పాల్గొన్నారు.

010 పద్దు ద్వారా జీతాలివ్వండి

మందస: వీఆర్‌ఏలకు 010 పద్దు కింద జీతాలు చెల్లించాలని, కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని వీఆర్‌ఏ సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు జి.మధుసూదనరావు, బి.గణపతిరావు డిమాండ్‌చేశారు. మందసలో ఆ సంఘ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్‌ఏలకు వీఆర్‌వోలుగా పదోన్నతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న అటెండర్, వాచ్‌మెన్, కంప్యూటర్ ఆపరేటర్లు, డ్రైవర్ పోస్టులను భర్తీచేయాలని కోరారు. వీఆర్‌ఏలకు 75 శాతం పదోన్నతులు కల్పించాలని, ఉద్యోగవిరమణ చేసిన వీఆర్‌ఏలకు రెవెన్యూ ఉద్యోగులతో సమానంగా బెన్‌ఫిట్స్ ఇవ్వాలని డిమాండ్‌చేశారు. పింఛన్ల సౌకర్యం కల్పించాలని, డీఏ రూ.500 పెంచాలని, హెల్త్‌కార్డులు ప్రవేశపెట్టాలని, నియమితులైన వీఆర్‌ఏలకు రెగ్యులర్ చేయాలని తహసీల్దార్ పీవీ.శ్యామసుందరరావుకు వినతిపత్రం అందజేశారు. వీరితో పాటు కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసరావు, సీఐటీయూ నాయకుడు ఎం.కోదండరావు ఉన్నారు.

కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని వినతి

శాసనం(పలాస): వీఆర్‌ఏలకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని పలాస మండల వీఆర్‌ఏల సంఘ నాయకులు జి.చంద్రశేఖర్, వి.అప్పారావు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో వారు మాట్లాడుతూ ప్రభుత్వోద్యోగులుగా గుర్తించి డీఏ రూ.500 పెంచాలని, 75 శాతం వీఆర్‌వోలుగా ప్రమోషన్లు కల్పించాలని, పదో పీఆర్‌సీ అమలుచేయాలని, 1849 జీవో ప్రకారం వారసత్వ ఉద్యోగులు నియమించాలని, నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో వై.సాయమ్మ, బి.పార్వతి, కె.వెంకట్రావు, ఎం.తాతారావు, వరలక్ష్మి, కేశవరావు పాల్గొన్నారు.

రాళ్లు తేలి..గోతులమయమై

● పొలంగట్లు..కొండవాలుల గుండా రాకపోకలు ● వర్షాకాలంలో తప్పని అవస్థలు ● నియోజకవర్గంలో గిరిజన పల్లెల్లో రోడ్ల దుస్థితి



రాళ్లుతేలిన పంకాలా గ్రామ రహదారి

గిరిజన పల్లెలకు సరైన రోడ్డు సదుపాయం లేక వర్షాకాలంలో ఏటా అవస్థలు తప్పడంలేదు. అడుగడుగునా రోడ్లు గోతులమయంకావడంతోపాటు రాళ్లు తేలాయి. నేటికీ పక్కారోడ్లు లేకపోవడంతో పొలంగట్టు..కొండవాలుల గుండా గ్రామాలకు చేరుకోవల్సివస్తోంది.

హరిపురం:పలాస నియోజవర్గంలోని గిరిజన గ్రామాల రోడ్లు అధ్వానంగా మారాయి. పలు గ్రామాలకు పొలంగట్ల మీదుగా చేరాల్సివస్తోంది. కాలిబాటలే రహదారులుగా మారడంతో కనీసం వాహనాలు వెళ్లే మార్గం కరువయ్యింది. దీంతో అధికారులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు దూరమవుతున్నాయి. మందస మండలంలో పదికిపైగా గిరిజన గ్రామాలకు రోడ్లు లేక చేరుకోవడానికి అవస్థలు తప్పడంలేదు. పలాస మండలంలోని లొత్తూరు పంచాయతీలోని గూడేలకు చేరే రహదారులు అధ్వానంగా ఉన్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో గుడ్డికోల, లక్ష్మీపురం, రఘునాథపురం, పుంకాల, కోయోడుపేట, డలకాయ, దలసరితోపాటు పలు పల్లెలకు కాలిబాటలే ఆధారం. నేటికీ పలు గిరిజన తండాలకు సరైన రోడ్డు సౌకర్యం లేక తోటలు, కొండవాలులు, రాళ్ల మధ్య గిరిజనులు రాకపోకలు సాగించాల్సివస్తోంది.

నాణ్యతాలోపంతో.. ఏడాది గడవకుండానే..

సాబకోటరోడ్డు,చిన్నకోష్ఠ, బుడార్సింగి తదితర రోడ్లు రూ.కోట్ల వ్యయంతో నిర్మించినా నాణత్యలోపం పుణ్యమాని ఏడాది గడవక ముందే రాళ్లుపై తేలి కాలి నడకకూ కష్టతరంగా మారింది. దీంతో పాటు ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు మరింత అధ్వానంగా మారాయి.కళింగదల్, డబార్సింగి రిజర్వాయర్ మిగులు నీటి ప్రవాహం వల్ల వర్షాకాలంలో పదుల సంఖ్యలో గ్రామాలకు రవాణా సౌకర్యం నిలిచిపోతోంది. చీపి రోడ్డుకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేస్తే ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన సౌకర్యం కలుగుతుందని పలువురు చెబుతున్నారు.



గుడ్డికోల గ్రామానికి ఈ కాలిబాటే రహదారి

అన్నిగ్రామాలకూ రోడ్లు



ప్రభుత్వం అన్ని గ్రామాలకూ రహదారి సౌకర్యం కల్పించేలా ప్రణాళికలు చేపట్టింది.దీనిలో భాగంగా ఉపాధి నిధులతో నిర్మించి, ప్రజలకు ఇక్కట్లు లేకుండాచేస్తాం.ఐటీడీఏ విభాగం కింద ఉపాధి నిధులతో రోడ్డు సౌకర్యం కల్పిస్తాం.

-సీహెచ్ తవిటినాయుడు, జేఈఈ, ఐటీడీఏ, మందస

ఉపాధి నిధులు కేటాయించాలి



ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి ప్రత్యేకం నిధులు కేటాయించకపోయినా.. కనీసం ఉపాధి నిధులు కేటాయించి రోడ్లు నిర్మాణం ప్రారంభిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు ఉపాధితో పాటు రహదారి సౌకర్యం కలుగుతుంది.

-సాలిన చిరంజీవులు, సువర్ణాపురం

ఉన్న రోడ్లకే మెరుగులు..



ప్రస్తుతం ఉన్న రోడ్లకే ప్రభుత్వం నిధులు కేటాయించి మెరుగులు దిద్దుతోంది తప్ప కొత్తగా రోడ్లు నిర్మించడంలేదు. ఏజెన్సీలో ఎప్పటి నుంచో రోడ్డు సౌకర్యంలేని గుడ్డికోల, రఘునాథపురం తదితరగ్రామాలకు పూర్తిస్థాయిలో కొత్తరోడ్లు నిర్మిస్తే ఎంతో ప్రయోజనకరం.

-సవర చంద్రమ్మ, సర్పంచ్, కొండలోగాం

రోడ్డు నిర్మించాలి



ఏజెన్సీ ప్రాంతంలో అన్ని పల్లెలకు పూర్తిస్థాయిలో రోడ్లు నిర్మించాలి. వ్యాధుల సమయంలో ఎటువంటి చిన్న సమస్య వచ్చినా తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నాం. రేషన్ సరుకులకోసం దుకాణాలకు వెళ్లేందుకు ప్రజల కష్టాలు అన్నీఇన్నీ కావు.

- సవర జయ, సర్పంచ్, నర్సింగపురం

గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి

వైసీపీ సమన్వయకర్త సీదిరి అప్పలరాజు

బిన్నల(హరిపురం): గ్రామస్థాయిలో వైసీపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పనిచేయాలని పలాస నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త సీదిరి అప్పలరాజు పిలుపునిచ్చారు. మందస మండలంలోని బిన్నలలో గురువారం వైసీపీ బూత్, గ్రామకమిటీలు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాలలో మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డిపై టీడీపీ నాయకుడు అభిరుచి మధు దాడి చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. దాడిచేసిన వారిని అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని డిమాండ్‌చేశారు. ప్రజాస్వామ్యదేశంలో నాయకులపై మారణాయుదాలతో దాడులు చేస్తే ప్రజలకు ఏం రక్షణ లభిస్తుందన్నారు. ఎన్నికల సమయంలోనే ఆయుధాలతో దాడులకు పాల్పడడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు.కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్ట కుమారస్వామి, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు బాడ జగన్నాయకులు, నాయకులు అగ్గున్న సూర్యారావు, దల్లి జానకిరావు, మార్పు మన్మథరావు, యవ్వారి నాగేశ్వరరావు, బమ్మిడి భూపతిరావు, రాఘవదాసు, కృష్ణమూర్తి, రాపాక శేషగిరి, సాలిన లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీదిరి అప్పలరాజు

తలనొప్పితో బాలుడు మృతి

వజ్రపుకొత్తూరు: మండలంలోని బెండి ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్న బాలుడు ఎర్రా శంకరరావు(6) తీవ్ర తలనొప్పితో గురువారం మృతి చెందాడు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన అనంతరం తీవ్ర తలనొప్పిగా ఉందని ఉపాధ్యాయుడికి చెప్పి ఇంటికి వెళ్లాడు. దీంతో శంకరరావు తల్లిదండ్రులు రామారావు, జ్యోతి ఆస్పత్రికి తీసుకువెళ్లడానికి బయలుదేరిన సమయంలో మృతిచెందాడు. ఈవిషయం తెలుసుకున్న తహసీల్దార్ రమణయ్య, ఎంఈవో కృష్ణప్రసాద్ బెండి పాఠశాల, విద్యార్థి ఇంటికి వెళ్లి విచారించారు. అయితే శంకరరావు కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు పలువురు చెబుతున్నారు.

మోదీ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లండి

సాయికాలనీ(పలాస): బీజేపీ బలోపేతానికిచర్యలు తీసుకుంటున్నామని మాజీ ఎంపీ, ఆ పార్టీ నాయకుడు డాక్టర్ కణితి విశ్వనాథం తెలిపారు. గురువారం స్థానిక సాయికాలనీ గాలిమేడ వద్ద జరిగిన బీజేపీ బూత్ లెవల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్రమోదీ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువగా తీసుకెళ్లడానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పాలవలసవైకుంఠరావు, డాక్టర్ ఆర్.ఆనందరావు, సూరిబాబు, కె.బుజ్జి, కేపీ రామన్న, హెచ్.ఎండుదొర, నియోజకవర్గ ఇన్‌చార్జి కొర్రాయి బాలకృష్ణయాదవ్, సీరపు జోగారావు, బూర్జిపాటి హరికృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విశ్వనాథం

విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలు

లొత్తూరు(పలాస): మండలంలోని లొత్తూరు గిరిజన పాఠశాలలో విద్యార్థులకు పలాస ప్రభుత్వాస్పత్రి వైద్యుడు బి.కృష్ణారావు గురువారం నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదుగురు విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వరప్రసాదరావు, ఉపాధ్యాయులు సూర్యనారాయణ, డీఎస్.మూర్తి పాల్గొన్నారు.



కంటి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



కిటకిటలాడుతున్న కేటీరోడ్డు
మార్కెట్‌లో శివుని రూపంలో ఉన్న వినాయక విగ్రహం

జంట పట్టణాల మార్కెట్‌లో....
వినాయక చవితి సందడి

పలాస:పలాస-కాశీబుగ్గ జంటపట్టణాల్లో మార్కెట్‌కు గురువారం వినాయకచవితి సందడి నెలకొంది. చవితికి అవసరమైన సామగ్రి, వినాయకుడి విగ్రహాలకొనుగోలకు చుట్టుపక్కల గ్రామాల వినియోగదారులు రావడంతో కిటకిటలాడింది. పాతజాతీయరహదారిపై విగ్రహాలు విక్రయించారు. మూడురోజుల నుంచి యలమంచిలి, అనకాపల్లి, విశాఖపట్నం ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారులు విగ్రహాలు అమ్మకాలకు పెట్టారు. రూ.లక్షలు పెట్టుబడి పెట్టి తీసుకువచ్చిన విగ్రహాలు కొనుగోలుచేస్తారోలేదోనన్న సందేహాలు వ్యక్తమయ్యాయి. రూ.25వేలు ఖరీదుచేసే విగ్రహాలు బుధవారం రూ.10వేలకే విక్రయించిన వ్యాపారులు గురువారం మాత్రం రెట్టింపు ధరకు విక్రయించారు. పర్యావరణవేత్తలు మట్టి విగ్రహాలపై అవగాహన కల్పించడంతో వాటికి డిమాండ్ పెరిగింది. కేటీరోడ్డంతా వినాయకచవితి సామాగ్రి కొనుగోలుతో కిక్కిరిసింది.

వినాయక వ్రతకల్ప పుస్తకాల పంపిణీ

పలాస:స్థానిక కన్యకాపరమేశ్వరి వైశ్యసంఘం ఆధ్వర్యంలో గురువారం వినాయకచవితి వ్రతకల్పం పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ గౌరవాధ్యక్షుడు మల్లా భాస్కరరావు, పుస్తకదాతలు ఏకే రతన్‌బాబు, కొత్తకోట తిరుమలరావు, తూముల శ్రీనివాసరావు, మల్లా సురేష్‌కుమార్, యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు తంగుడు కనకరాజు, రవికాంత్ పాల్గొన్నారు.

మట్టి విగ్రహాల తయారీ...

తిలక్‌నగర్(పలాస):మున్సిపాల్టీపరిధిలోగల తిలక్‌నగర్ లిటిల్ ఏంజెల్స్ స్కూల్ ప్రిన్సిపాల్ జి.రాజశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులతో మట్టి విగ్రహాల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మట్టి విగ్రహాల ఆవశ్యకతపై...

గాంధీనగర్(పలాస):స్థానిక స్థానిక టైమ్‌కిడ్స్ ప్రీస్కూల్,ఎస్‌ఆర్‌టైమ్‌స్కూల్‌లోవిద్యార్థులకు వినాయక చవితి పూజ విశిష్టత, మట్టి వినాయక విగ్రహాల ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు.అనంతరం మట్టి విగ్రహాలను తయారుచేసి చూపించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సుబ్బిరెడ్డి, డైరక్టర్ రఘురెడ్డి పాల్గొన్నారు.

మండపాల ఏర్పాటు

పూండి:వజ్రపుకొత్తూరు మండలంలోని మంచినీళ్లపేట, కంబాలరాయుడుపేట, కొత్తపేట, దేవునల్తాడ, అమలపాడు, పెదమురహరిపురం, పాతటెక్కలి, గోవిందపురం, నువ్వలరేవు, హుకుంపేటల్లో వినాయకచవితి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామాల్లో మండపాల ఏర్పాటులో యువకులు నిమగ్నమయ్యారు.

మట్టివిగ్రహాలనే పూజించండి

వజ్రపుకొత్తూరు:మట్టివిగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని వజ్రపుకొత్తూరు ఎంపీటీసీ సభ్యుడు ఇరోతు హేమంతరాజు తెలిపారు. గ్లో సంస్థ ఆధ్వర్యంలో వజ్రపుకొత్తూరులో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.



మట్టి విగ్రహాలు తయారు చేస్తున్న విద్యార్థులు

ఇళ్లులేని వారందరికీ పక్కాగృహాలు

●కోసంగిపురం వద్ద 20ఎకరాల భూమి సేకరణ ●హౌసింగ్ శాఖాధికారులతో ఎమ్మెల్యే శివాజీ సమీక్ష

పలాస: పలాస-కాశీబుగ్గ మున్సిపాల్టీలో ఇళ్లు లేని వారందరికీ పక్కాగృహాలు నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం సంకల్పించిందని పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ తెలిపారు. ఈ మేరకు 25వ వార్డు కోసంగిపురం వద్ద 20 ఎకరాల భూమిని సేకరించినట్లు చెప్పారు. గురువారం పలాస టీడీపీ కార్యాలయంలో గృహ నిర్మాణశాఖాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ మున్సిపాల్టీలో హౌసింగ్‌శాఖ ఆధ్వర్యంలో జీప్లస్3 తరహాలో మొత్తం 1995 ఇళ్లు నిర్మించడానికి ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు అర్హతల బట్టి ఇవ్వనున్నట్లు చెప్పారు. 300 చదరపు అడుగుల స్థలానికి రూ.ఆరు లక్షలు, 365 చదరపు అడుగుల స్థలానికి రూ. ఏడు లక్షలు, 430 చదరపు అడు గుల స్థలానికి రూ.ఎనిమిది లక్షలు చొప్పున వెచ్చించి నిర్మించనున్నట్లు తెలిపారు. ఇందులో రూ.మూడులక్షలు ప్రభుత్వం రాయితీ పోగా మిగిలిన మొత్తం బ్యాంకు రుణంగా ఇవ్వనున్నట్లు చెప్పారు.

స్థలం ఉంటే...

స్థలం ఉన్న లబ్ధిదారులు కూడా కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం అనుమతిఇచ్చిందని, దరఖాస్తుదారులు వివరాలు కూడా పొందుపరిచినట్లు తెలిపారు. వజ్రపుకొత్తూరు మండలంలో మత్స్యకారులకోసం మంచినీళ్లపేట వద్ద 300 ఇళ్లు నిర్మించడానికి దాతలు రెండెకరాలు స్థలాన్ని అందించారని,పరిశీలించి ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుడతా మని చెప్పారు. మందస టీడీపీ మండలాధ్యక్షుడు దాసరి తాతారావు మాట్లాడుతూ టి.గంగువాడలో 2013లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి నేటికీ నిధులు మంజూరు చేయలేదని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ విషయంపై శివాజీ మా ట్లాడుతూ వాస్తవాలు పరిశీలించి బిల్లులు ఇప్పించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.సమావేశంలో టీడీపీ అజిల్లాధ్యక్షురాలు గౌతు శిరీష,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పీరుకట్ల విఠల్‌రావు, ఈఈ రవికుమార్, హౌసింగ్ ప్రాజెక్టు డైరె క్టర్ నర్సింగరావు, డీఈ శేషయ్య, ఏఈలు రాంబా బు,రామచంద్రమూర్తి,టిట్కో డీఈ వేణుగోపాలరావు, ఏఈ డీవీ.రమణమూర్తి, టీడీపీ పట్టణాధ్యక్షుడు లొడగల కామేశ్వరరావుయాదవ్, వైస్‌చైర్మన్ గురిటి సూర్యనారాయణ,కమిషనర్ జగన్మోహనరావు, టీపీవో హెచ్.సత్యనారాయణ, నర్సింగరావు పాల్గొన్నారు.



హౌసింగ్ అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే శివాజీ

సినిమాలు

పలాస- కాశీబుగ్గ

హరిశంకర్--అర్జున్‌రెడ్డి
రవిశంకర్--ఫిదా
భాస్కరరామ-జయజానకి నాయక
శ్రీవెంకటేశ్వర-నేనే రాజు నేనే మంత్రి
అన్నపూర్ణ-వివేకం

మందస

మహేంద్ర-నేనే రాజు నేనే మంత్రి

చైనా వస్తువులు బహిష్కరించండి

పలాస: చైనా వస్తువులు ప్రజలు బహిష్కరించి, స్వదేశీ వస్తువులకు ప్రోత్సహించాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి కాశీబుగ్గ మూడు రోడ్ల జంక్షన్ వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చైనాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ఉమాశంకర్, యోగీశ్వరరావు, సందీప్ పాల్గొన్నారు.



జంటపట్టణాల్లో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

మెరుగైన విద్యుత్ అందిస్తాం

మున్సిపల్ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు

పెసరపాడు(పలాస): మున్సిపాల్టీలోని అన్ని ప్రాంతాలకు లోఓల్టేజి సమస్యలు లేకుండా మెరుగైన విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటున్నామని చైర్మన్ కోత పూర్ణచంద్రరావు తెలిపారు.గురువారం పెసరపాడుకు వేస్తున్న విద్యుత్‌లైన్లను పరిశీలించారు. కొత్త స్తంభాలను వేయడానికి ప్రతిపాదనలు పంపించామని, అవసరమైన చోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుచేస్తామని తెలిపారు. ఆయన వెంట బల్ల శ్రీను, పృథ్వి పాల్గొన్నారు.



స్తంభాల ఏర్పాటును పరిశీలిస్తున్న పూర్ణచంద్రరావు

ప్రతిఒక్కరూ మొక్కలు నాటండి

కొండవూరు(పూండి): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కొండవూరు సర్పంచ్ కొల్లి రమేష్ కోరారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా గురువారం కొండవూరు పంచాయతీ టీడీపీ అధ్యక్షుడు కోనారి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో కొండవూరులో రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎస్.చిట్టిబాబు, కొరికాన వాసు, నక్క గిరిబాబు, లండ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న దృశ్యం

ఉపాధ్యాయులకు సన్మానం

బొడ్డపాడు(పలాస):బొడ్డపాడు జడ్పీ హైస్కూల్‌లో పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కె.అప్పారావు, బి.సుభాష్ బాబు, ఎం.మన్మథరావు, ఎస్.చంద్రశేఖర్, కె.చందనరావు, కె.కృష్ణారావు, ఎస్.రామారావులను ఘనంగా సన్మానించారు. హెచ్‌ఎం ఎం.శ్రీనివాస్‌దాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంజీ, కె.షణ్ముఖరావు, కె.అప్పలనాయుడు, బి.దుర్యోధనరావు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తించండి

శ్రీకాకుళం సిటీ: తమను విధుల్లో కొనసాగించాలని ఔట్‌సోర్సింగ్ స్టాఫ్‌నర్సులు 28 మంది జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయాధికారి బొడ్డేపల్లి సూర్యారావుకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఆర్.సురేష్‌బాబు ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ప్రతి నిధులు పూర్ణకుమారి, రాజేశ్వరి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉపాధి కల్పించండి

ఉపాధి కల్పనా విభాగం డైరెక్టర్ జనార్దన్



మాట్లాడుతున్న జనార్దన్

పర్లాకిమిడి:గ్రామీణ ప్రాంత మహిళలకు వివిధ వృత్తుల్లో పూర్తిస్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించాలని జాతీయ ఉపాధి కల్పన విభాగం డైరెక్టర్ కేఎం జనార్దన్ కోరారు. పర్లాకిమిడిలోని ఆంధ్రాబ్యాంకు శిక్షణ కేంద్రంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో 566 శిక్షణ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఒక్కో కేంద్రంలో ఏటా కనీసం 500మందికి శిక్షణ ఇవ్వాలన్నదే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఒడిశా రాష్ట్ర ఉపాధి కల్పనా విభాగం డైరెక్టర్ గోపిప్రద, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల తరఫున కె.చంద్రశేఖర్, నాబార్డు ఏజీఎం సుద్యమన్‌పాల్, రవీంద్రకుమార్‌బెహరా, డీపీఆర్‌వో వీరంచినారాయణప్రదాన్ పాల్గొన్నారు.



గంజాయితో పట్టుబడిన నిందితులు

30 కేజీల గంజాయి స్వాధీనం

పర్లాకిమిడి:రాయగడ సమితి అరిసోల సమీపంలో గురువారం మోటారుసైకిల్‌పై అక్రమంగా రవాణా చేస్తున్న 30 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అబ్కారీ శాఖ ఎస్పీ మహ్మద్ ఉల్లాఖాన్‌కు గంజాయి రవాణాపై సమాచారం తెలియడంతో సిబ్బందితో దాడిచేసి మోటార్ సైకిల్‌పై తీసుకెళ్తున్న ముగ్గుర్ని అదుపులోకి తీసుకొని గంజాయి పట్టుకున్నారు.ఈ మేరకు మోహన సమితి పిండికి పంచాయతీకి చెందిన దేవంద్ర, బొడొసిందుబా పంచాయతీకి చెందిన కృష్ణ, స్వప్నబిరాలను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

రోడ్డు పూర్తి చేయాలని ధర్నా

పర్లాకిమిడి: మోహనలో అంతరాబ-రాయిచుక రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని ఆ సమితి పరిధిలో గల అంతరాబ, డంగస్కల్ పంచాయతీ వాసులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంతరాబ నుంచి రాయచుక వరకూ ఐదు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి ప్రధానమంత్రి గ్రామీణ రోడ్డు పథకంలో భాగంగా రూ.3.80 కోట్లు మంజూరుకావడంతో 2008 పనులు ప్రారంభించారని చెప్పారు. 2009 జూలై12 నాటికి ఈ రోడ్డు నిర్మాణం పూర్తికావాల్సి ఉందని తెలిపారు.చుట్టుపక్కల ఐదు గ్రామాల ప్రజలు చంద్రగిరి వెళ్లేందుకు ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తిచేస్తే తమ అవస్థలు తీరుతాయని చెప్పారు.

లోతట్టు ప్రాంతాలు జలమయం

పర్లాకిమిడి:పర్లాకిమిడిలో గురువారం రెండుగంటల పాటు కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. శేరిమాదిగవీధి, మేదరవీధి లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి వర్షం నీరు చొరబడింది.వర్షం కురిస్తే తమకు అవస్థలు తప్పడంలేదని పలువురు వాపోతున్నారు. కాలువలను సరైన మార్గంలో మళ్లిస్తే తమ సమస్య పరిష్కారం అవుతుందని చెబుతున్నారు.

మార్కెట్‌లో చవితి సందడి

పర్లాకిమిడి:పర్లాకిమిడి మార్కెట్‌లో వినాయకచవితి సందడి నెలకొంది. పండ్లు, పూజా సామగ్రి కొనుగోలుదారులతో గురువారం సాయంత్రం మార్కెట్ కిటకిటలాడింది. దీంతో బస్సులు, వాహనాలను కోట వైపు నుంచి దారిమళ్లించారు.

మట్టి విగ్రహాలకు గిరాకీ

పర్లాకిమిడి పట్టణంలో మట్టి విగ్రహాలకు గిరాకీ నెలకొంది. ఇతర రాష్ట్రాల నుంచి ప్లాస్టర్‌ఆఫ్‌పారిస్ విగ్రహాలను దిగుమతి అవుతుండడంతో మట్టి విగ్రహాలకు గిరాకీ తగ్గుతుందని భావించి తక్కువగా మట్టి విగ్రహాలను తయారుచేశామని కళాకారులు తెలిపారు.



కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న మార్కెట్

వెబ్‌సైట్‌లో ఎంపికైన వైద్యుల జాబితా

శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి: జిల్లాలో ఐదు పీహెచ్‌సీల పరిధిలో ఎంపికైన వైద్యాధికారులు, స్టాఫ్‌నర్సులు, ఫార్మాసిస్టుపోస్టుల జాబితాను డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. శ్రీకాకుళం.ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్ సైట్‌లో పొందుపరిచినట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ సనపల తిరుపతిరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఆ పోస్టులకు దరఖాస్తులను జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో స్వీకరించగా, సంబంధించిన అభ్యర్థుల ఎంపికను కలెక్టర్ ఆమోదించారు.ఐదు పీహెచ్‌సీల పరిధిలో ఐగుగురు వైద్యాధికారులు, 14మంది స్టాఫ్‌నర్సులు, నాలుగు పార్మాసిస్ట్‌లు, ఐదు ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులను ఎంపికచేసినట్లు పేర్కొన్నారు. అలాగే ఐటీడీఏ పరిధిలో తొమ్మిది మంది వైద్యాధికారులు, 16మంది స్టాఫ్‌నర్సులు, తొమ్మిది మంది ఫార్మాసిస్టులు, 39 ఎమ్పీహెచ్‌ఏ ఫిమేల్, ఒక ఎమ్పీహెచ్‌ఏ మేల్‌ను ఎంపికచేసినట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు ఈనెల 30న కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌కు హాజరుకావాలని కోరారు.

నిర్వాసితుల సమస్యలు పరిష్కరించండి

పాలకొండ టౌన్: వంశధార నిర్వాసితుల సమస్యలు పరిష్కరించిన తర్వాతే ప్రాజెక్టు పనులు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బి.కృష్ణమూర్తి డిమాండ్‌చేశారు. గురువారం పాలకొండ సీపీఎం కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ముందుగా ప్రాజెక్టు పరిధిలోని నిర్వాసితులకు పునరావాసం కల్పించాలని కోరారు. ఇప్పటివరకు కేవలం ఐదు శాతం మేర పునరావాసం కల్పించి ప్రభుత్వం చేతులు దులుపుకొందని ఆరోపించారు. ప్యాకేజీపై నిరసన కార్యక్రమాలు చేపడితే రెండువేల మంది పోలీసులతో నిర్వాసితులపై లాఠీచార్జి చేయించారని విమర్శించారు. పాడలి, దుగ్గుపురం, హిర మండలం తదితర గ్రామాల్లో ఇప్పటికి ఎమర్జన్సీని తలపిస్తోందని దుయ్యబట్టారు.

వెల్లివిరిసిన చైతన్యం

● ఒకేరోజున జిల్లావ్యాప్తంగా 3 వేల మంది విద్యార్థినుల భాగస్వామ్యం

● ప్రతి బాలికకు ఒక మొక్క దత్తత


కస్తూర్బాలో మొక్కలు నాటుతున్న దృశ్యం

(శ్రీకాకుళం సిటీ) : జిల్లా వ్యాప్తంగా కస్తూర్బా బాలికా విద్యాలయాల్లో పర్యావరణ పరిరక్షణపై చైతన్యం వెల్లివిరిసింది. ఒకేరోజున 32 కేజీబీవీ పాఠశాలల్లో 3వేల మంది విద్యార్థినులు భాగస్వాములై ఒక ఉద్యమంలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. మొత్తం కేజీబీవీలలో 6400 మంది పిల్లలు చదువుతుండగా తొలివిడతలో 3500 మొక్కలను ఆయా పాఠశాలల ఆవరణలో నాటారు. రెండో విడతగా గురువారం ఒకేరోజున ఒక్కో విద్యార్థిని ఒక్కో మొక్క నినాదం పేరిట 3వేల మంది బాలికలు 3వేల మొక్కలను నాటి తమ స్ఫూర్తి ని చాటారు. ఆయా మొక్కలను దత్తత తీసుకొని తమతోపాటు ఆ మొక్క కూడా పెరిగేలా సంరక్షణ చర్యలు చేపడతామని ప్రతిన బూనారు. కలెక్టర్ కె.ధనంజయరెడ్డి విద్యాలయాల ప్రాంగణాల పచ్చదనంతో పరిఢవిల్లాలని ఇచ్చిన పిలుపుమేరకు తాము ఉద్యమరూపంలో ఈ బృహత్తర కార్యక్రమం చేపట్టామని పలువురు బాలికలు పేర్కొన్నారు.


మొక్కలు నాటుతున్న కేజీబీవీ విద్యార్థినులు

● పచ్చదనానికే శోభతెచ్చేలా..

పచ్చదనానికే శోభతెచ్చేలా కస్తూర్బా బాలికావిద్యాలయాలను తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి ఎస్.త్రినాధరావు పేర్కొన్నారు. లావేరు కేజీబీవీలో స్వయంగా బాలికలతో మొక్కలు నాటించిన ఆయన మీడియాతో మాట్లాడారు. కలెక్టర్ అనుమతితో చేపట్టిన ఈ కార్యక్రమానికి బాలికలనుంచి అనూహ్య స్పందన లభించిందని, ఇదే స్ఫూర్తితో సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని సూచించామన్నారు. తాము నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు.

అంకిత భావంతో పనిచేయండి

మంత్రి అచ్చెన్నాయుడు


మంత్రిని సన్మానిస్తున్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులు

నిమ్మాడ(కోటబొమ్మాళి): ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాలని రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఇటీవల తమ సమస్యలు పరిష్కరించినందుకుగాను గురువారం నిమ్మాడలో మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులు మంత్రిని ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులకు ఎటువంటి సమస్యలు ఉన్నా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని, అయితే ఉపాధ్యాయులు మాత్రం ప్రైవేట్ సంస్థలకు దీటుగా పనిచే యాలని మంత్రి తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను మరింతగా పెంచాలని, ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. ఇంకా అనేక బృహ త్తరమైన కార్యక్రమాలు అమలు చేసేందుకు ప్రభుత్వం యోచనలో ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సహకరించి ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని కోరారు.

జాతీయ క్రీడా దినోత్సవానికి ఏర్పాట్లు

● జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శ్రీనివాసకుమార్

(శ్రీకాకుళం సిటీ) : హాకీ విజార్డ్, మేజర్ ధ్యాన్‌చంద్ పుట్టినరోజు పురస్కరించుకొని భారతప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయక్రీడా దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళంలో అన్ని పాఠశాలల్లో క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బడి శ్రీనివాసకుమార్ గురువారం తెలిపారు. 16 సంవత్సరాలలోపు బాలబాలికలకు మాత్రమే ఈ క్రీడాపోటీలు నిర్వహిం చనున్నామన్నారు. ఈ నెల 27న సాయంత్రం 4 నుంచి 5 గంటలవరకు స్విమ్మింగ్, బాక్సింగ్ పోటీలను శాంతినగర్‌లోని స్విమ్మింగ్‌పూల్ ప్రాంగణంలో నిర్వహిస్తామన్నారు. ఈ నెల 28న ఉదయం 9 గంటలనుంచి కబడ్డీ, వాలీబాల్ పోటీలను కోడిరామ్మూర్తి స్టేడియంలో నిర్వహిస్తామన్నారు. ఈ నెల 29న ఉదయం 7 గంటలనుంచి పొట్టిశ్రీరాములు జంక్షన్ నుంచి కోడిరామ్మూర్తి స్టేడియం వరకు క్రీడా ర్యాలీ చేపడతామని తెలిపారు. అదేరోజు సాయంత్రం 5 గంటలకు కేఆర్ స్టేడియంలో బహుమతుల ప్రదానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని ఆయా పాఠాశాలల యాజమాన్య ప్రతినిధులు క్రీడాకారులు ఆయా క్రీడల్లో పాల్గొనేలా చేసి జాతీయక్రీడా దినోత్సవం విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9642847548 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ప్రైవేట్ విద్యాసంస్థల రక్షణకు ప్రత్యేక చట్టం

● యాజమాన్యాల డిమాండ్

● విద్యార్థి సంఘాల ఆగడాలు అరికట్టాలని నిరసన


పొట్టి శ్రీరాముల జంక్షన్‌లో మానవహారం


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

(శ్రీకాకుళం సిటీ) : జిల్లాలోని ప్రైవేట్ విద్యాసంస్థల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులు, ఉపాధ్యాయులు ఆందోళన చేపట్టారు. జిల్లా నలుమూలలనుంచి తరలి వచ్చిన వీరు శ్రీకాకుళంలో భారీర్యాలీ నిర్వహించారు. పాఠశాలలను మూసివేసి సమ్మె చేసి ఆందోళన బాటపట్టారు. ఏడురోడ్ల జంక్షన్ నుంచి పొట్టిశ్రీరాములు జంక్షన్‌వరకు ప్రదర్శన కొనసాగింది. పొట్టి శ్రీరాములు జంక్షన్‌వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా ప్రైవేటు విద్యాసంస్థలపై దాడులు నశించాలంటూ నినాదాలు చేశారు. ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రైవేటు విద్యాసంస్థల సంఘ ముఖ్యప్రతినిధులు దుప్పల వెంకటరావు, పోలుమహంతి శ్రీకాంత్, జామి భీమశంకరరావు, సురంగి మోహనరావు తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు విద్యాసంస్థల రక్షణ కోసం ప్రభుత్వం చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థలపై విద్యార్థి సంఘాల ముసుగులో దాడులకు పాల్పడడం సరికాదన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ధ్యేయంగా పాఠశాలలు నెలకొల్పి వారిని తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్న తమపై అభాండాలు వేయడం తగదన్నారు. విద్యార్థులు క్షణికావేశంతో భావోద్వేగాలకు గురై ఆత్మహత్యలకు పాల్పడితే అందుకు యాజమాన్యాలదే బాధ్యత అన్నట్టుగా విద్యార్థి సంఘాల పేరిట కొన్ని అరాచక శక్తులు తమపైకి ఉసిగొల్పుతున్నాయన్నారు. అనం తరం ఉన్నతాధికారులకు వినతిపత్రం సమర్పించారు. వివిధ పాఠశాలల ముఖ్యప్రతినిధులు ఎస్‌వీఆర్ మూర్తి, శ్రీనివాసరావు, నారాయణరావు, చంద్రమోహన్‌తోపాటు పెద్దఎత్తున ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

డాక్టర్ భాస్కరరావు, ఎండీ, లక్ష్మి క్లినిక్, ఇందిరానగర్‌కాలనీ, పాలకొండ

పాలకొండ టౌన్: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ భాస్కరరావు అన్నారు. అప డమిక్ సీజన్‌లో చిన్నా పెద్దా తేడా లేకుండా అన్ని వయసుల వారికి వ్యాధులు సోకే అవకాశం ఉందని తెలిపారు. వాటి నుంచి రక్షణ పొందేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా జ్వరాలు, డయేరియా, చర్మవ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. వ్యాధులు సోకిన వెంటనే వైద్యాధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు. విధిగా ల్యాబ్ పరీక్షలు చేయించడం ద్వారా వ్యాధి నిర్ధారణ జరుగుతుందని తెలిపారు. తరువాత అవసరం మేరకు మందులను వాడటం ద్వారా సకాలంలో వ్యాధులను నయం చేసుకోవచ్చన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనిన్నారు. కాచిచల్లార్చిన నీటిని తాగాలని, గోరువెచ్చని నీటితో స్నానం చేయడం, మాస్కులు ధరించడం వంటి ప్రాథమిక జాగ్రత్తలు తీసుకుంటే అంటువ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని స్పష్టం చేశారు. డయేరియా నివారణకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ, కొబ్బరినీరు వంటి ద్రవ పదార్థాలనుతీసుకోవాలని తెలిపారు.

దీర్ఘకాలిక వ్యాధుల తీవ్రత నుంచి బయట పడేందుకు రోగులు వైద్యుని సలహాలు పాటించాలన్నారు.





మట్టి గణపతికి హరిత హారం

- పూజా నియమాల్లో ఆరోగ్య సూత్రాలెన్నో..



హిరమండలం: వినాయక చవితి వచ్చిందంటే చాలు వాడవాడలా గణనాథుడి ప్రతిమలను ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో కొలుస్తుంటారు. అయితే వినాయకుడికి నవరాత్రులూ చేసే ప్రత్యేక పూజల గురించి వైద్యులు, పర్యావరణవేత్తలను కదిలిస్తే ఎన్నెన్నో ఆరోగ్య సూత్రాలను తెలియజేస్తున్నారు. గణపయ్య పూజా నియమాలు వెనక దాగున్న ఆరోగ్య సూత్రాలేమిటో తెలుసుకుందాం.

● ఈ ఆకులు పుత్తడి రేకులు

వినాయకునికి ప్రీతిపాత్రమైనవి.. పూజల్లో విరివిగా ఉపయోగించేవి ఆకులే. చవితి సందర్భంగా 21రకాలతో ఏకదంతుడిని పూజిస్తారు. గణనాయకున్ని పూజించే ప్రతి ఆకు వెనుక మానవాళికి ఎన్నో ప్రయోజనాలున్నాయి. అవేంటో చూద్దాం.

● గరిక

వినాయకునికి గరికపూజలతో పూజలు చేసి.. భూమి మీద మూగ జీవాలకు పశుగ్రాసం అందించాలని కోరడం దాని వెనుకున్న రహస్యం. గరిక పురుగులను ఆకర్షించి వాటి నుంచి మనవాళిని పరిరక్షిస్తుంది.

● ఉమ్మెత్త

ఉమ్మెత్త పూలు, ఆకులు రెండూ ఆరోగ్యానికి దివ్య ఔషధాలు. మనుషులకే కాకుండా పశుపక్షాదులకు ఇది ఔషధంగా పని చేయడం విశేషం.

● గండకి, జమ్మి, రావి

ఈ మూడు పత్రాలు ఆయుర్వేద వైద్యంలో విశిష్ఠ స్థానాన్ని కలిగి ఉన్నవే. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను నివారించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయి.

● వాకుడాకు

ఈ ఆకులో ఆరోగ్య పరమైన ఔషధాలున్నాయి. దీని వాసన ఆరోగ్యదాయకం. అయితే ఎక్కువ మందికి దీని గురించి తెలియదు.

● జాజి

జాజి ఆకులు, పూలు రెండూ ఆరోగ్యానికి మంచిది. వీటి వల్ల జ్వరాలు తగ్గుతాయి.

● మద్ది

మద్ది ఆకులు వాతావరణ కాలుష్యం నుంచి కాపాడి, ఆరోగ్యాన్నిస్తాయి. అటవీశాఖ ఆధ్వర్యంలో ఈ మొక్కలను పెంచి రైతులకు అందజేస్తున్నారు. మద్దికర్ర ఎంతో బలంగా ఉంటుంది.

● ఉత్తరేణి

దీని వాసన వల్ల విష రోగాలు దరిచేరవు. దీని కాండంతో దంతాలను శుభ్రం చేసుకోవడం ద్వారా పళ్ల సంబంధమైన రోగాలు దూరమవుతాయి.

● వావిలాకు

వావిలాకు ఇంట్లో ఉంటే వర్షాకాలంలో ప్రమాదక రమైన కీటకాలు దూరంగా ఉంటాయి. ఈ ఆకులను నీళ్లలో మరిగించి తలస్నానం చేస్తే ఎంతో ఆరోగ్యం.

● జిల్లేడు

జిల్లేడు ఆకులు జలుబు, దగ్గును నయం చేస్తాయి. గ్రామాల్లో జిల్లేడు చెట్లు కనిపిస్తాయి.

● మర్వం

దీని సువానలతో చిన్నారులు, పెద్దలకు ఆరోగ్యం చేకూరుతుంది.

● గన్నేరు ఆకు

ఇంట్లో ఉంటూ కీడు చేసే పలు రకాల పురుగుల ను నాశనం చేసే శక్తి గన్నేరు ఆకుకు ఉంది.

● మామిడాకు

ఇంట్లోకి విషకీటకాలు రాకుండా మామిడాకు సమర్థంగా అడ్డుకుంటుంది.

● బిల్వపత్రం

దీనిని మారేడు ఆకు అంటారు. దీని వాసనతోనే శరీరానికి హాని చేసే క్రిమికీటకాలు దూరమవుతాయి.

● తులసి

ఇది సర్వరోగ నివారిణి. దగ్గు, జలుబు జీర్ణరోశ వ్యాధులు, అలర్జీని నివారిస్తుంది. రక్తశుద్ధి జరుగుతుంది.

● రేగు

రేగు ఇంట్లో పొగకారణంగా ఏర్పడే కాలుష్యాన్ని నిరోధించడంలో సహకరిస్తుంది. చర్మ రోగాలు దరిచేరవు.

● మాచీ పత్రం

ఇది కీటకాలను దూరం చేసే మరో తరహా ఆకు. చాలా మందికి దీని గురించి తెలియదు.

● విష్ణుక్రాంతం

ఉత్తరేణి తరహానే ఇది తన వాసనతో సీజనల్ రోగాలను నివారిస్తుంది.

● దేవదారు

ఇది దోమల నివారణకు, కీటకాల నియంత్రణకు అద్భుతంగా పనిచేస్తుంది.

● ఉండ్రాళ్లు

చవితి పేరు చెప్పగానే ముందుగా గుర్తొచ్చేది ఉండ్రాళ్లే. శరీరాన్ని గట్టిపర్చి చలికి తట్టుకునే శక్తిని అందజేస్తాయి. ఇక బెల్లంలో ఉండే ఐరన్(ఇనుప ధాతువులు) చిన్నారులకు ఎంతో బలాన్ని ఇస్తుంది.

● కలగాయ కూర

కలగాయ కూరలో ఉండే విటమిన్ల ద్వారా వర్షాకాలంలో వచ్చే రోగాలను తట్టుకునే శక్తి శరీరానికి చేకూరుతుంది. చిన్నారుల్లో మెదడును చురుగ్గా ఉంచుతుంది.


గరిక


ఉమ్మెత్త


వాకుడాకు


జాజి


జిల్లేడు


గన్నేరు


మామిడి

పూజలో వినియోగించే వివిధ రకాల ఆకులు



కిటకిటలాడుతున్న శ్రీకాకుళంలో పొట్టి శ్రీరాముల మార్కెట్







ఏ దేవుడ్ని పూజించాలన్నా.. ఏ దేవతను కొలవాలన్నా.. ఏ మూర్తిని సేవించాలన్నా.. ముందుగా గణనాథుడిని ప్రార్థించడం మన సంప్రదాయం. అందుకే ఆయన్ని ఆది దేవుడంటారు. విఘ్నాలు తొలగిస్తాడు కాబట్టి విఘ్నేశ్వరుడు అంటారు. హిందువుల తొలి పండగ అయిన గణనాథుడి నవరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధమైంది. పిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు, పల్లెల నుంచి పట్టణాల వరకు అంతా పండగ సందడిలో ఉన్నారు. నేడు వినాయక చవితి సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

గణపతి బప్పా..

● వినాయకచవితికి సర్వం సన్నద్ధం ● జిల్లావ్యాప్తంగా పెరిగిన మట్టి విగ్రహాల విక్రయాలు ● ప్రజల్లో వెల్లివిరిసిన చైతన్యం



(శ్రీకాకుళం సిటీ)

వినాయకచవితి పర్వదినాన్ని ఘనంగా జరుపుకునేందుకు సిక్కోలు వాసులు సన్నద్ధమవుతున్నారు. ఇందుకు సంబంధించిన పత్రి, పూలు, పండ్లు, ఇతర సామాగ్రి కొనుగోళ్లలో నిమగ్నమయ్యారు. ప్రజల తాకిడితో శ్రీకాకుళం నగరంలోని పొట్టిశ్రీరాములు మార్కెట్, రైతుబజార్, చౌక్‌బజార్, జీటీరోడ్డు ప్రాంతాలు జనసంద్రంగా మారాయి. జిల్లాలోని అన్ని ముఖ్యపట్టణాలు, పల్లెలు కూడా చవితికి ముస్తాబవుతున్నాయి. జిల్లావ్యాప్తంగా వేలాదిగా వినాయకవిగ్రహాలు మండపాలకు చేరుకున్నాయి.

పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను పూజించడమే మేలని పర్యావరణ నిపుణులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. దీంతో విగ్రహాల తయారీదారుల్లో, ప్రజల్లో ఈ ఏడాది జిల్లాలో స్పష్టమైన మార్పు కనిపించింది. ఈ ఏడాది కేవలం 25 శాతం మాత్రమే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ప్రతిమలు తయారీ జరగ్గా, 75 శాతం మట్టితో తయారుచేస్తున్నారు.

పెరిగిన ముడిసరుకుల ధరలు....

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను కేవలం అచ్చువేసి వేలకువేలుగా సులభంగా తయారు చేయవచ్చు. అదే మట్టితో అయితే ఒక్క బొమ్మపై ముగ్గురు కళాకారులు దృష్టి పెడితే కనీసం 15 రోజుల సమయం పడుతుంది.



పూలు కొనుగోలు చేస్తున్న మహిళలు

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ప్రతిమను కేవలం పౌడర్, అచ్చులు, చిన్న చిన్న వస్తువులతో సులభంగా తయారుచేయవచ్చు. మట్టి బొమ్మలకు గడ్డి, కర్రలు, మట్టి తీసుకురావాల్సి ఉంటుంది. ఈ ముడి సరుకులు శ్రీకాకుళం నగరంతో పాటు కొన్ని ముఖ్య పట్టణాల్లో దొరకకపోవడంతో గ్రామీణ ప్రాంతాల నుంచి తీసుకొచ్చారు. విగ్రహాల తయారీ మరింత ఆకర్షణీయంగా కనిపించాలంటే కోల్‌కతా మట్టిని వినియోగించాల్సి ఉంటుంది. మట్టిని అక్కడ నుంచి తీసుకురావడానికి ఎక్కువ ఖర్చు అవుతుంది. అయితే ఈ ఏడాది వినాయక విగ్రహాల తయారీకి అవసరమైన ముడి సరుకుల ధరలు పెరగడంతో ఈ ప్రభావం ప్రతిమల ధరలపై పడింది. నాలుగు అడుగుల విగ్రహానికి రూ.3 వేలు, పది అడుగుల దాటిన విగ్రహాల ధర రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు పలుకుతోంది.

నిబంధనలతో తగ్గిన వ్యాపారం

గతంలో పెద్దగా నిబంధనలు లేకపోవడంతో వీధుల్లో కూడా చిన్న చిన్న బొమ్మలను పెట్టి వేడుకలను నిర్వహించేవారు. ఈ ఏడాది పోలీసులు నిబంధనలను కఠినతరం చేయడంతో చిన్న బొమ్మలతో వేడుకలు చేసుకునేవారు తగ్గారని, ఫలితంగా ఆర్డర్లు తగ్గిపోయాయని నిర్వాహకులు వాపోతున్నారు.



పండ్లు, ఇతర సామగ్రి కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

భక్తిభావంతో మెలగాలి

మట్టి విగ్రహాలు తయారు చేయడం కష్టంతో కూడుకున్నది. వాటిని ఎంతో నిష్ఠతో తయారుచేస్తారు. అయితే విగ్రహాల తయారీ కేంద్రం నుంచి తీసుకెళ్లడానికి వచ్చే యువకులు దూకుడుగా వ్యవహరిస్తుంటారు. ఫలితంగా వాటిని వ్యానులు, ఇతర వాహనాల్లోకి ఎక్కించినప్పుడు ఎక్కడో ఒకచోట పగుళ్లు ఏర్పడుతున్నాయి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను కాస్త గట్టిగా పట్టుకున్నా ఏమీ కావు, మట్టితో చేసిన విగ్రహాలను ప్రతిఒక్కరూ నిష్ఠతో తీసుకెళ్లాలి. గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించినప్పటి నుంచి నిమజ్జనం చేేవరకు భక్తితో మెలగాల్సి ఉంది.



పాళీల విక్రయంలో బిజీబిజీ, వాహనాలు ఎక్కిన గణనాథుల విగ్రహాలు

శ్రీకాకుళం మహిళా కళాశాల రోడ్డులో...

శ్రీకాకుళంలోని మహిళా కళాశాల రహదారిలో దాదాపు 25 కుటుంబాలు కొన్ని సంవత్సరాలుగా మట్టివిగ్రహాలను తయారుచేసి జీవనోపాధి పొందుతున్నారు. అద్భుతమైన కళానైపుణ్యంతో మట్టివిగ్రహాలను సజీవత ఉట్టిపడేలా తయారుచేసి సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్‌పారిస్ విగ్రహాలు సరికావని నిరూపిస్తూ ఎప్పటి నుంచో రసాయన రహితరంగులువేసి మట్టివిగ్రహాలను రూపొందిస్తున్నారు.





ఆది దేవునికి తుది రూపునిస్తున్న దృశ్యం

జై..జై..గణేశా

● తొలిపూజకు సిద్ధమైన వినాయక విగ్రహాలు
● భారీ సెట్టింగులతో మండపాలు ముస్తాబు
● వినూత్నరీతిలో గణనాథుడి ప్రతిమలు
● ఒక్కోచోట.. ఒక్కో విశిష్టత

గణనాథుడి నవరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధమైంది. విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడికి కొలిచేందుకు జిల్లావాసులు సన్నద్ధమయ్యారు. వర్షపు జల్లులను కూడా లెక్కచేయకుండా అంతా విగ్రహాల ఏర్పాటులోనే నిమగ్నమయ్యారు. వినూత్న రీతిలో గణనాథులను నెలకొల్పేందుకు అంతా సిద్ధం చేశారు. భారీ సెట్టింగులతో మండపాలు ముస్తాబు చేశారు. నేడు వినాయక చవితి సందర్భంగా జిల్లాలో పలుచోట్ల ప్రత్యేకంగా రూపొందించిన వినాయక విగ్రహాలపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.



ఏలాం జంక్షన్‌లో మట్టితో తయారు చేసిన భారీ వినాయక విగ్రహం

పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట

పాలకొండ టౌన్: వినాయక చవితి వచ్చిందంటే అందరి కళ్లు పట్టణంలో ఏలాం జంక్షన్ వైపే ఉంటాయి. ఎందుకంటే ఏటా ఇక్కడ ఉత్సవ కమిటీ మట్టితో భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి పర్యావరణకు పరిరక్షణకు పాటుపడుతోంది. తొమ్మిది రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా ఈ గణనాథుడిని చూసేందుకు పట్టణవాసులతో పాటు పల్లెవాసులు భారీగా తరలివస్తుంటారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న ఏలాం వినాయకుడికి 40 ఏళ్ల చరిత్ర ఉంది. స్థానిక నగర పంచాయతీ అభివృద్ధి కమిటీ కన్వీనర్, ఉత్సవ కమిటీ చైర్మన్ పల్లా కొండలరావు ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను అతివైభవంగా నిర్వహిస్తారు. ఈ ఏడాది 15 అడుగుల భారీ విగ్రహం ముస్తాబైంది.

కళాఖండాలు ఆవిష్కరిస్తున్న జింకిభద్ర యువత

సోంపేట : జింకిభద్ర... ఈపేరు వినగానే గుర్తుకొచ్చేది కళలు. నాటకాలైనా, జనపదాలైనా, సాంస్కృతిక కార్యక్రమాలైనా .. ఏదేనా సరే.. ముందుంటారు ఆ గ్రామస్థులు. కళలను వారసత్వంగా కొనసాగిస్తూ.. తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా వినాయకచవితి వచ్చిదంటే చాలు ఎన్నో అద్భుత కళాఖండాలు ఆవిష్కరిస్తూ.. అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు ఆ ప్రాంతవాసులు. ఈ ఏడాది కూడా భారీగా గణనాథుడి విగ్రహాలు, విద్యుత్ కాంతులతో మండపాలను ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతానికి చెందిన వివేకానంద యువజనసంఘం సభ్యులు దాదాపుగా 30ఏళ్లుగా వినాయకచవితి నిర్వహిస్తున్నారు. అయితే ఏ సారి సంఘసభ్యుడు జైపూర్‌లో ఉన్న ఇస్కాన్ టెంపుల్‌ను థర్మాకోల్‌తో తయారు చేసేందుకు సిద్ధమయ్యారు. కళాకారుడు యర్ర భాస్కరరావు సారధ్యంలో ఆలయాన్ని రూపొందిస్తున్నారు.



భాస్కరరావు తయారుచేస్తున్న ఇస్కాన్ టెంపుల్

రాజాంలో భారీ సెట్టింగులు

రాజాంఅర్బన్/రాజాంరూరల్: రాజాం పట్టణంలోని ఠాణావీధి సమీపంలో కేఆర్‌కే యూత్ సంఘం ప్రతినిధి కనకరాజు ఆధ్వర్యంలో 55 అడుగుల గణనాథుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కోల్‌కత్తా నుంచి వచ్చిన ఎల్.గంగులు బృందం తుదిమెరుగులు దిద్దుతున్నారు. విగ్రహం ఆవరణలో భారీ సెట్టింగులు కూడా చేస్తున్నారు. రూ. 25 లక్షల వరకు నిర్వాహకులు వెచ్చిస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వినాయకుని దర్శించుకునేందుకు వీలుగా కేఆర్‌కే సంఘం బారికేడ్లను ఏర్పాటు చేస్తోంది. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కూడా చర్యలు చేపడుతున్నారు. 21 రాత్రుల పాటు వినాయక ఉత్సవాలు నిర్వహించనున్నట్లు కేఆర్‌కే యూత్ సంఘం ప్రతినిధులు తెలిపారు.



రాజాంలో భారీ సెట్టింగ్ ఏర్పాటు చేసిన దృశ్యం

బొరివంకలో వినూత్న రీతిలో ...

బొరివంక(కవిటి రూరల్): బొరివంకలో ఉద్దానం యూత్‌క్లబ్ సభ్యుడు బైరి తిరుపతి వినూత్న రీతిలో వినాయక విగ్రహం తయారుచేస్తున్నారు. 20కేజీల గోధుమలతో 5 అడుగుల వినాయక విగ్రహాన్ని గోధుమనారుతో రూపొందించారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఆరేళ్లుగా విగ్రహాలు తయారు చేస్తూ తన కుంటూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఉద్దానం యూత్ క్లబ్ సభ్యులు 2012లో కొబ్బరి కాయలతో, 2013లో నలుగుపిండితో, 2014లో వరినారుతో, 2015లో వనమూలికలతో వినాయక విగ్రహాలను తయారుచేశారు. 2014లో వరినారుతో తయారుచేసిన వినాయక విగ్రహం ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించుకుంది. 2015లో వనమూలికలతో తయారుచేసిన వినాయక విగ్రహం లిమ్కాబుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించుకుంది.



గోధుమనారుతో తయారుచేసిన వినాయక విగ్రహం

What is "Reverse Repo" ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **The Reserve Bank of India will shortly issue Rs. 50 denomination banknotes in the Mahatma Gandhi (New) Series. What are its features?**
a) It will bear signature of Dr. Urjit R. Patel, Governor, Reserve Bank of India.
b) The new denomination has motif of Hampi with Chariot on the reverse, depicting the country's cultural heritage.
c) The base colour of the note is Fluorescent Blue.
d) All the above e) None of the above

2. **Government of India has approved the implementation of the Interest Subvention Scheme for the year 2017-18 for short term crop loans upto how much amount for each farmer?**
a) Rs.5 lakhs b) Rs. 3.00 lakhs
c) RS.10 lakhs d) Rs.15 Lakhs
e) None of these

3. **'Commercial Paper' (CP) is an unsecured money market instrument issued in the form of a promissory note. The original tenor of a CP shall be between ________**
a) 2 days b) 3 days
c) seven days to one year
d) 4 days e) 5 days

4. **What is "Repo"?**
a) Reasonable interest rate
b) "Repo" means an instrument for borrowing funds by selling securities with an agreement to repurchase the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds borrowed.
c) Responsible interest rate
d) Rounding interest rate
e) None of these

5. **What is "Reverse Repo" ?**
a) It is Bank Rate
b) It is Marginal Standing Facility
c) "Reverse repo" means an instrument for lending funds by purchasing securities with an agreement to resell the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds lent.
d) It is Cash reserve e) None of these

6. **Tri-party repo is a type of repo contract where a third entity (apart from the borrower and lender), called a Tri-Party Agent, acts as an intermediary between the two parties to the repo to facilitate which services during the life of the transaction?**
a) Collateral selection,
b) Payment and settlement,
c) Custody and management
d) All the above e) None of these

7. **As per the Independence Day speech of Prime Minister how many lakh additional people e- filed Personal Income Tax Returns from 1st April to 5th August, 2017?**
a) 22 lakh b) 56 lakh c) 5.4 lakh
d) 1 lakh e) None of these

8. **When Economic Survey Vol.2 was released?**
a) Feb. 1, 2017 b) Feb. 28, 2017
c) August 12, 2017 d) March 1, 2017
e) None of these

9. **Insolvency and Bankruptcy Code (2016) aims at what?**
a) The Code through its time bound processes aims at providing greater certainty around the bankruptcy process and also bring the Indian statutory regime at par with some of the most legally advanced jurisdictions of the world.
b) Profits c) Donations
d) Humanitarian help e) None of these

10. **What is Insolvency and Bankruptcy Code, 2016 (IBC)?**
a) It is a key economic reform of the Government, providing the much needed unified legal framework to resolve insolvency and provide faster and efficient exit framework for corporates.
b) CPC c) Cr.P.C. d) IPC
e) None of these

11. **Prime Minister of India recently interacted with Young Entrepreneurs at the "Champions of Change" initiative organised by NITI Aayog at Pravasi Bharatiya Kendra. On which themes six groups of Young Entrepreneurs made presentations before the PM?**
a) Soft Power: Incredible India 2.0;

BANK PO/ CLERKS EXAM SPECIAL

b) Education and Skill Development;
c) Health and Nutrition; Energizing a sustainable tomorrow;
d) Digital India; New India by 2022
e) All the above

12. **Who is the Executive Director of Insolvency and Bankruptcy Board of India (IBBI), New Delhi?**
a) Dr. (Ms.) Mamta Suri b) Ajay Tyagi
c) Vinod Rai d) AravindPanagariya
e) None of these

13. **Alternative Mechanism (AM) was set up to decide on the matters relating to terms and conditions of the sale from the stage of inviting of Express of Interests (Eols) till inviting of financial bid. AM consists of which of the following?**
a) Finance Minister
b) Minister for Road Transport & Highways
c) Minister of Administrative Department
d) All the above e) None of these

14. **The gross NPA (GNPA) ratio of the Indianbanking system is at ____ and the stressed advances ratio at 12 per cent as of March 31, 2017.**
a) 4 % b) 9.6% c) 5% d) 6% e) 2%

15. **86.5 percent of the GNPAs are accounted for by large borrowers. Who are called as large barrowers?**
a) Borrowers of Rs.1 Crore
b) Borrowers of Rs.2 Crore
c) Borrowers with aggregate exposure of Rs. 5 crores and above.
d) Borrowers of Rs.3 Lakhs
e) None of these

16. **The Insolvency and Bankruptcy Code, (IBC) provides which of the following?**
a) A single window
b) Time-bound process for resolution of an asset with an explicit emphasis on promotion of entrepreneurship
c) Maximisation of value of assets, and balancing the interests of all stakeholders
d) All the above e) None of these

17. **How many days limit is put by IBC, within which creditors have to agree to a resolution plan, failing which the adjudicating authority under the law will pass a liquidation order on the insolvent company?**
a) 180 days (extendable by a further 90 days)
b) 30 days c) 15 days d) 20 days e) 5 days

18. **When Asset Quality Review (AQR) exercisew as undertaken? It was a critical step in recognising the aggregate stock of non-performing assets across the banking system - it was a form of "catch-up".**
a) 2014-15 b) 2015-16 c) 2011-12
d) 2010-11 e) None of these

19. **CRILC was started by the Reserve Bank in 2014. In the abbreviation CRILC, the letter C stands for what?**
a) City
b) Central (CRILC:Central Repository of Information on Large Credits)
c) Civil d) Cash e) Count

20. **In the abbreviation WALR, the letter W stands for what?**
a) Week
b) Weighted (WALR : Bank Group-wise Weighted Average Lending Rates)
c) Weak d) Worst e) None of these

21. **All NBFCs arenotified as what under sub clause (iv) of clause (m) of sub section (1) of section 2 read with section 31A of the SARFAESI Act, 2002?**
a) Trusts b) Financial Institutions
c) Autonomous bodies
d) NGOs e) None of these

22. **Who should follow the standard procedures and documentation prescribed by Fixed Income Money Market and Derivatives Association of India (FIMMDA) as 'Operational Guidelines on CPs'?**
a) Issuers b) Investors
c) Issuing and Paying Agents (IPAs)
d) All the above e) None of these

23. **Who are eligible to issue CPs (Commercial Papers)?**
a) Companies
b) Non-Banking Finance Companies (NBFCs)
c) All India Financial Institutions (AIFIs)
d) All the above
e) None of these

24. **The enactment of the Insolvency and Bankruptcy Code, 2016 (IBC) is a watershed towards improving the which culture in our country?**
a) Social culture b) Credit culture
c) Judicial d) Philosophical
e)None of these

25. **Earlier the last date for payment of taxes and filing of GST Return in Form 3B for the month of July was kept as 20th of August 2017. It has been specified that for those tax payers, who do not want to avail of transitional credit in TRANS1 this month, the date for return filing will be __________ .**
a) 15th August, 2017
b) 17th August, 2017
c) 25th August 2017 d) 9thAugust , 2017
e) None of these

26. **The new paradigm in banking is "banking is necessary, not banks". Further there has been talk about the death of currency. What is it ?**
a) People purchasing gold
b) People adopting the use of smart devise swiping for purchases they make.
c) People purchasing silver
d) People purchasing vehicles
e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) d	4) b	7) b	12) a	17) a	22) d
2) b	5) c	8) c	13) d	18) b	23) d
3) c	6) d	9) a	14) b	19) b	24) b
		10) a	15) c	20) b	25) c
		11) e	16) d	21) b	26) b

ఉద్యోగాలు

ఎన్‌హెచ్ఐడిసిఎల్

నేషనల్ హైవేస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్ఐడిసిఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: డిప్యూటీ జనరల్ మేనేజర్ 13, మేనేజర్ (ఫైనాన్స్) 10, డిప్యూటీ మేనేజర్ (హెచ్ఆర్) 1, అసిస్టెంట్ మేనేజర్(హెచ్ఆర్) 1, ఆఫీస్ అసిస్టెంట్ 7
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్ (సివిల్) /సిఎ/ ఎస్ఎఎస్/ ఎల్ఎల్‌బి/ ఎంబిఎ/ పీజీ డిప్లొమా(పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్)/ డిగ్రీ + కంప్యూటర్ నాలెడ్జ్(అప్లికేషన్స్, ఇంటర్‌నెట్, ఎంఎస్ ఆఫీస్, అడ్మినిస్ట్రేషన్, ఎస్టాబ్లిష్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 55 ఏళ్లలోపు ఉండాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: అక్టోబరు 3
చిరునామా: NHIDCL, PTI Building, 3rd Floor, 4, Parliament Street, New Delhi - 110001
వెబ్‌సైట్: www.nhidcl.com

ఆర్‌సిఎఫ్

కపుర్తలలోని రైల్ కోచ్ ఫ్యాక్టరీ (ఆర్‌సిఎఫ్)- కింది ట్రేడ్స్‌లో **అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 101
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 25, వెల్డర్ 27, మెషినిస్ట్ 8, పెయింటర్ 7, కార్పెంటర్ 7, మెకానిక్(మోటార్ వెహికిల్)4, ఎలక్ట్రీషియన్ 14, ఎలక్ట్రానిక్ మెకానిక్ 2, ఎసి & రిఫ్రిజిరేటర్ మెకానిక్ 7
అర్హత: దరఖాస్తు నాటికి 50 శాతం మార్కులతో మెట్రిక్యులేషన్/ పదోతరగతి ఉత్తీర్ణత + సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ/ ఎన్‌టిసి/ ఎన్‌సివిటి సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 15 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.rcf.indianrailways.gov.in

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్ (సిఎల్‌డబ్ల్యు)- స్పోర్ట్స్ పర్సన్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
క్రీడా విభాగాలు: ఆర్చరీ, జిమ్నాస్టిక్స్, హాకీ, అథ్లెటిక్స్, క్రికెట్, ఫుట్‌బాల్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ + నిముషానికి 30 ఇంగ్లీష్ పదాలు/ 25 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
వయసు: ఆగస్టు 17 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: స్పోర్ట్స్ ట్రయల్, ఇంటర్వ్యూ, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100 ఇండియన్ పోస్టల్ ఆర్డర్ లేదా బ్యాంక్ డ్రాఫ్ట్ ను దరఖాస్తుకు జతచేయాలి. ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు పోస్ట్ ద్వారా చేరేందుకు ఆఖరు తేదీ: అక్టోబరు 3
చిరునామా: Chief Personnel Officer, GM's Building/CLW, PO- Chittaranjan, Burdwan Dt - 713331
వెబ్‌సైట్: www.clw.indianrailways.gov.in

దేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ?

భారతదేశ పరిశ్రమలు

1. కింది వాటిలో భారీ పరిశ్రమ కానిది?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఉక్కు పరిశ్రమ
సి) జౌళి పరిశ్రమ డి) గ్రామీణ ఖాదీ పరిశ్రమ

2. భారతదేశం ఏ సంవత్సరంలో ప్రపంచంలో ఏడో అతిపెద్ద వాహనాల తయారీ దేశంగా ప్రకటితమైంది?
ఎ) 2007 బి) 2008 సి) 2009 డి) 2010

3. దేశంలో తొలి ఆధునిక పేపర్ మిల్లును ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1827 బి) 1832 సి) 1846 డి) 1854

4. కింది రాష్ట్రాల్లో చెరకు ఉత్పత్తిలో ఎక్కువ పేరుగాంచని రాష్ట్రం?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) మధ్యప్రదేశ్ డి) మహారాష్ట్ర

5. ప్రపంచంలో 'స్పాంజ్ ఐరన్'ని అత్యధికంగా తయారు చేసే దేశం?
ఎ) అల్జీరియా బి) భారత్
సి) ఇరాన్ డి) సౌదీఅరేబియా

6. హెచ్ఎంటి సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 బి) 1957 సి) 1966 డి) 1958

7. భారత్‌లో అతి పెద్ద నౌకల తయారీ కేంద్రం?
ఎ) కొచ్చిన్ షిప్‌యార్డ్ బి) హిందుస్థాన్ షిప్‌యార్డ్
సి) గోవా షిప్‌యార్డ్ డి) గార్డెన్ రీచ్ షిప్‌యార్డ్

8. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ప్యాకేజీని ఎప్పుడు ప్రకటించారు?
ఎ) 2005 ఆగస్టు బి) 2007 ఫిబ్రవరి
సి) 2009 మార్చి డి) 2010 నవంబరు

9. బాంబేలో వస్త్ర పరిశ్రమను ఎప్పుడు నెలకొల్పారు?
ఎ) 1854 బి) 1855 సి) 1948 డి) 1956

10. భారత్‌లో మొదటి పారిశ్రామిక విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
ఎ) 1855 బి) 1948 సి) 1956 డి) 1961

11. 2010-11 లెక్కల ప్రకారం భారత్‌లో ఏ రాష్ట్రం కాటన్ మిల్ వస్త్ర తయారీలో అగ్రస్థానంలో ఉంది?
ఎ) గుజరాత్ బి) మహారాష్ట్ర
సి) పంజాబ్ డి) తమిళనాడు

12. కింది వాటిలో 'మాంచెస్టర్ ఆఫ్ ఉత్తరప్రదేశ్' అని దేన్ని పిలుస్తారు?
ఎ) ఆగ్రా బి) అలహాబాద్
సి) కాన్పూర్ డి) లక్నో



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

13. 'మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియా'గా పేరుగాంచింది?
ఎ) మధురై బి) కోయంబత్తూర్
సి) ఈ-రోడ్ డి) సేలం

14. ఏ రాష్ట్రంలో అత్యధికంగా యంత్ర మగ్గాలు ఉన్నాయి?
ఎ) గుజరాత్ బి) మధ్యప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) తమిళనాడు

15. కింది వాటిలో ఏ పట్టు వెరైటీ భారత్‌లో అధికంగా ఉత్పత్తి అవుతుంది?
ఎ) ఏరీ బి) మల్బరీ సి) ముడిపట్టు డి) టస్సర్

16. భారత్‌లో మొదటి ఆధునిక ఇనుము - ఉక్కు కర్మాగారాన్ని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1830 బి) 1907 సి) 1919 డి) 1923

17. టాటా ఉక్కు పరిశ్రమను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1919 బి) 1907 సి) 1923 డి) 1973

18. భారతదేశంలోని ఏ పరిశ్రమలో ఎక్కువ మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు?
ఎ) జనుము బి) వస్త్ర సి) బొగ్గు డి) తేయాకు

19. కింది వాటిలో ఏ సంస్థకు ఒక పరిశ్రమను ఖాయిలాపడిన పరిశ్రమగా ప్రకటించే అధికారం ఉంది?
ఎ) IRBI బి) MRTPC సి) BIFR డి) పైవన్నీ

20. బొకారో ఉక్కు పరిశ్రమను ఏ దేశ సహకారంతో నెలకొల్పారు?
ఎ) చైనా బి) అమెరికా సి) జర్మనీ డి) రష్యా

21. వస్త్ర పరిశ్రమ తరవాత భారత్‌లో అతి ముఖ్యమైన పరిశ్రమ?
ఎ) జనుము బి) ఇనుము - ఉక్కు
సి) బొగ్గు డి) తేయాకు

22. భారత్‌లోని ఏ పరిశ్రమ ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది?
ఎ) వస్త్ర బి) వాహన
సి) ఉక్కు - ఇనుము డి) తేయాకు

23. భారతదేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ ఏది?
ఎ) జనుము, సిమెంట్ బి) పత్తి, చెరుకు
సి) పేపర్, ఉక్కు డి) జనుము, వస్త్ర

24. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అధికంగా ఉన్న రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) పంజాబ్ డి) అసోం

25. భారత్‌లో అతి ముఖ్యమైన చిన్నతరహా పరిశ్రమ?
ఎ) జనుము బి) వస్త్ర సి) చేనేత డి) ఏదీకాదు

26. భారత్‌లోని వస్త్రాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకొనే దేశం?
ఎ) ఇటలీ బి) రష్యా సి) జర్మనీ డి) అమెరికా

27. కింది వాటిలో ఏ వస్తువు ఎగుమతి వల్ల భారత్‌కు అత్యధిక విదేశీ మారకద్రవ్యం లభిస్తుంది?
ఎ) తేయాకు బి) జనుము సి) పత్తి డి) వస్త్ర

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

28. కింది వాటిలో మాషేల్కర్ కమిటీ దేనికి సంబంధించి సూచనలు చేసింది?
ఎ) నల్లధనం బి) ఆర్థిక విధానం
సి) వాహన ఇంధన ధరల విధానం
డి) రాజ్యాంగంలో మార్పులు

29. తృతీయ రంగం నిర్వచనంలో కింది వాటిలో దేన్ని కలపలేదు?
ఎ) వాణిజ్యం బి) విద్యుత్తు
సి) రవాణా డి) వాణిజ్య సేవలు

30. కోర్ పరిశ్రమలన్నింటిలోకి అత్యుత్తమ పనితీరు కనబరిచిన పరిశ్రమ?
ఎ) వాహన రంగం బి) పెట్రోలియం
సి) గనుల రంగం డి) సిమెంట్

31. కింది ప్రదేశాల్లో ఏది వజ్రాల కటింగ్, పాలిషింగ్‌కి ప్రఖ్యాతిగాంచింది?
ఎ) బెంగళూరు బి) సేలం సి) సూరత్ డి) కుల్తి

32. భారత్‌లో టెలిఫోన్ కేబుల్స్ తయారీకి పేరుగాంచిన ప్రదేశం?
ఎ) పింప్రి బి) భోపాల్
సి) కపుర్తలా డి) రూప్‌నారాయణ్‌పూర్

33. కింది ప్రదేశాల్లో ఎక్కడ రైల్‌కోచ్ ఫ్యాక్టరీ ఉంది?
ఎ) భోపాల్ బి) వారణాసి
సి) కపుర్తలా డి) చిత్తరంజన్



34. పశ్చిమ బెంగాల్‌లోని టిటాఘడ్ దేనికి ప్రసిద్ధి?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఎరువుల పరిశ్రమ
సి) పేపర్ పరిశ్రమ
డి) రైల్ ఇంజన్ల తయారీ పరిశ్రమ

35. భారత్‌లోని మొదటి ఎరువుల కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?
ఎ) నీంగల్ బి) ట్రాంబె సి) సింద్రి డి) అల్వాయ్

36. బిహార్‌లోని 'గోమియా' ప్రాంతం దేనికి ప్రసిద్ధి?
ఎ) బొగ్గు బి) టపాసుల తయారీ
సి) లిగ్నైట్ డి) పేలుడు పదార్థాల తయారీ

37. భారత్‌లో మొదటి జనపనార మిల్లును ఎక్కడ స్థాపించారు?
ఎ) కలకత్తా బి) హౌరా సి) బన్సబేరియా డి) రిష్రా

38. తాటినార పరిశ్రమ ఏ రాష్ట్రంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) అసోం బి) ఆంధ్రప్రదేశ్ సి) కేరళ డి) కర్ణాటక

39. భారత్‌లో పురాతనమైన నేవల్ డాక్‌యార్డ్ ఏది?
ఎ) బాంబే బి) మద్రాస్ సి) వైజాగ్ డి) కొచ్చిన్

40. కింది ప్రదేశాల్లో హెచ్‌ఎంటి వాచీల తయారీ కేంద్రం ఉంది?
ఎ) బెంగళూరు బి) పింజోరి
సి) హైదరాబాద్ డి) ఏదీకాదు

సమాధానాలు

1) డి	7) ఎ	13) బి	20) డి	27) ఎ	34) సి
2) సి	8) బి	14) సి	21) బి	28) సి	35) సి
3) బి	9) ఎ	15) బి	22) ఎ	29) బి	36) డి
4) సి	10) బి	16) ఎ	23) డి	30) సి	37) డి
5) బి	11) ఎ	17) బి	24) సి	31) సి	38) సి
6) ఎ	12) సి	18) డి	25) సి	32) డి	39) ఎ
		19) సి	26) ఎ	33) సి	40) బి

ఉద్యోగాలు

మజగావ్ డాక్

ముంబైలోని మజగావ్ డాక్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 26
సీనియర్ ఇంజనీర్ **ఖాళీలు:** 13
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(ఎలక్ట్రికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎగ్జిక్యూటివ్ ట్రైనీస్ **ఖాళీలు:** 13
అర్హత: సీఏ/ సీఎంఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: రాత పరీక్ష, గేట్ 2015/ 2016 స్కోరు, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: CM(HR - CR) Executives, Recruitment Section, 2nd Floor, Mazdock House, Mazagon Dock, Shipbuilders Limited, Dockyard Road, Mumbai - 400010
వెబ్‌సైట్: www.mazdock.com/

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఇంజనీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 40
కాంట్రాక్ట్ వ్యవధి: అయిదేళ్లు
అర్హత: ఇంటర్(ఎంపిసి) ఉత్తీర్ణతతోపాటు జెట్ ఇంజనీర్ ఎయిర్ క్రాఫ్ట్‌కు సంబంధించి సిఎటి బి1/ బి 2 లైసెన్స్ ఉండాలి.
వయసు: ఆగస్టు 1 నాటికి 60 ఏళ్లు మించరాదు
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఇంటర్వ్యూ: ఆగస్టు 30న
వేదిక: Air India Engineering Services Limited Maintenance Training Organization, Near Mascot Hotel Thiruvananthapuram - 695033
వెబ్‌సైట్: www.airindiaexpress.in/data/Advt.AME.docx

ఐఎఆర్ఐ

న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎఆర్ఐ)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 25
రీసెర్చ్ అసోసియేట్ **ఖాళీలు:** 5
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 2, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 2, సిమ్యులేషన్ మోడలింగ్ 1
అర్హత: (పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ)(జెనెటిక్స్/ బయోటెక్నాలజీ/ బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. నెట్/ గేట్ అర్హతతోపాటు రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో **ఖాళీలు:** 20
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 5, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 9, సిమ్యులేషన్ మోడలింగ్ 2, ప్లాంట్ ప్రొటెక్షన్ 2, సోషల్ సైన్సెస్ 2
అర్హత: (పిహెచ్‌డి/ఎమ్మెస్సీ)(ఆగ్రోనమీ/ సాయిల్ సైన్స్/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ వాటర్ సైన్స్/ లైఫ్ సైన్సెస్) + నెట్ / గేట్ అర్హత లేదా (పిహెచ్‌డి/ ఎంటెక్/ ఎంసిఏ/ ఎమ్మెస్సీ)(అగ్రికల్చర్/ ఆగ్రానమీ/ సాయిల్ సైన్స్/ ఫిజియోలజీ/ హైడ్రాలజీ/ రిమోట్ సెన్సింగ్ జిఐఎస్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్/ జెనెటిక్స్/ బయో టెక్నాలజీ / బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
వయసు: రీసెర్చ్ అసోసియేట్స్‌కు 40 ఏళ్లు, సీనియర్ రీసెర్చ్ ఫెలోస్‌కు 35 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 7న
వేదిక: Board Room of the Center for environment Science and Climate Resilient Agriculture, NRL Building, IARI, New Delhi - 110012
వెబ్‌సైట్: www.iari.res.in/

నాల్కో

నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్(నాల్కో)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 16
జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్- ఇ 1 గ్రేడ్ పోస్టులు **ఖాళీలు:** 5
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల అనుభవం ఉండాలి. పీజీ సర్టిఫికెట్ (ఇండస్ట్రియల్ హెల్త్)పూర్తి చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. **వయసు:** ఆగస్టు 18 నాటికి 32 ఏళ్లు మించరాదు
సీనియర్ మెడికల్ ఆఫీసర్ - ఇ 2 గ్రేడ్ పోస్టులు
ఖాళీలు: 11
విభాగాలవారీ ఖాళీలు: మెడిసిన్ 2, ఆర్థోపీడిక్స్ 1, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 1, పీడియాట్రిక్స్ 2, ఆప్తల్మాలజీ 1, అనెస్థీషియా 1, రేడియాలజీ 1, పాథాలజీ 1, డెర్మటాలజీ 1
అర్హత: ఎండి/ ఎంఎస్/ పోస్ట్ ఎంబిబిఎస్ డిప్లొమా (మెడిసిన్/ ఆర్థోపీడిక్స్/ అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ/ పీడియాట్రిక్స్/ ఆప్తల్మాలజీ/అనెస్థీషియా/ రేడియాలజీ/ పాథాలజీ/ డెర్మటాలజీ) పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: రిటెన్ టెస్ట్/ పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.nalcoindia.com

సబ్సిడీపై శాశ్వత పందిళ్లు

బెంకిలి (సోంపేట) : సబ్సిడీపై శాశ్వత పందిళ్ళు అందిస్తున్నట్లు హార్టీకల్చర్ ఏవో ఉమాభరణి తెలిపారు. మండలం బెంకిలి గ్రామంలో బొర్ర చలపతి పొలంలో సబ్సిడీతో ఏర్పాటుచేసిన పందిరిని గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కృషివికాస్ యోజన పథకంలో భాగంగా శాశ్వత పందిళ్లను అందజేస్తున్నట్లు తెలిపారు. ఎకరాకు రూ.1లక్ష సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగలవారు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.


శాశ్వత పందిరిని పరిశీలిస్తున్న ఏవో

సమస్యలు పరిష్కరించండి


ఇచ్ఛాపురం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న వీఆర్‌ఏలు

సోంపేట : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వీఆర్‌ఏలు గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వీఆర్‌ఏ సంఘ అధ్య క్షుడు ఎస్.వెంకటరావు మాట్లాడుతూ వీఆర్‌ఏల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వహించడం తగదన్నారు. గ్రామసేవకులకు కనీస వేతనం రూ.10,500 అమలు చేయాలని, 010 పద్దు కింద జీతాలు చెల్లించడంతోపాటు న్యాయమైన కోర్కెలు తీర్చాలని డిమాండ్ చేశారు. డీఏను రూ.500 పెంచాలని, వీఆర్‌ఏలను నాల్గవతరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, విద్యార్హతలు బట్టి అటెండర్, వీఆర్‌వోలుగా పదోన్నతి కల్పించాలని కోరారు. ఈ దర్నాలో కె.ఢిల్లీరావు, చంద్రశేఖర్, ఎస్.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : తమ సమస్యలు పరిష్కరించాలని గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్‌ఏలు ఆందోళన చేపట్టారు. కనీస వేతనం రూ.18వేలు చేయాలని, 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ సురేష్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో డీటీ మురళీకృష్ణ, ఆర్‌ఐ కృష్ణప్రసాద్ రౌలో, వీఆర్‌వో రాజారెడ్డి, సర్వేయర్ తవిటినాయుడు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం


రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ శేఖర్

కొత్తపాలెం(కవిటి రూరల్): అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేం దుకు టీడీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుందని సర్పంచ్ శేఖర్ అన్నారు. గురువారం మండలంలోని కొత్తపాలెం గ్రామంలో సీసీ రోడ్డు పనులకు సర్పంచ్ శంకుస్థాపన చేశారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ 14వ ఆర్థిక సంఘ నిధులు రూ.3లక్షలతో రహదారి నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దుర్యోధన, దుద్ధి రమణ, సింహాచలం, శ్రీను, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తులు వితరణ

బారువ(సోంపేట): బారువ గాంధీపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కదంబాల కృష్ణారావు జ్ఞాపకార్థం కుమారుడు కదంబాల నాగరాజు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జె.శ్రీనివాసరావు ఎస్‌ఎంసీ ఛైర్మన్ ఎన్.పుణ్యావతి, గ్రామపెద్దలు సింహాచలం, శివాజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

వచ్చేనెల 2న తల్లిదండ్రుల సమావేశం

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో సెప్టెంబర్ 2న సమావేశం నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వి.రమణమూర్తి తెలిపారు. విద్యార్థులకు సంబంధించిన ముఖ్యమైన విషయాలపై చర్చించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశానికి ప్రతి పేరెంట్ తప్పకుండా హాజరుకావాలని కోరారు. అలాగే ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో 2014 నుంచి 2016 వరకు ఇంటర్ చదివిన విద్యార్థులు వారికి సంబంధించిన పదవ తరగతి ఒరిజినల్ ధ్రువపత్రాలు తీసుకెళ్లాలని ప్రిన్సిపాల్ రమణమూర్తి తెలిపారు.

అమ్మో.. పందులు!

● పట్టణంలో స్వైర విహారం ● నామమాత్రంగా అధికారుల చర్యలు ● భయాందోళనలో ప్రజలు

సోంపేట: పట్టణంలో పందులు స్వైర విహారంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. చెత్తకుండీలు, కాలువల వద్ద గుంపులుగుంపులుగా దర్శనమిస్తున్నాయి. ఒక్కోసారి జనంపై దాడి చేస్తున్నాయి కూడా. దీంతో మహిళలు, చిన్నారులు, వృద్ధులు పందులను చూస్తే హడలెత్తిపోతున్నారు. పందులతో మెదడువాపు, స్వైన్‌ఫ్లూ వంటి వ్యాధులు ప్రబలుతాయి. ఈ నేపథ్యంలో పందుల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించి నప్పటికీ ఆ దిశగా చర్యలు లేకపోవడం మరింత భయాందోళన చెందుతున్నారు ప్రజలు. ప్రస్తుతం జనావాసాల మధ్య పందులు సంచారం ఎక్కువైంది. ఇటీవల నెల్లూరు జిల్లా కావలిలో 65 ఏళ్ల వృద్ధురాలిపై పందులు దాడిచేసి సంఘటన సంచలనం రేకెత్తించింది. విజయనగం జిల్లాలో మూడేళ్ల చిన్నారిపై దాడి చేశాయి. ఇలా వరుస సంఘటనలతో పట్టణాల్లో పందులను చూస్తే జనం భీతిల్లుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు పాఠశాలలకు వెళ్లే సమయంలో వారిపై ఎక్కడ దాడి చేస్తాయోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

● పందులపై చర్యలేవి?

పందులతో రోగాల బారిన పడుతున్నారని, వీటిని పట్టణాలు, గ్రామాల్లో తిరగకుండా చూడాలని హైకోర్టు గతంలో ఆదేశించింది. అయితే మున్సిపాల్టీలో అధికారుల ఉదాసీన వైఖరిని ప్రదర్శిస్తున్నారు. పందులను పట్టణాలకు దూరంగా తరలించేందుకు ప్రభుత్వం కొంతస్థలం కేటాయించాలని ఆదేశించినా ఇంతవరకు ఆ దిశగా చర్యలు శూన్యం. అయితే కొందరు పందుల పెంపకమే జీవనాధారంగా బతుకుతున్నవారికి ఇతర వృత్తుల వైపు మరలించేలా వారికి అవగాహన కల్పించేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇదీ అమలు కాలేదు. ఇకనైనా అధికారులు స్పందించి పందుల నివారణకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.


పందుల స్వైర విహారం

పందుల పెంపకందారులకు కౌన్సెలింగ్



మున్సిపాలిటీ పరిధిలో పందుల యజమాని కుటుంబాలకు ఇప్పటికే కౌన్సెలింగ్ ఇచ్చాం. మరోసారి అవగాహన కల్పిస్తాం. అప్పటికీ మారకపోతే పందుల నివారణకు చర్యలు తీసుకుంటాం. - రవిబాబు, కమిషనర్, ఇచ్ఛాపురం మున్సిపాల్టీ

మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయండి

జాడుపుడి(కవిటి రూరల్): సెప్టెంబర్ 1న విజయవాడలో సీపీఎస్ రద్దు కోసం ఏపీసీపీఎస్‌ఈఏ (ఆంధ్రప్రదేశ్ కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం ఉద్యోగుల సంఘం) ఆధ్వర్యంలో చేపట్టనున్న మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీను, చిరంజీవిలు తెలిపారు. గురువారం ఎంపీపీఎస్ జాడుపూడి పాఠశాల ఆవరణలో యూటీఎఫ్, సీపీఎస్ సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యూటీఎఫ్ అధ్యక్షుడు శ్రీను మాట్లాడుతూ సీపీఎఫ్ విధానం రద్దయ్యేవరకూ యూటీఎఫ్ పోరాటం కొనసాగిస్తుందన్నారు. ఈ మిలియన్ కార్యక్రమానికి ఉపాధ్యాయులే కాకుండా ప్రభుత్వ ఉద్యోగులందరూ పాల్గొనాలని కోరారు. యూటీఎఫ్ కవిటి మండలం నుంచి 20మంది ఉపాధ్యాయులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ స్టేట్ కౌన్సిలర్ గొంటి సురేష్, సీపీఎస్ సభ్యులు జానకిరావు, జగదీష్, సింహాచలం, నాయుడు, ఆది, రాములు పాల్గొన్నారు.


కవిటిలో గోడపత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కవిటి : ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వచ్చేనెల 1న విజయవాడలో నిర్వహించనున్న మిలియన్ మార్చ్ గోడపత్రికను కవిటిలో ఎంఈవో మజ్జి ధనుంజయ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ రవి, ఉపాధ్యాయులు ఎన్.బెనర్జీ, ఎన్.సోమేష్, జానకిరావు, హిమకుమార్, శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బాలికా విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యం

సోంపేట: రాష్ట్ర ప్రభుత్వం బాలికా విద్యను ప్రోత్సహించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎంపీపీ చిత్రాడ శ్రీనివాసరావు, జడ్పీటీసీ సూరాడ చంద్రమోహన్‌లు తెలిపారు. గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు వారి చేతులమీదుగా సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని, దీనిలో భాగంగా విద్యార్థినులకు సైకిళ్లు అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం జోగారావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఎంఆర్ వ్యాక్సిన్‌తో భావితరాలకు మేలు

కవిటి: ఎంఆర్ వేక్సిన్(మీజిల్స్ రుబెల్లా) టీకాద్వారా భావితరాల వారికి మానసిక దివ్యాంగులత్వం, అంగవైకల్యం దరిచేరదని హెచ్‌ఎం ఎన్.బెనర్జి అన్నారు. గురువారం కవిటి ప్రాథమిక పాఠశాలలో 203 మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు ఏ.హిమకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం



విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ


ప్లేట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

సోంపేట: ప్రభుత్వం సరఫరా చేసిన ప్లేట్లను పాలవలస ఆదర్శ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎంపీటీసీ సభ్యుడు సీహెచ్ జానకమ్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం ఎస్‌ఎంసీ నూతన సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎస్‌ఎంసీ ఛైర్మన్ పి.చంద్రశేఖరం, ప్రధానోపాధ్యాయులు బి.కృష్ణారావు తదితరులు హాజరయ్యారు.

గ్యాస్ సమాచారం

● సోంపేట శ్రీ సాయి ఏజెన్సీలో ఈ నెల 26న గ్యాస్ బుకింగ్ చేసుకునే పట్టణ వినియోగదారులకు 27న, రూరల్ ప్రాంత వినియోగదారులకు 29న సిలిండర్లు పంపిణీ చేస్తామని ఏజెన్సీప్రతినిధులు తెలిపారు.

సినిమాలు

సోంపేట
శ్రీనివాస.. లై
శివ...... నేనే రాజు..నేనే మంత్రి

ఇచ్ఛాపురం
పూర్ణ ... నేనే రాజు నేనే మంత్రి
శ్రీమణికంఠ.. వివేకం

కవిటి
మహాలక్ష్మి.. వివేకం
అశోక్..... లై

గ్రామీణ వైద్యులకు గుర్తింపుపై హర్షం

ఇచ్ఛాపురం రూరల్ : గ్రామీణ వైద్యులను గుర్తించి ధ్రువపత్రాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాసరావులకు ఇచ్ఛాపురం ఆర్ఎంపీలు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. గురువారం మండలంలో గుర్తింపు పొందిన ఆర్ఎంపీలు తులసమ్మ గుడివద్ద సమావేశమయ్యారు. దీని ద్వారా నకిలీ ఆర్ఎంపీలకు అడ్డుకట్ట పడుతుందని నైపుణ్యం కలిగిన ఆర్ఎంపీలు వెలుగులోకి వస్తారని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

గణపతి పూజకు వేళాయె!

● మార్కెట్‌లో వినాయక చవితి సందడి
● రంగులు దిద్దుకొంటున్న విగ్రహాలు

ఇచ్ఛాపురం : పట్టణ పరిధిలో వినాయక చవితి సందడి కనిపించింది. ఉదయం నుంచి రాత్రి వరకు బస్టాండ్‌లో గల మార్కెట్‌లో సందడిగా ప్రజలు బారులు తీరారు. వినాయక ప్రతిమలు కొనుగోలు చేసేందుకు మరి యు పూజాసామగ్రి కొనుగోలు చేసేందుకు ప్రజలు పోటీపడ్డారు. మార్కెట్‌లో కొబ్బరి కాయలు నుంచి పండ్లు భారీ రేట్లు పలికాయి. వినాయక ప్రతిమలు కూడా భారీ రేట్లకే కొనుగోలు చేశారు.

కాగా పట్టణ పరిధిలో కళాకారులు తయారు చేసిన వినాయకుని విగ్రహాలకు రంగులు దిద్దుకుంటున్నారు. గత 15రోజులుగా తయారు చేసిన విగ్రహాలకు రంగులు వేసే బిజీలో కళాకారులు ఉన్నారు. స్థానిక కళాకారులు కాళ్ల ధనుంజయరావు, భైరి, రమేష్, బ్రహ్మాజీ, శంకర్‌లు సుమారుగా 15 వినాయక విగ్రహాలను స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయ ప్రాంగణలో తయారు చేస్తున్నారు. 5 వేల నుంచి 30వేలు వరకు ధర పలికే విగ్రహాలు ఆర్డర్ ప్రకారమే తయారు చేస్తున్నామని కళాకారులు తెలిపారు. సింహాద్రి అప్పన్న రూపంలో గల వినాయకుని విగ్రహాలను కొనుగోలు చేసేందుకు ప్రజలు పోటీ పడ్డారు.



మార్కెట్‌లో సందడిగా ప్రజలు







వినాయక విగ్రహాలకు రంగులు దిద్దుతున్న కళాకారులు

నిత్య సాధన తప్పనిసరి



పిల్లలకు ఫిజియోథెరపీ చేస్తున్న దృశ్యం

కవిటి : ప్రత్యేక అవసరాల పిల్లలకు ఫిజియోథెరపీ నిత్యం సాధన చేయించాలని ఫిజియోథెరపిస్ట్ డా.బి.భార్గవి అన్నారు. గురువారం కవిటిలో ప్రత్యేక అవసరాల పిల్లలకు ఫిజియోథెరపీ కార్యక్రమం నిర్వహించారు. అంగవైకల్యం గల చిన్నారులకు ఫిజియోతెరపీ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఇంటి వద్ద తప్పనిసరిగా సాధన చేయించాలని సూచించారు. ఫిజియోతో సత్ఫలితాలు సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌టీ ఉపాధ్యాయులు భోజరాజు తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబాకు ఘనంగా పూజలు



బాబాకు పూజలు చేస్తున్న భక్తులు

ఇచ్ఛాపురం : పురుషోత్తపురం పుష్పగిరి కొండపై కొలువున్న షిరిడీ సాయిబాబాకు భక్తులు గురువారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం పంచామృతాలతో పాలాభిషేకాలు చేశారు. అనంతరం బాబాకు పట్టు వస్త్రాలతో అలంకరించి ప్రత్యేకంగా గులాబీ పూలతో పూజలు జరిపారు. స్థానిక కళాకారులు భజనా కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో 500 మంది భక్తులు పాల్గొన్నారు. కొండపై కొలువున్న శివపార్వతులకు భక్తులు పూజలు చేశారు.

మట్టి వినాయక బొమ్మల పంపిణీ



ఎస్ఐకి మట్టి విగ్రహాలు అందిస్తున్న దృశ్యం

కంచిలి : స్థానిక విజ్ఞాన పాఠశాల విద్యార్థులు తయారుచేసిన మట్టి వినాయకుని విగ్రహాలను స్థానిక ప్రభుత్వ కార్యాలయాలకు గురువారం పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉమ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌తో పాటు వివిధ కార్యాలయాలకు అందించారు. పర్యావరణానికి ముప్పు కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతులను వాడొద్దని నినాదాలు పలికారు. ఈ కార్యక్రమలో జన్మభూమి కమిటీ సభ్యుడు బి.కామేష్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాయిబ్రాహ్మణ సంఘ నూతన కార్యవర్గం ఎంపిక



నాయిబ్రాహ్మణ నూతన కార్యవర్గం

కంచిలి : మండల నాయిబ్రాహ్మణ సంఘ నూతన కార్యవర్గాన్ని స్థానిక నాయిబ్రాహ్మణ సంఘ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షునిగా తెంబూరు శంకర్, ఉపాధ్యక్షుడిగా తెంబూరు జానకిరావు, ప్రధాన కార్యదర్శిగా తెంబూరి మోహనరావు, కోశాధికారిగానగరంపల్లి దాలయ్యలను ఎన్నుకున్నట్లు శంకర్‌రావు తెలిపారు. నూతన కార్యవర్గం ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ఉత్తమ వినాయక మండపాలకు బహుమతులు



మాట్లాడుతున్న బాలబ్రహ్మానంద సరస్వతి

ఇచ్ఛాపురం : వినాయక చవితి పండగ పురస్కరించుకొని మున్సిపాల్టీ పరిధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో ఉత్తమ మండపాలను ఎంపిక చేసి బహుమతులు అందజేస్తామని హిందూ ధార్మిక సేవాసంస్థ వ్యవస్థాపకుడు బాలబ్రహ్మానంద సరస్వతి పేర్కొన్నారు. గురువారం శ్రీస్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ దేవుని పేరిట పాపం చేయవద్దని ప్రపంచ దేశాల చేత గౌరవింపబడుతున్న భారతీయ సంస్కృతి పండగలను అశాస్త్రీయంగా నిర్వహించి మన పండుగలను కించపరచవద్దని అన్నారు. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేస్తున్న వినాయక మండపాలను వికృత రూపాలతో ఏర్పాటు చేయవద్దని అన్నా రు. మట్టితో తయారు చేయబడిన విగ్రహాలను మాత్రమే ఏర్పాటు చేసి పర్యావరణాన్ని కలుషితం కాకుండా చూసుకోవాలని కోరారు. యువతలో ఐకమ త్యం ఏర్పడడం కోసం హిందువులలో చైతన్యం గూర్చి బాలగంగాధర్ తిలక్ వినాయక మండపాలను ఏర్పాటు చేసారని ఆయన ఆశయాలకు తూట్లు పొడవవద్దని అన్నారు. ఈకార్యక్రమంలో కృష్ణానంద స్వామీజీ, కె. మోహన్‌రావు, ఆదినారాయణ పాల్గొన్నారు.

విద్యార్థుల చేతుల్లో మట్టి గణపతులు



విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహాలు

ఇచ్ఛాపురం : మట్టి వినాయకుడిని వినియోగించాలని పర్యావరణానికి మేలు చేయాలని గత 10ఏళ్లగా స్వర్ణభారతి విద్యాసంస్థల ఛైర్మన్ చాట్ల తులసీదాస్ రెడ్డి పాఠశాల విద్యార్థులచే మట్టి విగ్రహాలు తయారు చేయిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తుంటారు. ప్రకృతిని కాపాడేందుకే పూర్వీకుల పండగలను సమాజానికి అందించారని అయితే ఆ పండుగల పేరుతోనే పర్యావరణాన్ని కలుషితం చేయకూడదని ఏటా విద్యార్థులచే మట్టి వినాయకులు తయారు చేయిస్తుంటారు. గురువారం పాఠశాల విద్యార్థులచే 100 మట్టి ప్రతిమలు తయారు చేయించారు.

మొక్కలతోనే మనుగడ

కేజీబీవీ పాఠశాలలో 550 మొక్కలు నాటిన విద్యార్థినులు

ఇచ్ఛాపురం/ రూరల్ : మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అన్నారు. గురువారం మున్సిపాల్టీ పరిధి బెల్లుపడ గ్రామంలో గల కస్తూర్బాగాంధీ పాఠశాల చుట్టూ ఛైర్‌పర్సన్‌తోపాటు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.అవతారం, తహసీల్దార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి విద్యార్థి మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణ బాధ్యతను తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థినులు 550 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై చిన్నమనాయుడు, తహసీల్దార్ సురేష్, పాఠశాల ప్రత్యేక అధికారి వాసంతి, ఆర్‌వీఎం జీసీడీఓ ఎం.భారతి, ఆర్‌వీఎం ఏఈ మోహన్‌రావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఛైర్‌పర్సన్



మొక్కలు నాటుతున్న సర్పంచ్

● సన్యాసిపుట్టుగలో వనం-మనం

ఇచ్ఛాపురం మండలం సన్యాసిపుట్టుగ ప్రాథమికోన్నత పాఠశాలలో సర్పంచ్ నీలాపు చంద్రయ్య ఆధ్వర్యంలో వనం మనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో 50 మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కలతోనే మానవ మనుగడ అని కనుక ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతను 4, 5 తరగతి విద్యార్థులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కె.శ్యామ్, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'చేపల మార్కెట్ నిర్మాణం సత్వరం పూర్తిచేయండి'

టెక్కలి: రెవెన్యూ డివిజన్ కేంద్రం టెక్కలితో పాటు కోటబొమ్మాళిలో ఆధునిక సదుపాయాలతో చేపల మార్కెట్ ని ర్మాణాలు చేపట్టాలని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం ఆయన అధికారులతో మాట్లాడు తూ ఒక్కో చేపల మార్కెట్ నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరయ్యాయని, వీటి నిర్మాణ నమూనాలు ఎలా ఉండాలో వివరించారు. టెక్కలి, కోటబొమ్మాళిలో నిర్మించే చేపల మార్కెట్లు ఆదర్శంగా ఉండాలని, లోపాలు జరిగితే సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టీడీపీ టెక్కలి మండల శాఖ అధ్యక్షుడు బగాది శేషగిరి, ఇంజినీరింగ్ అధికారి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 6, 7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో దూకుడు తగదు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సమావేశాలు, వేడుకల్లో కీలకపాత్ర పోషిస్తారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కృషి రంగంలో కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. ప్రియతముల ఆరోగ్యం మెరుగవుతుంది. రిటైల్, ఆహారం, ఆస్పత్రుల రంగాల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి



మిథునరాశి: (మే21-జూన్21): ప్రేమానుబంధాలు బలపడతాయి. ప్రియతముల కలయిక ఉల్లాసం కలిగిస్తుంది. విద్యార్థులు చేపట్టిన పనులు పూర్తి చేస్తారు. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): మార్పులు, చేర్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారి కీలక సమాచారం అందుకుంటారు. బంధువులతో ఉల్లాసంగా గడుపుతారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మెయిల్స్, శుభవార్త అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థిక లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు, చర్చల్లో జాగ్రత్తలు పాటించాలి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. విలువైన వస్తువులు సేకరిస్తారు. పెట్టుబడులు మంచి ప్రతిఫలాలను ఇస్తాయి. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): నూతన అంశాలపై దృష్టి సారిస్తారు. మనసు ఆహ్లాదకరంగా ఉంటుంది. ఉత్సాహంతో కొత్త పనులను ప్రారంభిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్ప సిద్ధికి పట్టుదలతో కృషి చేయాలి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బృంద కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. యూనియన్ కార్యకలాపాలు, ప్రదర్శనలు, సమావే శాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రేమలు బెడిసికొట్టే ప్రమాదం ఉంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత పదవులు అందుకుంటారు. ప్రభుత్వ రంగంలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆశించిన ఫలితాలు సాధిస్తారు. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విదేశీవ్యవహారాలు, దూరప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. ఆధ్యాత్మిక, కళా, సాంస్కృతిక కార్యక్రమాలు ఆనందం కలిగిస్తాయి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వారసత్వ విషయాలు ఒక కొలిక్కి వస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నమఃశివాయ..

దయనీయమయ్యా!

లేదంటే అధికారుల పనితీరు ఎలా ఉందో ఈ వ్యవహారం చూస్తే అర్థమవుతుంది. నరసన్నపేటకు చెందిన సీహెచ్ నమశ్శివాయ జలుమూరు తహసీల్దార్‌గా పనిచేసి 30-08-2008న ఉద్యోగ విరమణ చేశారు. అంతకు ముందు ఆయన కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా పనిచేసి ఉద్యోగోన్నతిపై తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టారు. 2006-07 పెన్షన్ విధానానికి అనుగుణంగా ఆయనకు పెన్షన్ అందించాలి. కానీ అప్పట్లో అధికారులు చేసిన తప్పునకు నిలువునా బలయ్యారు. ఉద్యోగ విరమణ చేసి తొమ్మిదేళ్లయినా ఇంతవరకు తహసీల్దార్ హోదాలో ఆయనకు పెన్షన్ రాకపోవడంతో కలెక్టర్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఉద్యోగ

మొదటిపేజీ తరువాయి

విరమణ సమయంలో డిప్యూటీ తహసీల్దార్ హోదాలో పెన్షన్‌కి అర్హత ఉన్నట్లు అధికారులు ప్రభుత్వానికి ఫైల్ పంపారు. అనంతరం తహసీల్దార్ కేడర్‌లో పెన్షన్ అందించాలని అధికారులు నిర్ణయించడంతో సంబంధిత ఫైల్‌ను ఆ విభాగానికి పంపారు. కానీ ఇంతవరకు సమాధానం రాకపోవడంతో కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయానని... ఇదేశాఖలో పనిచేసినా.. అధికారులు ఇబ్బంది పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ఒక సమస్యపై ప్రభుత్వానికి ఫైల్ పంపినప్పుడు సకాలంలో సమాధానం రాకపోతే తిరిగి మరోఫైల్ ప్రభుత్వానికి పంపాలి. కానీ తొమ్మిదేళ్లుగా ఆ ఫైల్ ఎక్కడ, ఏ దశలో ఉందన్న



ప్రభుత్వానికి రికమండ్ చేసిన ఫైల్

దానిపై ఇక్కడ అధికారులు పరిశీలించే పరిస్థితి లేదు. గతంలో కాసుల కోసం కొందరు ఆశపడ్డారని, వారు అడిగింది ఇవ్వకపోవడంతో ఈ ఫైల్ ఏ దశలో ఉందో కూడా తెలియకుండా దాచి పెడుతున్నారని విశ్రాంత తహసీల్దార్ కన్నీరు పెడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ విశ్రాంతి ఉద్యోగికి న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటారో లేక మరింత కాలం సమస్యను సాగదీస్తారో వేచిచూడాల్సిందే.

రికార్డులు పరిశీలిస్తాం

జలుమూరు తహసీల్దార్‌గా ఉద్యోగ విరమణ చేసిన సీహెచ్ నమఃశివాయకు ఇప్పటి వరకు పెన్షన్ అందని విషయంపై కలెక్టర్ కార్యాలయ ఏవో రమేష్‌బాబు వద్ద 'ఆంధ్రజ్యోతి' ప్రస్తావించింది. తొమ్మిదేళ్ల కిందట పదవీ విరమణ చేసిన నమఃశివాయ పెన్షన్ ఫైల్ రాష్ట్ర భూ సేకరణ ముఖ్య కార్యదర్శి కార్యాలయానికి పంపినట్లు చెబుతున్నారని, కార్యాలయానికి ఆయనని పిలిపించి ఫైల్‌తీసి పరిశీలిస్తామని చెప్పారు. తాను కొత్తగా బాధ్యతలు చేపట్టానని నమఃశివాయ పెన్షన్‌ఫైల్‌ను పరిశీలించి న్యాయం చేస్తానన్నారు.

మార్కెట్‌కు చవితి కళ

(శ్రీకాకుళం సిటీ)

హిందూ సంప్రదాయంలో మొదటిపండుగ వినాయకచవితి. ఈ పర్వదినాన్ని ఘనంగా జరుపుకునేందుకు జిల్లా వాసులు సన్నద్ధమవుతున్నారు. ఇందుకు సంబంధించిన పత్రి, పూలు, పండ్లు, ఇతర సామగ్రి కొనుగోలులో నిమగ్నమయ్యారు. శ్రీకాకుళం నగరంలోని పొట్టిశ్రీరాములు మార్కెట్, రైతుబజార్, చౌకబజార్, జీటీరోడ్డు ప్రాంతాలు గురువారం జనసంద్రంగా మారాయి. జిల్లాలోని అన్ని ముఖ్యపట్టణాలు, పల్లెలు చవితికి ముస్తాబవుతున్నాయి. జిల్లావ్యాప్తంగా వేలాదిగా వినాయక విగ్రహాలు మండపాలకు చేరుకున్నాయి. వినాయకచవితి సందర్భంగా జిల్లావ్యాప్తంగా రూ. 30కోట్ల ఆర్థిక లావాదేవీలు జరిగాయని అంచనా. బంగారు ఆభరణాలు, దుస్తులు, ఇతర వ్యాపార సామగ్రి క్రయవిక్రయాలు భారీగా జరిగాయి. దీంతో కొద్దికాలంగా స్తబ్దుగా ఉన్న మార్కెట్ ఒక్కసారిగా పుంజుకుంది. వ్యాపారులు, ప్రజల్లో పండగ సందడి స్పష్టంగా కనిపిస్తోంది.

అధిక ధరలతో దోపిడీ...

పండుగలొస్తే ప్రజల మాటకేమోగానీ వ్యాపారులు మాత్రం జేబులు నింపుకుంటున్నారు. పండగమాటున ప్రజలను దోచుకుంటున్నారు. పండ్లు, పువ్వులు, ఇతర వస్తువుల ధరలు పదిరెట్లు పెంచి విక్రయిస్తున్నారు. ధరలను చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. విధిలేక కొనుగోలుచేస్తున్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు పండగ ఆర్థికభారంగా మారింది.

మూడు రోజుల బ్యాంకు కష్టాలు...

ఇదిలా ఉండగా వినాయకచవితి పండుగతో ప్రజలకు బ్యాంకు కష్టాలు మొదలయ్యాయి. వరుసగా బ్యాంకులకు సెలవుకావడంతో ప్రజలు, ఖాతాదారులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. వినాయకచవితి, నాలుగో శనివారం, ఆదివారాలు కావడంతో సెలవులు వచ్చాయి. ఏటీఎంలలో సొమ్ము ఇప్పటికే నిండుకోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.

ఆరోగ్యం... 'ఉప'యోగం

ఉపకేంద్రాలు ఉన్నాయి. ఇందులో కేవలం 130 కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలున్నాయి. ఉపకేంద్రాల్లో ఇద్దరు ఏఎన్ఎంలు, ఒక హెల్త్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో సేవలందించాలి. కానీ మౌలిక వసతుల లేమితో ఉపకేంద్రాలవైపు ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్‌లు చూడటంలేదు. కనీసం సొంత భవనాలున్న కేంద్రాల్లోనూ రోగులకు, గర్భిణులకు సేవలందడం లేదు. ఈ విషయాన్ని గ్రహించిన ప్రభుత్వం వీటిపై దృష్టిసారించింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు సరైన వైద్యసేవలందేలా చర్యలు చేపట్టింది.

పైలెట్ ప్రాజెక్టులో ఎంపిక

ఆరోగ్య ఉపకేంద్రాల్లో సంతృప్తికరంగా గ్రామీణ ప్రజలకు సేవలందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంది. అన్ని ఆరోగ్య ఉపకేంద్రాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు ప్రారంభించింది. ముందుగా పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ప్రతి జిల్లాలో 12 ఆరోగ్య ఉపకేంద్రాలను అభివృద్ధి చేసేందుకు ఎంపిక చేసింది. ఇందులో భాగంగా జిల్లాలో 12 కేంద్రాలను ఎంపిక చేశారు.

ఎంపికైన కేంద్రాలివే...

నందిగాం మండలం పెద్దగురువాం, నౌగాం, పొందూరు మండలం కింతలి, సంతకవిటి మండలం బొద్దూరు, కంచిలి మండలం ఎస్టీ కాలనీ, ఎచ్చెర్ల మండలం ధర్మవరం, లావేరు మండలం గోవిందపురం, రణస్థలం మండలం పీవీ పాలెం, మెళియాపుట్టి మండలం హీరాపురం, పలాస మండలం లెత్తూరు, కంచిలి మండలం మందల, సీతంపేట మండలం సామర్ల ఆరోగ్య ఉపకేంద్రాలను ఎంపికచేశారు.

అభివృద్ధి ఇలా

ఎంపిక చేసిన ఆరోగ్య ఉపకేంద్రాలను ముందుగా ఆధునికీకరిస్తారు. ప్రాథమికంగా ఆరోగ్య సేవలందించే విషయంలో శిక్షణ పొందిన సిబ్బందిని నియమిస్తారు. మౌలికవసతుల్ని కల్పించి గ్రామీణ ప్రజలంతా వైద్యసేవలు పొందేలా చర్యలు తీసుకుంటారు. ఇద్దరు ఏఎన్ఎంలు యధావిధిగా సేవలందించాల్సి ఉంటుంది. రోజువారీ కేంద్రాలకు వచ్చే రోగుల వివరాలను ట్యాబ్‌లలో నమోదుచేసి జిల్లా వైద్యఆరోగ్యశాఖకు పంపాలి. రోగికి పీహెచ్‌సీ లేదా సీహెచ్‌సీలో సేవలు అవసరముంటే అక్కడకు పంపే ఏర్పాట్లను సిబ్బంది నిర్వహిస్తారు. జాతీయ ఆరోగ్యమిషన్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నిర్వహిస్తోన్న కార్యక్రమాలపై నిరంతరం ప్రజలకు అవగాహన కల్పిస్తారు. దీంతోపాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపడతారు.

కేంద్రాలను ఎంపికచేశాం

రాష్ట్రంలో 156 కేంద్రాలను పైలెట్ ప్రాజెక్టులో ఎంపిక చేశాం. ఇందులో భాగంగా జిల్లాలోని 11 మండలాల్లో 12 కేంద్రాలను ఎంపిక చేశాం. ముందుగా వాటి భౌతిక పరిస్థితిని పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తున్నాం. మరికొద్ది రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలందించడమే ప్రధాన ఉద్దేశం.

- డా. సావిత్రి, వైద్యఆరోగ్యశాఖ సంయుక్త సంచాలకురాలు

పేరుకుపోతున్న ఫిర్యాదులు

- జిల్లాలో రైతుల నుంచి 26,224 అర్జీలు
- పరిష్కరించినవి 5,442, పెండింగ్ 19,955
- ఇదీ రైతు సేవలో రెవెన్యూ శాఖ పరిస్థితి

(టెక్కలి)

జిల్లాలో భూములకు సంబంధించి అనేక సమస్యలు, తప్పులు ఉండడంతో వాటిని సరిచేసే క్రమంలో భాగంగా అధికారులు రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ ఏడాది జూలై 6న ప్రారంభించి ఆగస్టు 23వరకు నిర్వహించిన గ్రామసభల ద్వారా రైతుల నుంచి 26,224 అర్జీలను స్వీకరించారు. ఇందులో 5,442 పరిష్కరించగా, సరైన కారణాలు చూపని 827 అర్జీలను తిరస్కరించారు. ఇప్పటికి 19,955 అర్జీలు పరిష్కారానికి ఎదురుచూస్తున్నాయి. గ్రామసభలను అధికారులు సైతం పర్యవేక్షిస్తుండడంతో పాటు దేవాదాయ, వెలుగు తదితర శాఖల అధికారులు పాల్గొంటున్నారు. జేసీ స్థాయి అధికారి గ్రామసభల నిర్వహణ తీరుపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా, ప్రతి నియోజకవర్గానికి వీటి పర్యవేక్షణకు ఓ ప్రత్యేకాధికారిని నియమించారు. ఇక సంతబొమ్మాళి లాంటి మండలంలో 1,182 అర్జీలు రైతుల నుంచి వచ్చినా ఇప్పటివరకు ఒక్క అర్జీని కూడా పరిష్కరించలేకపోయారు.




రైతు సమస్యలు వింటున్న అధికారులు (ఫైల్)


సీతంపేట మండలంలో 24 అర్జీలు వచ్చినా ఒక్క అర్జీ కూడా పరిష్కారానికి నోచుకోలేదు. జిల్లాలో పలు మండలాలను పరిశీలిస్తే కవిటి మండలంలో 980 అర్జీలకు ఆరు, సంతకవిటిలో 330కి 10, ఎచ్చెర్లలో 97కి నాలుగు, పాలకొండలో 92కి 13 మాత్రమే పరిష్కరించారు. జిల్లాలో రైతుల నుంచి ఫిర్యాదులు వచ్చిన మండలాలను పరిశీలిస్తే అత్యధికంగా శ్రీకాకుళం మండలంలో 2,742 ఫిర్యాదులు అందగా, 2,202 ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయి. సీతంపేటలో 24 ఫిర్యాదులు రైతుల నుంచి అందగా, అన్నీ పెండింగ్‌లో ఉన్నాయి. నందిగాం మండలంలో 2,145 ఫిర్యాదులు, టెక్కలి నుంచి 1,729 , సంతబొమ్మాళి నుంచి 1,182, నరసన్నపేట నుంచి 1,410, మందస నుంచి 1105 , జలుమూరు నుంచి 1106 , కంచిలి నుంచి 1530 పెండింగ్‌లో ఉన్నాయి. రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను రెవెన్యూ అధికారులు పరిష్కరించడంలో కంచిలి, పోలాకి, శ్రీకాకుళం, నరసన్నపేట, జి.సిగడాం మండలాలు ముందు వరుసలో ఉన్నాయి. ఇక మిగిలిన మండలాల్లో ఫిర్యాదుల పరిష్కారం అంతంతమాత్రానికే పరిమితమైంది. మిగిలిన మండలాల్లో ఒక మోస్తరుగా ఫిర్యాదులను పరిష్కరించారు. తరచూ రెవెన్యూపరమైన రికార్డుల సమస్యలతో ఇబ్బంది పడుతున్న రైతులకు రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం ప్రయోజనం చేకూరుస్తున్నప్పటికీ ఫిర్యాదులు పరిష్కారం వేగవంతంగా చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉంది.



వినాయక చవితి శుభాకాంక్షలు



టంగ్ ట్విస్టర్స్



1. I broke a brickbat and a brickbat broke me.
2. A wooden worm wouldn't be worthy of worship but would he if he wondered and worried about what he would be worthy of if he wasn't wooden?
3. Give papa a cup of proper coffee in a copper coffee cup.
4. Forgiveness forms a firm foundation for future fortitude.

మనింట్లోనే మహా గణపతి

విఘ్నాలు తొలగించి.. విజయాలు అందిస్తాడు. గరిక సమర్పించినా, ఉండ్రాళ్లు నివేదించినా కోరిన కోరికలు తీరుస్తాడు. భక్తితో పూజించినా.. ఆర్తితో పిలిచినా ఆలకించే ఆదిదేవుడు 'వినాయకుడు'. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. మరి ఆ లంబోదరుడి విగ్రహం తయారీకి 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' వాడుతున్నాం. ప్రతిమలకు కృత్రిమ రంగుల్ని ఉపయోగిస్తున్నాం. విఘ్నాలు తొలగించే దేవుణ్ణి కొలిచేందుకు ప్రకృతికి ఎన్నో విఘ్నాలు కలిగిస్తున్నాం. అందుకే మట్టి వినాయకులనే పూజిద్దాం.

మొదట్లో వినాయక చవితి ఉత్సవాలకు పూర్తిగా మట్టి విగ్రహాలనే తయారు చేసేవారు. ఆ తర్వాత 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' రాకతో అందరూ ఆ విగ్రహాలనే కొనుగోలు చేయడం మొదలుపెట్టారు. విగ్రహాల తయారీకి ఉపయోగిస్తున్న 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్', కృత్రిమ రంగులు పర్యావరణానికి హాని చేస్తున్నాయి. అంతేకాదు వాటిని నీటిలో నిమజ్జనం చేయడంతో నీరు కలుషితమవుతోంది. ఇప్పుడిప్పుడే సమాజం 'ఎకో ఫ్రెండ్లీ' విగ్రహాల వైపు అడుగులు వేస్తోంది. ఈ మార్పును స్వాగతించి, మట్టి వినాయకులనే పూజిద్దాం.



మట్టి విగ్రహాన్ని మనమే చేసుకుందాం! ప్రకృతిని కాపాడుకుందాం!

కావాల్సినవి :

- ఒక కిలో బంకమట్టి (క్లే పౌడర్)
- పౌడర్‌ను ముద్దగా చేసేందుకు సరిపడేటన్ని నీళ్లు

తయారీ :

- ముందుగా బంకమట్టిలో నీళ్లు కలిపి ముద్దగా చేసుకోవాలి.
- మొదట ఉదర(పొట్ట) భాగాన్ని తయారు చేసుకునేందుకు ఒక పెద్ద ముద్దను తయారుచేసుకోవాలి.
- చేతులు, కాళ్లు, చెవులతో పాటు, ఇతర వాటి కోసం మూడు మధ్యస్థం, నాలుగు చిన్నపాటి ముద్దలు చేసుకోవాలి. వాటితో పాటే పొడవాటి ముద్దలను ఓ ఐదు తయారు చేసుకోవాలి.
- ఉదరభాగంగా తయారుచేసుకున్న మట్టి ముద్ద చుట్టూ, పొడవాటి మట్టి ముద్దను పేర్చుకుని, కాళ్ల ఆకారం వచ్చేలా తీర్చిదిద్దుకోవాలి. మరో పొడవాటి ముద్దతో పీఠం(గద్దె)లా తీర్చిదిద్దుకోవాలి.
- రెండు పొడవాటి ముద్దలతో చేతులను చేసుకోవాలి. చేతిలో లడ్డూలా కనిపించేందుకు ఓ చిన్న ముద్దను పెట్టుకోవాలి.
- మధ్యస్థ పరిమాణంలో ఉన్న మట్టి ముద్దను, ఉదర పైభాగంలో నిలపాలి.
- పొడవాటి ముద్దతో తొండం తయారుచేసుకోవాలి. ఉదర పైభాగంలో నిలిపిన మట్టిముద్దతో ఈ తొండాన్ని అనుసంధానం చేయాలి. ఆ పైభాగానికే రెండు చిన్న ముద్దలను రెండు చెవులుగా పెట్టుకోవాలి. వాటిని కాస్త ఫ్లాట్‌గా చేసుకుంటే విశాలమైన చెవుల్లా కనిపిస్తాయి.
- కిరీటం కోసం మధ్యస్థ పరిమాణంలోని రెండు ముద్దలను ఉపయోగించుకోవాలి. వాటిని ఫ్లాట్‌గా తీర్చిదిద్దుకుంటూ ఒకదానిపై ఒకటి పేర్చాలి. దానిపైన ఒక చిన్నపాటి ముద్దను నిలిపితే సరి.
- జంధ్యం కోసం తాడులా ఉండే పొడవాటి మట్టి ముద్దను పేర్చుకోవాలి. కళ్లు, దంతాలు, బొట్టు కోసం ఇలానే తయారు చేసుకోవాలి.
- సహజమైన రంగులతో మరింత ఆకట్టుకునేలా వినాయకుణ్ణి తీర్చిదిద్దుకోవచ్చు.

మీకు తెలుసా?

- బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ప్రజల్ని సంఘటిత పరిచేందుకు బాల గంగాధర్ తిలక్ 1893 లో వినాయక పండగను అందరూ కలిసి జరుపుకోవాలని పిలుపునిచ్చారు.
- రెండు చేతులే ఉన్న వినాయక విగ్రహం ఎక్కువగా కనిపించదు. అలాంటి విగ్రహం ఉండకూడదని భక్తుల విశ్వాసం.
- కొన్ని ప్రాంతాల్లో స్త్రీ రూపంలో ఉన్న గణపతులు కూడా ఉన్నాయి. వాటిని 'వినాయకి', 'గణేశని' అనే పేర్లతో పిలుస్తారు.
- తమిళనాడులోని నాగర్‌కోయిల్ మండలంలో ఉన్న వినాయక విగ్రహం 6 నెలలు తెల్లగా, మరో ఆరు నెలలు నల్లగా ఉంటుంది. ఇదే రాష్ట్రంలో 'తిరుచిరాపల్లి' అనే గ్రామం ఉంది. ఈ గ్రామంలో ఉన్న వినాయక ఆలయం దేశంలోనే అతి ప్రాచీనమైందిగా చెబుతారు.
- ఒక్క జపాన్‌లోనే దాదాపు 250 పైగా వినాయక ఆలయాలున్నాయి.
- ఇండోనేషియా, గ్రీస్ దేశాల కరెన్సీపై వినాయకుడి బొమ్మను ముద్రిస్తారు.
- దాదాపు ఎనిమిది దేశాలు గణపతి పోస్టల్ స్టాంపులను విడుదల చేశాయి.



ఔనా!



ఒక్కో ఏనుగు దంతం దాదాపు 45 కిలోల బరువు ఉంటుంది.


తొండం బరువు ఏకంగా 180 కిలోల వరకు ఉంటుంది.

మీకు తెలుసా?



పంచముఖ గణపతి ఆలయాలు అరుదుగా ఉంటాయి. బెంగుళూరుకు సమీపంలో మైసూరు రోడ్డులో ఉన్న 'మహా మేరు పంచ ముఖి' ఆలయాన్ని అందులో ఒకటిగా చెప్పుకోవచ్చు. దాన్ని 1984లో నిర్మించారు. 30 అడుగుల గణేశుడి విగ్రహాన్నే గోపురంగా మలిచి ఈ ఆలయాన్ని నిర్మించడం విశేషం.

చుక్కలు కలపండి



మట్టి ప్రతిమలనే..

పూజిద్దాం

● కలెక్టర్ ధనంజయరెడ్డి

పాత శ్రీకాకుళం : పర్యావరణ హితానికి మట్టి వినాయకుడినే పూజించాలని కలెక్టర్ కె.ధనంజయరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం



విజయగణపతి ఆలయంలో విగ్రహాలను పంపిణీ చేస్తున్న కలెక్టర్

విజయగణపతి ఆలయం వద్ద మట్టి వినాయక విగ్రహాల పంపిణీని కమిటీ సభ్యులు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. రసాయనాలు కలసిన రంగులు వేసిన వినాయక విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ హితాన్ని కాంక్షించాలని హితవు పలికారు. కాలుష్య నియంత్రణ మండలి సైతం జిల్లాలో వివిధ చోట్ల మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసింది. కలెక్టరేట్‌లో పర్యావరణ ఇంజినీర్ టి.సుదర్శనం.. కలెక్టర్‌కు మట్టి వినాయక విగ్రహాన్ని అందించారు. కార్యక్రమంలో పర్యావరణ సహాయ ఇంజనీర్ ఐ.సూర్యకళ, గణపతి ఆలయ అర్చకులు తెన్నేటి విక్రమ్‌శర్మ, పెంట శ్రీధర్‌శర్మ పాల్గొన్నారు.



విగ్రహాల కోసం బారులు దీరిన ప్రజలు

ప్రజలకు మంత్రి, ఎంపీ శుభాకాంక్షలు

(శ్రీకాకుళం సిటీ)

జిల్లా ప్రజలకు రాష్ట్ర కార్మిక, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాధిపతి, ఆదిపూజ్యుడు వినాయకుని పుట్టినరోజు పర్వదినాన్ని ప్రజలంతా ఆనందంగా ఆస్వాదించాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు విఘ్నాలు తొలగి సకలశుభాలు కలగాలని, ఆయురారోగ్యాలు చేకూరాలని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



వాహనాలను ప్రారంభిస్తున్న కలెక్టర్ ధనంజయరెడ్డి

అధికారులకు నూతన వాహనాలు

జిల్లా ఉన్నతాధికారులకు వాహనాల కొరత తీరింది. కొంతకాలంగా తగిన వాహనాలు లేకపోవడంతో విధి నిర్వహణలో అధికారులు ఇబ్బంది పడేవారు. ఈ నేపథ్యంలో జేసీ-2తో పాటు డీఆర్వో, మూడు రెవెన్యూ డివిజన్ల అధికారులకు నూతన వాహనాలు అందిస్తున్నట్టు కలెక్టర్ కె.ధనంజయరెడ్డి గురువారం తెలిపారు. సుమారు రూ.13లక్షల విలువ ఉన్న స్కార్పియోలనందించారు. ఇక నుంచి అధికారులు ఈ కొత్త వాహనాలను వినియోగిస్తారని చెప్పారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేవీఎన్ చక్రధరబాబు, కలెక్టరేట్‌కు చెందిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

-కలెక్టరేట్



నగరంలో కురుస్తున్న భారీ వర్షం

ఎండా పోయి.. వానా వచ్చే..

నగరంలో విభిన్న వాతావరణ పరిస్థితులు

శ్రీకాకుళంలో గురువారం విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఉదయమంతా వేసవిలా ఎండ మండితే.. సాయంత్రం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై భారీ వర్షం కురిసింది. దీంతో ఉదయం ఉక్కపోతకు గురైన ప్రజలు సాయంత్రం ఉపశమనం పొందారు. సుమారు గంటపాటు ఎడతెరిపిలేని వర్షం కురిసింది. ప్రధాన రహదారులతోపాటు వీధులు సైతం జలమయమయ్యాయి. శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్‌లోనికి భారీగా నీరు చేరడంతో వినాయక చవితికి వచ్చిన ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారంరోజులుగా నిరంతరం కురుస్తున్న వర్షాలకు శ్రీకాకుళంలో పారిశుధ్యం క్షీణించింది. మరోపక్క జలమయమైన రహదారుల్లో నీరు అలాగే నిలిచిపోవడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ సూచిస్తోంది. ఇదిలా ఉంటే పగటి ఉష్ణోగ్రత 34 డిగ్రీలు నమోదవ్వడంతో వినాయకచవితి పూజా సామగ్రి కొనుగోలు చేసేందుకు బయటకు వచ్చిన మహిళలు అల్లాడిపోయారు. తీవ్రమైన ఉక్కపోతతో ఇక్కట్లు పడ్డారు. వర్షాకాలంలో వేసవి పరిస్థితులు ఎదుర్కొన్నారు.

-శ్రీకాకుళం సిటీ

మధ్యాహ్నం ఎండకు గొడుగు నీడలో ...



రాష్ట్రస్థాయి జూడో పోటీలకు 18 మంది ఎంపిక

చల్లవానిపేట (జలుమూరు): చల్లవానిపేట ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన జిల్లాస్థాయి జూడో ఆటల పోటీల్లో 18 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి కి ఎంపికైనట్టు జిల్లా జూడో అసోసియేషన్ సెక్రటరీ పైడి సునీత తెలిపారు. ఈ పోటీల్లో జిల్లాలోని 22 పాఠశాలలకు చెందిన 120 మంది విద్యార్థులు పాల్గొన్నట్టు ఆమె చెప్పారు. ఇందులో చల్లవానిపేట ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమది మంది, ఆమదాలవలస సెయింట్ అన్నాసిస్ స్కూల్‌కు చెందిన ఐదుగురు, కోడూరు ఉన్నతపాఠశాలకు చెందిన ముగ్గురు, మబగాం ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరంతా వచ్చే నెల 1 నుంచి 3 వరకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్నట్టు చెప్పారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఎంపీటీసీ సభ్యురాలు పాగోటి రోహిణి, ప్రధానోపాధ్యాయులు ఎస్.వ్యాసగీత తదితరులు అభినందించారు. ఈ పోటీలను కోడూరు, మబగాం, ఆమదాలవలస పాఠశాలలకు చెందిన పీఈటీలు మెట్ట తిరుపతిరావు, భవాని, కామేషు నిర్వహించారు. జిల్లా జూడో అసోసియేషన్ అధ్యక్షురాలు మెంటాడ స్వరూప పర్యవేక్షించారు.



ఎంపికైన క్రీడాకారులతో పీఈటీలు

'అంబేద్కర్' దూరవిద్యలో
సెమిస్టర్ విధానం

శ్రీకాకుళం సిటీ: అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వచ్చే విద్యా సంవత్సరం నుంచి సెమిస్టర్ విధానానికి శ్రీకారం చుట్టినట్టు అధ్యయన కేంద్రం శ్రీకాకుళం కోఆర్డినేటర్ డాక్టర్ జి.లచ్చన్న తెలిపారు. గురువారం అకడమిక్ కౌన్సెలర్లకు ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్(సీబీసీఎన్) గురించి వివరించేందుకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్టు చెప్పారు.

బోరుభద్రలో జూనియర్ కళాశాలకు వినతి

సంతబొమ్మాళి: మండలంలోని బోరుభద్రలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుచేయాలని ఈ ప్రాంత ప్రజలు విజప్తి చేస్తున్నారు. తీరప్రాంతమైన బోరుభద్రకు ఆనుకొని ఉన్న సుమారు 50 గ్రామాల విద్యార్థులకు బోరుభద్రలో కళాశాల ఏర్పాటైతే ఎంతో అనువుగా ఉంటుందని వారు అంటున్నారు. బోరుభద్ర, కొల్లిపాడు, పాతమేఘవరం, జగన్నాథపురం, వడ్డివాడ, గోవిందపురం ఉన్నత పాఠశాలలకు చెందిన సుమారు 500 మంది విద్యార్థులు ఏటా పదో తరగతి పరీక్షలు రాస్తున్నారు. ఈ ప్రాంతంలో కళాశాల లేకపోవడంతో నరసన్నపేట, కోటబొమ్మాళి, టెక్కలి వెళ్లి చదువుకోవాల్సి వస్తోంది. నౌపడలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉన్నప్పటికీ ఈ ప్రాంత విద్యార్థులు ఒక్కరు కూడా ఆ కళాశాలలో చదివే పరిస్థితి లేదు.

మొక్కల పెంపకం సామాజిక బాధ్యత



కస్తూర్బా పాఠశాలలో మొక్కలు నాటుతున్న దృశ్యం

సంతబొమ్మాళి: మొక్కలను పెంచడం సామాజిక బాధ్యతని మండల విద్యాశాఖాధికారి జె.చిన్నవాడు అన్నారు. గురువారం ఆయన స్థానిక కేజీబీవీలో మొక్కలు నాటి మాట్లాడారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటితే పర్యావరణాన్ని కాపాడవచ్చన్నారు. చెట్లు నరికేయడంతో పర్యావరణం దెబ్బతిని వాతావరణంలో మార్పులు సంభవిస్తున్నాయని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని, ప్రభుత్వం చేస్తున్న ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ బాధ్యత తీసుకోవాలి



మదనాపురం కేజీబీవీ ఆవరణలో మొక్కలు నాటుతున్న దృశ్యం

మదనాపురం(నందిగాం): మొక్కల సంరక్షణ బాధ్యతను విద్యార్థినులు తీసుకోవాలని రాజీవ్ విద్యామిషన్ సహాయ సంచాలకుడు టి.గోవిందరావు అన్నారు. గురువారం ఆయన కల్లాడ పంచాయతీ పరిధి మదనాపురంలోని కేజీబీవీలో మొక్కలు నాటారు. స్థానిక ప్రత్యేకాధికారి ఎస్.రమ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మొక్కలు సర్వప్రాణికోటికి ప్రాణవాయువును అందిస్తాయని, దీన్ని గుర్తెరిగి విద్యార్థులు మొక్కలను పెంచాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతో దోహదపడతాయని, ఈ విషయమై గ్రామస్థాయిలో ప్రజల్లో అవగాహన పెంపొందించి ప్రతి ఇంట ఒక్కొక్క మొక్క చొప్పున పెంచేటట్లు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వీఎం సైట్ ఇంజినీర్ కె.గణేష్, సర్పంచ్ ఎన్.తిరుపతిరావు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

'మిలియన్ మార్చ్ విజయవంతం చేయండి'

కోటబొమ్మాళి: వచ్చే నెల 1న విజయవాడలో నిర్వహించనున్న మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని ఉద్యోగ సంఘాల నాయకులు కోరారు. గురువారం మండల కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో అధ్యక్షతన మిలియన్ మార్చ్ పోస్టర్‌ను విడుదల చేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద మరికొన్ని సంఘాలు ఈ పోస్టర్‌ను విడుదల చేశాయి. విజయవాడ రాలేని వారు మండలంలోనే సామూహిక సెలవు పెట్టి నిరసన తెలియజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో టి.నారాయణరావు, సీపీఎస్ గౌరవాధ్యక్షుడు దుంపల చిన్నారావు, అధ్యక్షుడు జి.నారాయణరావు, కార్యదర్శి టి.చంద్రమోహన్, తహసీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ సోనీకిరణ్, సీఎస్‌డీటీ రాజు, ఆర్‌ఐ డి.ప్రకాశరావు, రమేష్‌పట్నాయక్, ఎం.గోవిందరావు, కె.రాజేష్, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ విడుదల చేస్తున్న ఉద్యోగ సంఘాల ప్రతినిధులు

మట్టి వినాయకుడినే పూజిద్దాం



టెక్కలి: మట్టి ప్రతిమలతో నర్సింగపల్లి విద్యార్థులు

లింగాలవలస(టెక్కలి): మట్టి వినాయకుడినే పూజించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడదామని విద్యార్థులు నినదించారు. టెక్కలి మండలం లింగాలవలస, నర్సింగపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులు గురువారం మట్టి వినాయక విగ్రహాలను తయారుచేసి గ్రామాల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమాల్లో నర్సింగపల్లి ప్రధానోపాధ్యాయుడు బి.నారాయణమూర్తి, ఉపాధ్యాయులు దుంపా శ్రీనివాస్, ప్రమీల, రాజ, చిన్నవాడు, హేమసుందర్, లింగాలవలస ప్రధానోపాధ్యాయిని ఎం.అనూరాధ, ఉపాధ్యాయులు సింహాచలం, భాస్కరరావు, సూర్యప్రకాష్, దుర్గారావు, శివకుమార్, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



కోటబొమ్మాళిలో మట్టి విగ్రహాలతో ర్యాలీ

విద్యార్థుల ర్యాలీ

కోటబొమ్మాళి: స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం మట్టి వినాయక విగ్రహాలతో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మట్టి విగ్రహాలనే పూజించి, పర్యావరణాన్ని పరిరక్షిద్దాం, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ బొమ్మలను నిర్మూలిద్దామని నినాదాలు చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ద్వారా బొమ్మలు నిమజ్జనం చేసిన తరువాత చెరువుల్లో నీరు కలుషితమై చెడు ప్రభావాలకు దారితీస్తుందని, ప్రజలు ఇటువంటి బొమ్మలను వినియోగించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



సంతబొమ్మాళి: మట్టి విగ్రహాలతో విద్యార్థులు

పర్యావరణ పరిరక్షణకు దోహదం

డీజీపురం(సంతబొమ్మాళి): మట్టి వినాయకులతో పర్యావరణాన్ని కాపాడవచ్చని డీజీపురం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం డి.మల్లేశ్వరరావు అన్నారు. గురువారం ఆ పాఠశాల విద్యార్థులతో మట్టి విగ్రహాలు తయారు చేయించారు. మార్కెట్‌లో లభించే విగ్రహాల్లో రసాయనాలు ఉండడం వలన పర్యావరణంలో అనేక మార్పులు సంభవించి జీవన వైవిధ్యం దెబ్బతింటుందన్నారు. ప్రతి విద్యార్థి తమ ఇళ్లల్లో మట్టి ప్రతిమలతో వినాయక పూజ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఉన్నతి' కార్డుతో వ్యాపారాభివృద్ధికి భరోసా

● **ఎస్‌బీఐ నోడల్ అధికారి మణిభూషన్**

కోటబొమ్మాళి: ఎస్‌బీఐ కొత్తగా ప్రవేశపెట్టిన క్రెడిట్, ఉన్నతి కార్డులతో వ్యాపారాభివృద్ధికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని బ్యాంకు నోడల్ అధికారి ఎస్.మణిభూషన్ అన్నారు. గురువారం ఆయన స్టేట్ బ్యాంకు ఆవరణలో మిల్లర్స్, వ్యాపారవేత్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ క్రెడిట్, ఉన్నతి కార్డులతో ఎటువంటి సర్వీస్‌చార్జి లేకుండా 80 శాతం అప్పు ఇవ్వనున్నట్లు తెలిపారు. వ్యాపార సంస్థలు, పెట్రోల్ బంకులు, ఇతర సంస్థల్లో ఈ కార్డులను వినియోగించుకోవచ్చన్నారు. అయితే దీన్ని ఏటీఎంలో ఉపయోగిస్తే వడ్డీ పెరిగే అవకాశముందని చెప్పారు. నేడు విద్యా సంస్థల్లో కూడా క్రెడిట్ కార్డుల ద్వారానే లావాదేవీలు జరుగుతున్నాయని, ఇది స్టేట్‌బ్యాంకు ఖాతాదారులకు సువర్ణావకాశమన్నారు. డిజిటల్ ఇండియాలో భాగంగానే తమ సంస్థ ఖాతాదారులకు అనేక రాయితీలతో ఇటువంటి కార్డులను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లాడి వెంకటేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు తాళాసు కృష్ణారావు మాట్లాడుతూ మండలంలో జీడి పరిశ్రమలు నెలకొల్పేందుకు పలువురు ముందుకు వస్తున్నారని, అటువంటి



మాట్లాడుతున్న ఎస్‌బీఐ నోడల్ ఆఫీసర్ మణిభూషన్

వారికి బ్యాంకులు ప్రోత్సాహం అందించాలని కోరారు. అత్యవసర పరిస్థితిలో లక్షలాది రూపాయల లావాదేవీలు చేసేవారికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు. సీసీ ఖాతాలకు వడ్డీ చెల్లిస్తున్నా మళ్లీ పీనల్ ఇంట్రస్ట్ పడుతుండడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ టి.జానకిరాం, ఎఫ్‌వో డి.విజయ్‌కుమార్, వ్యాపారవేత్తలు పి.శివప్రసాదరావు, టి.వెంకట్రావు, ఎస్.గణపతిరావు, పి.రాములు, బి.వెంకటరమణారావు, ఎస్.లక్ష్మణరావు, టి.కుమారస్వామి పాల్గొన్నారు.

'టెక్కలి ఉప కారాగార నిర్మాణానికి కృషి'

పాతపట్నం: టెక్కలిలో ఉప కారాగార నిర్మాణానికి కృషి చేస్తున్నామని జిల్లా కారాగార అధికారి వి.కూర్మారావు చెప్పారు. గురువారం స్థానిక ఉప కారాగార సందర్శనకు వచ్చిన ఆయన విలేఖర్లతో మాట్లాడారు. టెక్కలిలో ఉప కారాగార నిర్మాణానికి ఇప్పటికే స్థలం కేటాయించారని, అయితే అధికారులు వెనకడుగు వేయడంతో పనులు చేపట్టడంలో జాప్యం జరుగుతోందన్నారు. క్వారీలకు దగ్గర స్థలం కేటాయిస్తామని రెవెన్యూ అధికారులు అంటున్నారని, అయితే తాము దాన్ని వద్దంటున్నామని చెప్పారు. గతంలో రెండు ఎకరాల స్థలం ఇస్తామన్న ప్రాంతంలో ఎకరంన్నర ఇచ్చిని సరిపోతుందని తాము ప్రతిపాదించామన్నారు. ఇది సాధ్యపడకపోతే సోంపేటలో నిర్మాణాన్ని చేపట్టే ఆలోచన చేస్తామన్నారు. పాతపట్నం ఉప కారాగారంలో నిర్వాసితులతో కలిపి 38 మంది ఉన్నారని, వారందరికీ అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అనంతరం ఉప కారాగారాన్ని పరిశీలించి భోజనం, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు. ఆయన వెంట ఉప కారాగార సూపరిటెండెంట్ ఆర్.చిన్నారావు ఉన్నారు.



మాట్లాడుతున్న కూర్మారావు

'ఉత్సవాల పేరుతో కాలుష్యం తగదు'



మాట్లాడుతున్న పరమేశ్వరరావు

టెక్కలి: వినాయక చవితి ఉత్సవాలు గ్రామాల్లో ఐక్యతకు బదులు అనైక్యతను పెంచిపోషిస్తున్నాయని, వీధికో వినాయక మండపం ఏర్పాటుచేస్తూ చందాలు వసూలు చేస్తున్నారని, కొన్నిచోట్ల అశ్లీల నృత్యాలు ఏర్పాటు చేస్తూ సాంస్కృతిక కాలుష్యానికి తెరలేపుతున్నారని సాహితీ ఉపాధ్యాయ శిక్షణా కళాశాల కరస్పాండెంట్ పేడాడ పరమేశ్వరరావు అన్నారు. గురువారం కళాశాలలో జరిగిన చర్చావేదికలో ఆయన మాట్లాడుతూ భక్తితో సాగాల్సిన ఈ ఉత్సవాలు శాంతిభద్రతలకు సమస్యలుగా మారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

కొన్ని చోట్ల ఈ ఉత్సవాలు పెడధోరణి పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ దీర్ఘాసి వెంకట్రావు, డొప్ప వెంకట్రావు, పి.అజాద్, రామారావు, మనోజ్‌కుమార్, సూర్యనారాయణ, నర్తు కృష్ణారావు, రోహిణీకుమారి, శ్రావణి, ప్రియాంక, నవ్య తదితరులు పాల్గొన్నారు.

టెక్కలిలో సినిమాలు

సుదర్శన్	: వివేకం
భవాని	: జయ జానకి నాయక

కోటబొమ్మాళిలో..

శివకృష్ణ	: జయ జానకి నాయక
అనుపమ	: వివేకం

బీమాతో ఖాతాదారులకు భరోసా

రేగిడి: బీమాతో ఖాతాదారులకు భరోసా లభిస్తుందని లీడ్‌బ్యాంకు మేనేజర్ పి.కృష్ణమూర్తి అన్నారు. ఉంగరాడకు చెందిన డి.దుర్గారావు చీపురపల్లి రోడ్డుప్రమాదంలో మృతిచెందడంతో ఆయన కుటుంబానికి గురువారం ఉంగరాడమెట్ట ఏపీజీవీ బ్యాంకులో రూ. 2 లక్షల బీమా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మేనేజర్ ఒమ్మి చంద్రశేఖరరావు, సర్పంచ్ పొట్నూరు విజయరత్నం, వెలుగు ఏపీఎం బి.గోవిందరావు, వీవోఏ ఏఈ సత్యనారాయణలు ఉన్నారు.


బీమా చెక్కు అందజేస్తున్న దృశ్యం

సమాచారమ్

● నేటి నుంచి సంచ నివారణ టీకాలు

రాజాంఅర్బన్: గ్రామాల్లో పశువులకు శుక్రవారం నుంచి సంచ నివారణ టీకాలను వేయనున్నట్లు రాజాం ప్రాంతీయ పశువైద్యకేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ మన్మథరావు, పొగిరి, బొద్దాం పశువైద్యాధికారులు బస్వా శ్రీనివాసరావు, యు.సుమన్ తెలిపారు. మూడు నెలలు దాటిన పశువులు 16 వేల వరకు ఉన్నాయని వాటిన్నింటికి టీకాలు వేస్తామన్నారు.

● 27న దంత వైద్యశిబిరం

విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో ఈనెల 27న ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పలిశెట్టి మహేశ్వరరావు, బీవీ సూర్యనారాయణ తెలిపారు. రాజాం, పరిసర ప్రాంత రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, కుటుంబ సభ్యులకు నిపుణులైన దంత వైద్యులు పరీక్షలు చేస్తారన్నారు. తప్పనిసరిగా ఈహెచ్‌ఎస్ హెల్త్ కార్డులను తీసుకురావాలని సూచించారు. వివరాలకు 9390993332 నెంబరులో సంప్రదించాలన్నారు.

● 28లోగా దరఖాస్తులు

స్థానిక ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశాలకు ఈనెల 28 లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కె.నర్సింహులు తెలిపారు. మూడో విడత ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. కోపా(కంప్యూటర్) కోర్సులో 26 మందికి, పిట్టర్‌లో 1, డ్రాఫ్ట్‌మేన్ సివిల్‌లో ఇద్దరికి ప్రవేశాలుంటాయన్నారు.

● 26 న్యాయ అవగాహన సదస్సు

రాజాంరూరల్: స్థానిక కోర్టు ఆవరణలో ఈనెల 26న మధ్యాహ్నం 3 గంటలు న్యాయ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి బి.శోభాకుమారి తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులకు చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 28న జీఎంఆర్ఐటీలో సాయంత్రం 5 గంటలకు మహిళా సాధికారతలో భాగంగా ర్యాగింగ్‌పై సదస్సు నిర్వహిస్తున్నామన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి

రాజాంరూరల్: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యం సిద్ధిస్తుందని పొగిరి వైద్యాధికారి విద్యాసాగర్ అన్నారు. పట్టణంలోని మేదరవీధి చిన్నచెరువు గట్టుపై డెంగ్యూ లక్షణాలతో ఆర్.మానస బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఆయన సిబ్బందితో కలిసి శుక్రవారం అక్కడికి వెళ్లి పూర్తి సమాచారం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటిస్తూ ఇంటి ముందు చెత్త, మురుగునీరు లేకుండా చూసుకోవాలని కోరారు. వీధుల్లో శుభ్రం చేయించి కాలువల్లో యాంటిలార్వా చేయించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది సుందరేష్, పాడే, ఆచారి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ పునరుద్ధరణ చర్యలపై హర్షం

రాజాంరూరల్: పారా మెడికల్ ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ కార్యక్రమం పునరు ద్ధరణ కు సీఎం చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటామని ప్రకటించడం హర్షణీయమని జిల్లా తెలుగునాడు పారా మెడికల్ సంఘం అధ్యక్షుడు బీఎస్ నాయుడు అన్నారు. గురువారం స్థానిక సురక్షా ఆసుపత్రి ఆవరణలో జిల్లా కమిటీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. తెలుగునాడు పారామెడికల్ కమిటీ కృషి మేరకు సీఎం ఈ ప్రకటన చేశారన్నారు. ఈ సందర్భంగా సీఎం, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీఎల్ వెంకటరావులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు పి. సూర్యనారాయణ, యు.చక్రవర్తి, రమణబాబు తదితరులు పాల్గొన్నారు.


హర్షం వ్యక్తం చేస్తున్న నాయకులు

విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు పంపిణీ

గడిముడిదాం(రాజాంఅర్బన్): గడిముడిదాం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామస్థుడు జి.రామానాయుడు గురువారం స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. తనతండ్రి, ఉపసర్పంచ్ తిరుపతిరావునాయుడు ఇటీవల మృతిచెందగా అతని జ్ఞాపకార్థం టెక్కలి ఐతమ్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న రామానాయుడు 145 మంది విద్యార్థులకు అవసరమైన ప్లేట్లను హెచ్ఎం ఎం.సత్యంనాయుడుకు అందజేశారు.


హెచ్ఎంకు ప్లేట్లు అందిస్తున్న దృశ్యం

మొక్కలతోనే కాలుష్య నివారణ సాధ్యం



రాజాం కస్తూర్బా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎంపీడీవో, విద్యార్థినులు


వంగర: మొక్క నాటుతున్న జడ్పీటీసీ సభ్యుడు

గురవాం(రాజాంరూరల్): కాలుష్య నివారణకు మొక్కలు దోహదం చేస్తాయని ఎంపీడీవో బి.వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం కస్తూర్బా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థిని మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలన్నారు. పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం వనం-మనంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల ఆవరణల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతోందని, దీనిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. పాఠశాల ఆవరణ చుట్టూ మొక్కలు నాటి ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రత్యేకాధికారి పి.శారదకు సూచించారు.

మొక్కలతోనే మానవుని మనుగడ

వంగర: మొక్కలు నాటడంతోనే మానవుని మనుగడ సాధ్యమని జడ్పీటీసీ సభ్యుడు బొత్స వాసుదేవరావునాయుడు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో వనం-మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలునాటారు. ముందుగా పాఠశాల ప్రాంగణంలో 300 మొక్కలు నాటించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రోహిణి, టీడీపీ నాయకులు త్రినాథ, రమేష్ పాల్గొన్నారు.

దత్తత తీసుకోండి

వీరఘట్టం: విద్యార్థినిలు తాము నాటిన మొక్కలను దత్తత తీసుకొని వాటిని సంరక్షించాలని కేజీబీవీ ప్రత్యేకాధికారి ఎస్. రమ్య అన్నారు. గురువారం వనం-మనం కార్యక్రమం నిర్వహించారు. పండ్ల మొక్కలతో ఫలసాయం కూడా లభిస్తుందన్నారు. సర్పంచ్ గేదెల హైమావతి పాల్గొన్నారు.


వీరఘట్టం: మొక్కలు నాటుతున్న విద్యార్థినులు

గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు

రాజాంరూరల్: గుర్తింపు లేని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని పాలకొండ డిప్యూటీ డీఈవో ఐ.వెంకటరావు హెచ్చరించారు. శుక్రవారం డోలపేట రవీంద్రభారతి పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. రవీంద్రభారతి పాఠశాలకు 9, 10 తరగతులకు అనుమతులు లేకున్నా తరగతులు నిర్వహిస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు చెప్పారు. ఈ విషయమై విచారించగా తరగతుల నిర్వహణ వాస్తవమని తేలిందని, తక్షణం అనుమతి కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని నిర్వాహకులను సూచించామన్నారు. ఇప్పటికే అనుమతి నిమిత్తం దరఖాస్తు చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారన్నారు. ఈ విషయంపై నిర్వాహకులకు నోటీసులు కూడా జారీచేయడం జరిగిందన్నారు. డివిజన్‌లో అనుమతులు లేని పాఠశాలలను గుర్తించి వారందరికి నోటీసులు జారీ చేశామన్నారు. అనుమతుల మంజూరుకోసం దరఖాస్తు చేసుకుంటే ఉన్నతాధికారులకు సిఫారసు చేస్తామని పేర్కొన్నారు.


రికార్డులు తనిఖీచేస్తున్న డిప్యూటీ డీఈవో

రోగులకు విశేష సేవలందించిన సుగుణాకరరావు

పెద్ద లింగాలవలస (రేగిడి): వైద్యవృత్తిలో రాణించి రోగులకు విశేష సేవలు అందించిన వ్యక్తి సుగుణాకరరావు అని మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ అన్నారు. గురువారం పెద్దలింగాలవలసలో సుగుణాకరరావు సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. విశాఖ కేజీహెచ్, శ్రీకాకుళం వైద్యులు దానేటి శ్రీధర్, చింతాడ ప్రసాద్, కె.సోమేశ్వరరావు మాట్లాడుతూ సుగుణాకరరావు అందరితో కలసి మెలసి ఉంటూ ఇలా అర్థంతరంగా తనువు చాలించడం బాధాకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ ఉపాధ్యక్షుడు దూబ ధర్మారావు, కోడి వెంకటప్పలనాయుడు, అడప చిరంజీవినాయుడు, దాసు అప్పలనాయుడు, రావు శ్రీనివాసరావు, రామకృష్ణారావు, గార జనార్దనరావు, మావూరి శ్రీనివాసరావు, తవిటిరాజు, కడగల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి పరామర్శ

రాజాంఅర్బన్: రేగిడి మండలంలో మడ్డువలస కాలువలో ప్రమాదవశాత్తు పడి మృతిచెందిన దుప్పాడ రోహిత్‌నాయుడు తండ్రి రాజశేఖర్‌నాయుడు కుటుంబాన్ని గురువారం మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ పరామర్శించారు. కుమారుడి మృతితో తీవ్ర విచారంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయనతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.


సుగుణాకరరావు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న మురళీమోహన్ తదితరులు

సోదర భావంతో మెలగండి

రాజాంరూరల్: విద్యార్థులు సోదర భావంతో మెలిగి ఉన్నత స్థానాలు అలంకరించాలని జీఎన్ఆర్ కళాశాల కరస్పాండెంట్ పొగిరి రోజారమణి అన్నారు. గురువారం కళాశాల ఆవరణలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లలను చదువు నిమిత్తం పంపుతారని, వారి ఆశయాల మేరకు చదివి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు పి.భూషణనాయుడు, విజయకుమార్, ప్రిన్సిపాల్ వెంకటరమణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రమ్‌సీడర్‌తో ప్రయోజనాలు

వంగర: డ్రమ్‌సీడర్ పద్ధతిలో సాగు చేస్తే అధిక ప్రయోజనాలు పొందవచ్చని వ్యవసాయాధికారి బి.బాబ్జి అన్నారు. గురువారం రాజులగుమడలో డ్రమ్‌సీడర్ ద్వారా సింహాచలం వ్యవసాయ కమతంలో విత్తనాలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ విధానంలో కూలీల కొరత అధిగమించడంతో పాటు, కలుపుతీత, ఎరువులు వేసేందుకు సులువుగా ఉంటుందన్నారు. ఆయన వెంట వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

కళాశాలలో స్వచ్ఛభారత్

వీరఘట్టం: పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో విద్యార్థులు, అధ్యాపకులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ జనార్దన్ నాయుడు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు బాధ్యత వహించాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సీహెచ్ రామమూర్తి, అధ్యాపకులు పి.స్వామినాయుడు, ఎల్.శివ, బీవీరమణ, రమేష్, మల్లేశ్వరరావు, ఆనంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉపనిషన్మందిరంలో ఆధ్యాత్మిక ప్రవచనాలు

పాతశ్రీకాకుళం : ఉపనిషన్మందిరంలో 64వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం నుంచి సెప్టెంబరు 4 వరకూ గణపతి ఆధ్యాత్మిక ప్రవచనాలు ఉంటాయని అధ్యక్షులు గుమ్మా నగేష్, కార్యదర్శి వి.కామేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. 25న భాస్కరపట్ల శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో శమంతకోపాఖ్యానం, 26న ధర్మవాథ్యోపాఖ్యానం, 27న మహాభారత పరమార్థం, 28న హర విలాసం, 29న విజయవిలాసం, 30న వైజయంతి విలాసం, 31న రసార్థవం రామాభ్యుదయం, సెప్టెంబర్ 1న నన్నెచోడుని కవితావిలాసం, 2న వామనజయంతి, 3న గణపతితత్వం, 4న అన్నమయ్య నీతిబోధన తదితర ప్రవచనాలు ఉంటాయని పేర్కొన్నారు.



ఆంధ్రజ్యోతి ఫోకస్

పుణ్యపు వీధిలో ఇళ్లలోకి వరద నీరు

కొద్దిపాటి వర్షానికే..

సిక్కోలు సొగసు

● ముంచెత్తుతున్న వరద నీరు

● కాలువలు లేకపోవడమే కారణం



దారుణంగా క్షీణించిన పారిశుధ్యం



ఇలిసిపురంలో ప్రయాణికుల అగచాట్లు



రోజుల తరబడి వరద నీటిలోనే విద్యుత్ స్తంభాలు

(పాత శ్రీకాకుళం)

నగరంలో ప్రణాళిక లేని పారిశుధ్య వ్యవస్థతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొద్దిపాటి వర్షాలకే పారిశుధ్యం క్షీణిస్తుండగా...కాలువల మదుములు వద్ద నీరు నిలిచిపోతోంది. రోడ్లపై వరద నీరు పారుతోంది. అసలే పారిశుధ్యం దారుణంగా ఉంటుందన్న అపవాదు నగరంపై ఉంది. కానీ దీనిని అధిగమించే ప్రయత్నం చేయడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారికి ఆర్టీసీ కాంప్లెక్స్‌లో చుక్కలు కనిపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతం కావడంతో చిరుజల్లులకే నగరంలోని వరద నీరు కాంప్లెక్స్ ప్రాంగణానికి చేరుతుంది. ప్రయాణికులు కాంప్లెక్స్ నుంచి బయటకు రావడానికి పాడరాని పాట్లు పడుతుంటారు. అప్పుడే ప్రజలకు తెలిసిపోతుంది నగర సొగసు. నగరంలోని బలగ, ఇలిసిపురం, పుణ్యపువీధి, పీఎన్‌కాలనీ, సూర్యమహల్ జంక్షన్, పసగాడ మిల్లు జంక్షన్, కృష్ణాపార్క్, రామలక్ష్మణ్ కూడలి ఇలా అన్ని ప్రాంతాల్లో కాలువలు దయనీయస్థితిలో మారాయి. మున్సిపాల్టీగా ఉన్నప్పుడు అప్పటి జనావసరాలకు అనుగుణంగా నిర్మించిన కాలువలు ఏపాటిటీ సరిపోవడం లేదు. అప్పట్లో నిర్మించిన సమయంలో నాణ్యతకు తిలోదకాలివ్వడం... తూములు చిన్నవిగా ఏర్పాటుచేయడంతో కాలువల్లో చెత్త మదుముల వద్ద పేరుకుపోతోంది. దీంతో రోజుల తరబడి కాలువల్లో మురుగు నీరు నిలిచిపోవడం...కొద్దిపాటి వర్షాలకే వరదనీరు చేరి పొంగి ప్రవహిస్తుండడంతో నగరవాసుల ఇబ్బందులు అన్నీఇన్నీకావు. శివారు ప్రాంతాల్లో అయితే పరిస్థితి దారుణం. కాలువలు లేకపోవడంతో రహదారులపైనే వాడుక నీరు, వర్షాకాలంలో వరద నీరు నిలిచిపోతోంది. నగరపాలక సంస్థ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమవుతున్నారని నగరవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



మట్టి విగ్రహాలను అందిస్తున్న కమిషనర్ శోభ

మట్టి విగ్రహాలతో పండుగకు పవిత్రత

శ్రీకాకుళం సిటీ: మట్టి విగ్రహాల ఏర్పాటుతో పండుగకు పవిత్రతతో పాటు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ పీఏ శోభ పేర్కొన్నారు. జీటీరోడ్డులోని హ్యాపీ షాపింగ్‌మాల్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం కమిషనర్ మట్టివిగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. వస్త్రవ్యాపారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోణార్క్ శ్రీను, బరాటం చంద్ర, లక్ష్మణరావు, అభిరామ్, రమేష్ పాల్గొన్నారు.

● కాలుష్య నియంత్రణ మండలి, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో...

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ సంస్థ, జిల్లా రెడ్‌క్రాస్ సంయుక్తంగా కాలుష్యరహిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద, పాతబస్టాండ్ వద్ద, అగ్నిమాపకకేంద్రం వద్ద వీటని రెడ్‌క్రాస్ ఛైర్మన్ పి.జగన్మోహనరావు అందజేశారు. కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజనీర్ టి.సుదర్శనరావు, ఏఈఈ సూర్యకళ, రాజేంద్ర, పి.చైతన్యకుమార్, జగన్నాథరావు, భగవాన్ పాల్గొన్నారు.



విగ్రహాలను అందిస్తున్న జగన్మోహనరావు

● స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో...

పాతశ్రీకాకుళం : నగరంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం చురుగ్గా చేపట్టారు. స్వచ్ఛంద సంస్థలు, ఆలయ కమిటీల ఆధ్వర్యంలో గురువారం మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ప్రజల్లో కూడా చైతన్యం పెరగడంతో వారి నుంచి అనూహ్య స్పందన లభించింది. విగ్రహాల కోసం క్యూలో బారులుదీరడం కనిపించింది. సంతోషిమాత కోవెల వద్ద మోదుకూరి కిరణ్‌శర్మ, బలగ రాఘవేంద్రస్వామి ఆలయంలో వ్యవస్థాపకులు బరాటం కామేశ్వరరావు, ధర్మశాస్త్ర ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు నందికేశ్వరరావు, మిమిక్రీ శ్రీనివాస్, కల్యాణ వేంకటేశ్వరాలయంలో కమిటీ కార్యదర్శి బెహర నాగేశ్వరరావు , మహాలక్ష్మీనగర్ కాలనీలోని కాత్యాయని అమ్మవారి ఆలయంలో ప్రదీప్‌శర్మ, శివబాలాజీ ఆలయంలో సంతోష్‌శర్మ, బలగ అయ్యప్ప ఆలయంలో దేవరకొండ శర్మ, పీఎన్‌కాలనీలో ఉన్న వరసిద్ధి వినాయక ఆలయ వ్యవస్థాపకులు పి.జగన్మోహనరావు ఆధ్వర్యంలో మట్టి వినాయకుల్ని పంపిణీ చేశారు. డేఅండ్‌నైట్ కూడలి వద్ద మొబైల్ షోరూం వద్ద స్నేహహస్తం ఆధ్వర్యంలో చౌదరి సతీష్ మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. జీటీరోడ్డులో ఉన్న రామమందిరంలో సమీపంలో ఉన్న చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విగ్రహాలను పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ సంస్థ అధ్యక్షులు పి.జగన్మోహనరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



విగ్రహాల పంపిణీలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

రామసేన ఆధ్వర్యంలో...

శ్రీకాకుళం సిటీ: ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు సూచనలు మేరకు శ్రీకాకుళం రామసేన ఆధ్వర్యంలో నగరంలోని అంబేద్కర్ కూడలి వద్ద మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ చేతులమీదుగా వాటిని అందించారు. కార్యక్రమంలో రామసేన అధ్యక్షుడు మెండ దాసునాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.



విగ్రహాలు అందిస్తున్న దృశ్యం

పదోన్నతులు కల్పించి న్యాయం చేయండి

శ్రీకాకుళం సిటీ:ఏళ్లతరబడి పదోన్నతులు దక్కని ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఏపీటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ అచ్యుతరావు, కె.భానుమూర్తి కోరారు. డీఈవో ఆబోతుల ప్రభాకరరావును గురువారం కలిసి వినతిపత్రం అందించారు. ఆగస్టు నెలాఖరు పదవీవిరమణ పొందుతున్న చాలామందికి ఒక్కసారిగా కూడా ప్రమోషన్ లభించలేదన్నారు. ఈ నెల 29లోగా పదోన్నతులు కల్పించాలని...లేకుంటే ఏపీటీఎఫ్ ఆందోళనకు సిద్ధమవుతుందన్నారు. ఈ విషయంలో త్వరితగతిన ప్రభుత్వం స్పందించాలని వారు విజ్ఞప్తి చేశారు.డీఈవోను కలిసిన వారిలో నవీన్‌కుమార్, శ్రీనివాస్, పోలాకి జానకిరామయ్య, ఎ.చిరంజీవి, జి.రేణుకాచౌదరి, ఆర్.గోవిందరావు, జగదీశ్వరరావు తదితరులు ఉన్నారు.

చేనేతకు అన్నివిధాలా ప్రోత్సాహం

శ్రీకాకుళం సిటీ: చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలని ప్రభుత్వ డిగ్రీ పురుషుల కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.బాబూరావు పిలుపునిచ్చారు. కోఆప్టెక్స్ వస్త్రాలయంలో వినాయచవితి, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రవేశపెట్టిన డిస్కౌంట్ సేల్ సంబరాలను గురువారం బాబూరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ సంస్థగా ఆప్టెక్స్ మంచి నాణ్యమైన వస్త్రాలను మార్కెట్‌లోకి ప్రవేశపెడుతుందన్నారు. ప్రతి వస్త్రంపై చేనేతకారుల వివరాలు పెట్టడం వల్ల వారికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. వినాయకచవితి, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 30 శాతం రిబేట్‌తో డిస్కౌంట్ సేల్ ప్రారంభించడం అభినందనీయమన్నారు. ప్రజలకు చేనేత వస్త్రాలు మరింత చేరువ కావడానికి ఇది తోడ్పడుతుందని చెప్పారు. చేనేత వస్త్రాలు మన సాంప్రదాయమని ఆయన చెప్పారు. వచ్చే నెల 14వ తేదీ వరకూ రిబేట్ ఆఫర్ ఉంటుందని దీనిని నగర వాసులు వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఆరువాయిదాలలో చెల్లించే పద్ధతిన వస్త్రాలు విక్రయిస్తున్నారని... ఉద్యోగులకు ఇది సదవకాశమని చెప్పారు కార్యక్రమంలో డీపీఆర్ఓ ఎల్.రమేష్, కో-ఆప్టెక్స్ ప్రాంతీయ మేనేజర్ కె.అరుళ్‌రాజన్, షోరూమ్ మేనేజర్ కె.ధనపాల్, విశ్రాంత మేనేజర్లు జి.బాబూరావు, పి.మేనకేశ్వరరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతిప్రజ్వలన చేస్తున్న దృశ్యం

మైక్‌సెట్లకు అనుమతి తప్పనిసరి

సంతబొమ్మాళి: గ్రామాల్లో వినాయక ఉత్సవాల్లో మైక్‌సెట్ ఏర్పాటుకు అనుమతి తప్పనిసరని సంతబొమ్మాళి ఎస్ఐ వై.కృష్ణ అన్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో ఏర్పాటు చేసే మండపం వద్ద మైక్‌సెట్ పెడితే తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకే మైక్ సెట్లు ఉపయోగించాలని స్పష్టం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా రికార్డ్‌డ్యాన్స్‌లు, అసాంఘిక నాటకాలు ఏర్పాటు చేయకూడదన్నారు. గ్రామాల్లో ఉత్సవాలు నిర్వహిస్తున్న వారు తప్పనిసరిగా సంతబొమ్మాళి పోలీస్‌స్టేషన్‌కు వచ్చి అనుమతి తీసుకోవాలని ఆయన కోరారు.

సిద్ధమైన వినాయక మండపాలు



టెక్కలిలో సిద్ధమవుతున్న వినాయక మండపం



రద్దీగా ఉన్న టెక్కలి పాతబస్టాండ్ మార్కెట్



నందిగాంలో సిద్ధమైన వినాయక మండపం

టెక్కలి: వినాయక చవితికి వాడవాడలా మండపాలు ఏర్పాటయ్యాయి. వర్షాలను కూడా లెక్కచేయకుండా భారీ సెట్టింగులను ఏర్పాటు చేస్తున్నారు. ఓవైపు వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ప్రాంత యువత వినాయక విగ్రహాలను ముందే తీసుకుపోతున్నారు. ఇప్పటికే మండపాలను అలంకరించేందుకు డెకరేషన్ సామగ్రి అమ్మకాలు జోరందుకున్నాయి. మండపాలతో పాటు వీధుల్లో విద్యుత్ అలంకరణలు ఏర్పాటుచేస్తున్నారు. గల్లీగల్లీల్లో కూడా వినాయక విగ్రహాలు పెట్టేందుకు యువత ఉత్సాహం చూపుతున్న వేళ మరింత సందడి నెలకొంది. మిఠాయి దుకాణాల్లో గణపతి లడ్డూలను సిద్ధం చేస్తున్నారు. మొత్తం మీద వినాయక చవితి సందడి మొదలైంది.

టెక్కలి మార్కెట్‌లో చవితి సందడి

మార్కెట్‌లో చవితి సందడి నెలకొంది. గురువారం ఉదయం నుంచే టెక్కలి-తెంబూరు రోడ్డు జంక్షన్, ఇందిరాగాంధీ కూడలి, చిన్నబజారు, జడ్పీ రోడ్డు, అంబేద్కర్ జంక్షన్, పాతబస్టాండ్ రద్దీగా కనిపించాయి. వినాయక విగ్రహాలు, పూజా, డెకరేషన్ సామగ్రి కొనుగోలు చేశారు. పండ్ల ధరలకు రెక్కలొచ్చాయి. డజను అరటి పళ్లు రూ.60, కొబ్బరికాయ రూ.25కు విక్రయించారు. పత్రితో పాటు ఇతర పండ్ల ధరలూ వీటికి తీసిపోనట్లే ఉన్నాయి. మధ్యాహ్నం వరకు ఎండతో పాటు ఉక్కపోత, చెమట్లు పట్టిన వాతావరణంతో ప్రజలు అల్లాడిపోగా మధ్యాహ్నం 3 గంటల తరువాత వర్షం కురిసి కాస్త ఉపశమనం కలిగించింది. ఈ వర్షంతో పూజా సామగ్రి అమ్మకందారులు ఇబ్బందులకు గురయ్యారు.

నందిగాంలో...

నందిగాం: మండలంలో గణనాథుని పూజకు మండపాలు సిద్ధమయ్యాయి. వాడవాడలా ఉత్సవాలు నిర్వహించేందుకు నిర్వాహకులు సమాయత్తం అయ్యారు. శుక్రవారం ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలను కొన్ని గ్రామాల్లో మూడు రోజులు, మరి కొన్నిట్లో ఐదు రోజులు, తొమ్మిది రోజులు నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద అలంకరణతో పాటు వీధుల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. గురువారం పూజకు సంబంధించి సామగ్రితో పాటు వినాయక ప్రతిమలను కొనుగోలుతో బిజీబిజీగా ఉన్నారు.

టెక్కలి ఆర్డీవోకు కొత్త వాహన సౌకర్యం



ఆర్డీవోకు కొత్తగా వచ్చిన స్కార్పియో వాహనం

టెక్కలి: ఎట్టకేలకు టెక్కలి ఆర్డీవోకు కొత్త వాహన సౌకర్యం లభించింది. ఎనిమిదేళ్ల కిందట ఇచ్చిన వాహనాన్నే వినియోగిస్తున్న టెక్కలి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవోగా విధులు నిర్వహిస్తున్న ఎం.వెంకటేశ్వరరావుకు గురువారం కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి కొత్త స్కార్పియో వాహన సౌకర్యాన్ని కల్పించారు. ఇంతకాలం ఆర్డీవో బొలేరో వాహనాన్ని వినియోగిస్తుండే వారు. అది తరచూ మొరాయిస్తుండడంతో ఇప్పుడు కొత్త వాహనాన్ని సమకూర్చారు.

'శతశాతం ఉత్తీర్ణత సాధించాలి'



విద్యార్థులతో పాఠం చదివిస్తున్న ఉప విద్యాశాఖాధికారి

రావివలస(టెక్కలిటౌన్): ఈ ఏడాది పదో తరగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించాలని ఉప విద్యాశాఖాధికారి బి.సత్యనారాయణమూర్తి అన్నారు. గురువారం ఆయన రావివలస జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో పాఠం చదివించి వారి పఠనా సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో తయారుచేసిన మధ్యాహ్న భోజనాన్ని, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం వంటి వసతులను పరిశీలించారు. రికార్డులు సరిగ్గా నిర్వహిస్తున్నది, లేనిది తనిఖీ చేశారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

హరిదాసుపురం(నందిగాం): స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎంపీటీసీ సభ్యురాలు కణితి ధనలక్ష్మి, నారాయణమూర్తి నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాలలో ఒకటి నుంచి ఐదు తరగతులకు చెందిన 45 మందికి రూ.5 వేల విలువచేసే పుస్తకాలు, ఇంగ్లిష్, తెలుగు మీడియం కాపీరైట్ పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని కె.బాలామణి, సహోపాధ్యాయులు గిరి, ఊహాసమీరా తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

వలేసాగరం(టెక్కలి): సీతాపురం పంచాయతీ పరిధి వలేసాగరం వద్ద గురువారం విద్యుదాఘాతంతో ఒక ఆవు మృతిచెందింది. బంగారి పాపారావు ఆవు అటువైపుగా మేతకు వెళ్తూ విద్యుత్ స్తంభానికి తగలడంతో మృత్యువాత పడింది. దీని విలువ రూ.50 వేలు ఉంటుందని అంచనా. ఈ విద్యుత్ స్తంభం ద్వారా విద్యుత్ ప్రవహిస్తోందని, దీన్ని పరిశీలించాలని విద్యుత్‌శాఖ సిబ్బందికి ఎన్నిమార్లు తెలియజేసినా స్పందన లేదని గ్రామస్థులు తెలిపారు.

'చేపల మార్కెట్ నిర్మాణం సత్వరం పూర్తిచేయండి'

టెక్కలి: రెవెన్యూ డివిజన్ కేంద్రం టెక్కలితో పాటు కోటబొమ్మాళిలో ఆధునిక సదుపాయాలతో చేపల మార్కెట్ నిర్మాణాలు చేపట్టాలని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం ఆయన అధికారులతో మాట్లాడుతూ ఒక్కో చేపల మార్కెట్ నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరయ్యాయని, వీటి నిర్మాణ నమూనాలు ఎలా ఉండాలో వివరించారు. టెక్కలి, కోటబొమ్మాళిలో నిర్మించే చేపల మార్కెట్లు ఆదర్శంగా ఉండాలని, లోపాలు జరిగితే సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టీడీపీ టెక్కలి మండల శాఖ అధ్యక్షుడు బగాది శేషగిరి, ఇంజినీరింగ్ అధికారి మూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఇంజినీరింగ్ అధికారులకు చేపల మార్కెట్ నిర్మాణంపై సూచనలు ఇస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

విద్యార్థి గణన సత్వరం పూర్తిచేయాలి

నందిగాం: విద్యార్థి గణనను సత్వరం పూర్తిచేయాలని ఆర్‌వీఎం సహాయ సంచాలకుడు టి.గోవిందరావు అన్నారు. గురువారం ఆయన ఎమ్మార్సీలో సీఆర్‌పీలు, ఇతర సిబ్బందితో గణనపై సమీక్షించారు. గ్రామ స్థాయిలో గణనను పక్కాగా చేపట్టి నిర్దేశించిన సమయానికి అందించాలని చెప్పారు. బడిబయట ఉన్న పిల్లల్ని బడిలో చేర్పించడంతో పాటు వలస వెళ్లిన పిల్లల వివరాలను స్పష్టంగా నివేదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో జి.నర్సింహులు, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

టెక్కలిలో ప్రైవేట్ విద్యా సంస్థల బంద్ సంపూర్ణం

టెక్కలి: ప్రైవేట్ విద్యా సంస్థల బంద్ గురువారం టెక్కలిలో సంపూర్ణంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రైవేట్ విద్యా సంస్థల సంఘం జిల్లా కార్యదర్శి కోత మురళీధర్ మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థలకు విద్యార్థి సంఘాలు, అసాంఘిక శక్తుల నుంచి రక్షణ కల్పించే చట్టాలు తీసుకురావాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు రాధాచరణ పట్నాయక్ మాట్లాడుతూ విద్యార్థి సంఘాలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకుండా యాజమాన్యాలకు సహకరించాలని, ప్రైవేట్ పాఠశాలల్లో తప్పులు దొర్లితే బాధ్యులైన వారిని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలే తప్ప అత్యుత్సాహం ప్రదర్శించడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవానంద్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

'కనకాచలం అందరివాడు'

టెక్కలి: ప్రజా సంఘాల నాయకుడు హనుమంతు కనకాచలం అందరివాడని కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి అన్నారు. గురువారం ఆమె తలగాంలో కనకాచలం, ఆయన భార్య కౌసల్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడారు. తలగాంతో పాటు టెక్కలి మండల అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని, పేదల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ వారి మధ్యనే ఉండేవారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు చాపర గణపతిరావు, కిల్లి రామ్మోహనరావు, పేడాడ తిలక్, చింతాడ గణపతి, సత్తారు సత్యం, నంబూరు షణ్ముఖరావు, కొల్లి ఎల్లయ్య, హనుమంతు ఈశ్వరరావు, అప్పారావు, హనుమంతు ఉదయభాస్కర్, హనుమంతు వెంకటేశ్వరరావు, శ్యామలరావు, కనకాచలం కుమారుడు హనుమంతు పద్మాకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కృపారాణి

నేటి నుంచి నేత్రదాన పక్షోత్సవాలు

కలెక్టరేట్: అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నుంచి సెప్టెంబర్ 8 వరకూ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్టు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం అధికారి జీవీ రమణకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నేత్రదానంపై అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించనున్నట్టు చెప్పారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. చివరి రోజు నగరంలో భారీ ర్యాలీ నిర్వహిస్తామని...కలెక్టర్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. రెడ్‌క్రాస్, మగటపల్లి కళ్యాణి నేత్రసేకరణ కేంద్రం, ఆరోగ్యవరం కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

విజయగణపతి ఆలయంలో...

నేటి నుంచి నవరాత్రి వేడుకలు

పాతశ్రీకాకుళం : నగరంలోని విజయగణపతి ఆలయంలో గణేష్ నవరాత్రి వేడుకలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అర్చకులు తెన్నేటి విక్రమశర్మ, పెంటా శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్‌శర్మ గురువారం విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. ప్రతిరోజూ సుప్రభాతసేవ, పుష్పాలంకరణసేవ, నవరాత్రి దీక్షా మాలాధారణ, చవితిపూజ చేయనున్నట్టు తెలిపారు. సాయంత్రం నాదస్వర కచేరి, భక్తి సంగీత విభావరి ఉంటుందని తెలిపారు. 26 శనివారం రజిత వినాయక విగ్రహానికి పంచామృతాభిషేకం, సహస్ర తమలార్చన (తమలపాకులతో పూజలు), గణపతి హోమం, నీరాజన మంత్ర పుష్పాలు ఉంటాయన్నారు. 27న పుష్పాభిషేకం, 29న నవరాత్రులు సందర్భంగా క్షీరాభిషేకం, సెప్టెంబర్ 1న అష్టోత్తర శతకలశాభిషేకం,3న సాంప్రదాయబద్ధంగా స్వామివారి ప్రతిమను సాయంత్రం 5 గంటల నుంచి మేళతాళాలతో నిమజ్జనోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. ఆలయ ధర్మకర్తలు ఇప్పిలి హరినాథరావు(వీనస్ హరి), కృష్ణారావు, వెంకటసత్యనారాయణ, ఉషాసాయికిరణ్ తదితరులు భక్తులకు ఉచిత ప్రసాదం అందించనున్నారు.

వ్యాయామ విద్యను బలోపేతం చేయండి


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో

శ్రీకాకుళం సిటీ: ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను మరింత బలోపేతం చేయాలని జిల్లావిద్యాశాఖాధికారి ఆబోతుల ప్రభాకరరావు పేర్కొన్నారు. డీఈవో కార్యాలయంలో గురువారం జిల్లా వ్యాయామ సంఘం ఆధ్వర్యంలో వ్యాయామవిద్య వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ క్యాలెండర్‌లో పొందుపరిచిన కార్యక్రమాలను విధిగా పాఠశాలల్లో నిర్వహించాలని చెప్పారు. ఈ నెల 28 నుంచి 31 వరకు అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించనున్న వర్క్‌షాపులో జిల్లాలో అన్ని యాజమాన్యాల్లో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ మేరకు హెచ్ఎంలు పీఈటీలకు రిలీవ్‌చేయాలని సూచించారు. జిల్లావ్యాయామ ఉపాధ్యాయుల సంఘ అధ్యక్షుడు ఎంవీ రమణ ఆధ్వర్యంలో పలు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తించండి

శ్రీకాకుళం సిటీ: తమను విధుల్లో కొనసాగించాలని ఔట్‌సోర్సింగ్ స్టాఫ్‌నర్సులు 28 మంది జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయాధికారి బొడ్డేపల్లి సూర్యారావుకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఆర్.సురేష్‌బాబు ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఇటీవల విడుదలచేసిన నోటిఫికేషన్‌లో 45 స్టాఫ్‌నర్సుల పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించాలని నిర్ణయించి... ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తొలగించనున్నట్టు తెలియడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నామని చెప్పారు. తాము ఇప్పటివరకూ చేసిన సేవలను పరిగణనలోనికి తీసుకొని కాంట్రాక్ట్ నియామకాలు ఇవ్వాలని కోరారు. ప్రతినిధులు పూర్ణకుమారి, రాజేశ్వరి, విజయలక్ష్మి, రాంబాయి తదితరులు పాల్గొనగా...యునైటెడ్ మెడికల్ అండ్‌హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.అప్పారావు, రాజు సంఘీభావం తెలిపారు.

నగరపాలక సంస్థ అధికారుల ఫోన్ నంబర్లు

పీవీ శోభ ఐఏఎస్ - కమిషనర్	9849905787
నూకేశ్వరరావు - సహాయ కమిషనర్	9849908099
డి.భాస్కరరావు- ప్రజారోగ్య అధికారి	9849906972
జి.వెంకటేశ్వరరావు - ఇంజనీర్	9000902338
దేవకుమార్ - సహాయ సిటీ ప్లానర్	9949996081
కిశోర్‌కుమార్- ప్రణాళిక అధికారి	8897626999
జగన్మోహనరావు-మెప్మా అధికారి	9701385743
అప్పలస్వామి - పట్టణ సర్వేయర్	9849906967
డి.గణేష్- శానిటరీ ఇన్‌స్పెక్టర్	8919228847
ప్రకాష్- శానిటరీ ఇన్‌స్పెక్టర్	9849908966



అంతా మా ఇష్టం..!

- రూ.లక్షల ఆదాయం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి....
- ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతర్
- కార్పొరేషన్‌లో ఇష్టారాజ్యం
- సబ్ లీజులు రద్దు చేసే అంశం పెడచెవిన..

పాలకవర్గం లేకపోవడం, నిధులు అంతంతమాత్రంగానే ఉండడంతో శ్రీకాకుళం నగరం అభివృద్ధి చెందడం లేదనడంలో సందేహం లేదు. కానీ నగరపాలక సంస్థకు సొంతంగా ఆదాయం సమకూర్చుకునే మార్గాలున్నా యంత్రాంగం పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

(శ్రీకాకుళం సిటీ)

శ్రీకాకుళం నగరంలో మంత్రులు, ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతరవుతున్నాయి. నగర పాలక సంస్థ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. కార్పొరేషన్‌కు చెందిన దుకాణాల లీజుల విషయం గజిబిజిగా మారుతోంది. ప్రధానంగా పొట్టి శ్రీరాములు ప్రధాన మార్కెట్, ఏడురోడ్ల జంక్షన్, అంబేద్కర్ జంక్షన్, జీటీ రహదారి, కళింగ రోడ్ సహా పలు చోట్ల ఉన్న వాణిజ్య సముదాయాల్లో మొత్తం 334 దుకాణాలున్నాయి. గతంలో ఒకసారి పురపాలక శాఖ మంత్రి నారాయణ నగరంలో పర్యటించినప్పుడు నగర పాలక సంస్థలో ఏళ్ల తరబడి ఉన్న లీజులు రద్దుచేయాలని... కొత్తగా వేలం నిర్వహించి అందులో నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆదేశించారు. కానీ ఆ ఆదేశాలు బేఖాతరయ్యాయి. అలాగే గతంలో మున్సిపాల్టీ ప్రత్యేకాధికారిగా పనిచేసిన అప్పటి జాయింట్ కలెక్టర్ వివేక్ యాదవ్ ఆదేశాలు కూడా బుట్టదాఖలయ్యాయి. సబ్ లీజులు రద్దు చేయాలని పదే పదే చెబుతున్నా అమలుకావడం లేదు. ఇతరులకు లీజులిచ్చే వారి లీజులను రద్దు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని...ప్రస్తుత మార్కెట్ రేటుకు అనుగుణంగా అద్దెలు పెంచాలని... అందుకు అవసరమైన గెజిట్ రూపొందించాలన్న ఆదేశాలు పట్టడం లేదు. ఫలితంగా కార్పొరేషన్ రూ.లక్షల ఆదాయాన్ని ప్రతి నెల పోగొట్టుకుంటోంది.


పెద్ద మార్కెట్‌లో నిరుపయోగంగా షాపులు

● బినామీలే అధికం...

ప్రస్తుతం కార్పొరేషన్‌లో ప్రభుత్వ దుకాణాల్లో లీజుదారులు కంటే బినామీలే అధికంగా ఉన్నారు. దుకాణాలు దక్కించుకున్న వ్యక్తులు ఎటువంటి అనుమతి లేకుండా ఇతరులకు సబ్‌లీజులకు ఇస్తున్నారు. నగర పాలక సంస్థకు చెల్లించే దానికంటే మూడు, నాలుగు రెట్లు నెలనెలా వసూలు చేస్తున్నారు. ఇదే విషయమై గతంలో సర్వే కూడా చేపట్టగా 80 శాతం మంది బినామీలే అన్నట్టు నిర్ధారించారు. వారికి నోటీసులు కూడా జారీ చేశారు. కానీ ఆ తర్వాత ఏమీ జరగలేదు. వాస్తవానికి ప్రతి మూడు నెలలకోసారి బహిరంగ వేలం వేయాల్సి ఉంది. కానీ అలా జరగడం లేదు. నిబంధనలు స్వేచ్ఛగా ఉల్లంఘనకు గురవుతున్నాయి.

● బినామీలను గుర్తిస్తున్నాం

నగర పాలక సంస్థ లీజుదారులకిచ్చిన దుకాణాల్లో బినామీలు అధికంగా ఉన్న విషయమై దృష్టిసారించాం. కమిషనర్ ఆదేశాల మేరకు బినామీలు గుర్తించే ప్రక్రియ చేడుతున్నాం. అన్ని షాపులు వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకుంటాం.

నూకేశ్వరరావు, సహాయ కమిషనర్, నగరపాలక సంస్థ, శ్రీకాకుళం

సత్యసాయి జయంతి దీక్షలు ప్రారంభం

పాతశ్రీకాకుళం : సత్యసాయి మందిరాల్లో బాబా జయంతి సందర్భంగా గురువారం నుంచి దీక్షలు ప్రారంభమయ్యాయి. నవంబర్ 23 వరకూ నగరంలోని అన్ని మందిరాల్లో నిత్యపూజలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఉదయం నుంచి మహనగర సంకీర్తన కార్యక్రమాలు, కుంకుమపూజలు, సేవ కార్యక్రమాలు చేపట్టనున్నారు.సాయంత్రం వేళలో 92 మంది 92 పాటలతో భక్తిసంగీత విభావరి నిర్వహించనున్నారు. నగరంలో ని ర్వహించనున్న వేడుకల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని సత్యసాయి సేవా సమితి ఉపాధ్యక్షులు రఘుపాత్రుని లక్ష్మణరావు కోరారు. గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. భజన, గ్రామసేవ కార్యక్రమాలు, నారాయణసేవలు ఉంటాయని జోనల్ కన్వీనర్ ఎల్.లక్ష్మణరావు తెలిపారు. ఈనెల 25న యూత్‌డే సందర్భంగా నైతిక విలువలపై ప్రముఖ సైకాలజిస్ట్ డా. జి.అభిలాష్ ఆధ్వర్యంలో యువకులకి అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సెప్టెంబర్ 9, 10న బాలవికాస్ కార్యక్రమాలు ఉంటాయని జిల్లా సత్యసాయి సేవా సమితి అధ్యక్షులు గంగు రమణబాబు తెలిపారు.



నగర వీధుల్లో నగర సంకీర్తన నిర్వహిస్తున్న సత్యసాయి భక్తులు

మిలియన్ మార్చ్‌కు తరలిరండి

శ్రీకాకుళం సిటీ: సీపీఎస్ రదు కోరుతూ ఏపీ సీపీఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం శ్రీకాకుళంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. సెప్టెంబర్ 1న విజయవాడలో నిర్వహించనున్న మిలియన్ మార్చ్‌కు జిల్లానుంచి పెద్దసంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తరలిరావాలని కోరారు.బడగల పూర్ణచంద్రరావు, గురుగుబిల్లి భాస్కరరావు, ఎం.అమరనాథ్,జక్కాల సంతోష్‌కుమార్, విజయభాస్కర్ రథో, సూర్యప్రకాష్, సతీష్, గుణ తదితరులు పాల్గొన్నారు.


గోడపత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మందిరంలో 92 దీపాలతో అలంకరణ

రాజాంరూరల్: పోలిపల్లి అమ్మవారి ఆలయ సమీపంలోని సత్యసాయి సుందర మందిరంలో సత్యసాయి 92వ జయంతి సందర్భంగా ప్రతిరోజు 92 దీపాలతో అలంకరణ కార్యక్రమం చేపట్టేందుకు శ్రీకారం చుట్టారు. 22 మంది భక్తులు కంకణాలు ధరించారు. ఇంటింటా నామసంకీర్తన, ప్రతిరోజు ఆధ్యాత్మిక ప్రసంగాలు, నవంబర్ 24న బాబా జయంతి సందర్భంగా పేదలకు దుస్తులు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కన్వీనర్ ఎన్.నారాయణమూర్తి తదితరులు తెలిపారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

రైతులకు ఉచితంగా
జింకు సరఫరా



బి.బాబ్జి, మండల వ్యవసాయాధికారి, వంగర

వంగర: మండలంలోని అన్ని గ్రామాలలో భూమి కలిగిన రైతులకు ప్రభుత్వం ఉచితంగా జింకు మంజూరు చేసిందని దానిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయాధికారి బి.బాబ్జి పేర్కొన్నారు. ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ పలు అంశాలు వివరించారు.

ప్రశ్న: రైతులకు ఎంత జింకు ఉచితంగా అందజేస్తున్నారు?

జవాబు: ఎకరా విస్తీర్ణం కలిగిన రైతుకు 20 కిలోల చొప్పున జింకు ఉచితంగా అందిస్తున్నాం.

ప్ర: ఏ ప్రాతిపదికన అందజేస్తున్నారు?

జ: గతంలో 'రైతుసేద్యం'లో మట్టి నమూనాలు సేకరించి నమూనా పత్రాలు జారీ చేసి అంతర్జాలంలో ఉన్న జాబితా ప్రకారం రైతు జియో ట్యాగింగ్‌తో జింకు అందజేస్తున్నాం.

ప్ర: ఎంతమంది రైతులకు ఎంతవరకు సరఫరా చేశారు?

జ: 27 పంచాయతీల్లో 35 వేల మంది రైతులకు 90 టన్నుల వరకు ప్రభుత్వం సరఫరా చేసింది. ఇంకా కొంత రావాల్సి ఉంది. వచ్చిన వెంటనే పంపిణీ చేస్తాం.

ప్ర: రైతులకు విత్తనాలు పూర్తి స్థాయిలో అందించారా?

జ: రైతులకు ఇబ్బంది లేకుండా పూర్తి స్థాయిలో విత్తనాలు అందించాం. పురుగు మందులు, వ్యవసాయ కలుపు మందులు రాయితీపై అందజేస్తున్నాం.

ప్ర: వ్యవసాయ పరికరాలు రాయితీపై అందించారా?

జ: ఇప్పటికే 12 గ్రామాల్లోని రైతులకు దమ్ము సెట్లు, నూర్పు యంత్రాలతో పాటు రెండు హార్వెస్టర్లు అందజేశాం.

ప్ర: సూచనలు, సలహాలు అందించారా?

జ: ఖరీఫ్ సాగుకు సంబంధించి అవసరమైన సూచనలు అందజేస్తున్నాం.

తొలి పూజకు వేళాయే..!

- భారీ విగ్రహాల ఏర్పాటుకు చర్యలు
- మార్కెట్‌లో చవితి సందడే.. సందడి
- అధిక ధరలతో బెంబేలు








మార్కెట్‌లో ఏర్పాటు చేసిన విద్యుత్ తోరణాలు, విక్రయానికి సిద్ధం చేసిన ప్రతిమలు, మొక్కజొన్న పత్తులను విక్రయిస్తున్న దృశ్యం

రాజాంఅర్బన్/రాజాంరూరల్: గణపతి నవరాత్రులను పురస్కరించుకుని రాజాం పట్టణంతో పాటు గ్రామాల్లో చవితి సందడి అప్పుడే కనిపించింది.. శుక్రవారం నుంచి ఉత్సవాల ఏర్పాటుకు నిర్వాహకులు, ఇంటి యజమానులు ఏర్పాట్లు చేసుకున్నారు. గురువారం రాజాం మార్కెట్‌లో చవితి సందడి కనిపించింది. పట్టణ ప్రజలతో పాటు పలు మండలాలు, గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి విగ్రహాలతో పాటు పూజా సామగ్రి, మండప అలంకరణ సామగ్రి కొనుగోలు చేసుకున్నారు. రాజాం పట్టణంలో కొండంపేట, పొనుగుటివలస, మాధవబజార్, సారధి, పాలకొండ రోడ్డు, శ్రీకాకుళం రోడ్డు, బొబ్బిలిరోడ్డు తదితర ప్రాంతాల్లో గణపతి మందిరాల ఏర్పాటులో నిర్వాహకులు నిమగ్నమయ్యారు. పలు గ్రామాల్లోనూ భారీ గణనాథులను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా మందిరాలు, ప్రాంగణాలను అందంగా తయారు చేయడంతో పాటు విద్యుద్దీపాలతో అలంకరణలు చేశారు. ప్రధాన కూడళ్ళ, రోడ్లపై విద్యుత్ లైట్ల తోరణాలు ఏర్పాటు చేశారు.



పట్టణంలో ఏర్పాటు చేస్తున్న గణనాథుని మండపం

పెరిగిన ధరలు

చవితి సంబరాన్ని పురస్కరించుకుని వ్యాపారులు పూజా సామగ్రితో పాటు విగ్రహాల ధరలను అమాంతం పెంచేశారు.. అయినా తప్పని పరిస్థితుల్లో అధిక ధరలు వెచ్చించి కొనుగోలు చేశారు. పత్రి, మామిడికొమ్మలు, కలువ పువ్వులు, కుంకుమ, పసుపు, మొక్కజొన్నపొత్తులు, వెలగ, సీతఫలాలు, బత్తాయి, యాపిల్, అరటి, జామ తదితర పండ్ల రకాలు ధరలు ఆకాశాన్నంటాయి.

గత ఏడాది మొత్తం పూజా సామగ్రి కొనుగోలుకు రూ.50 వరకు ఉండేది. ఈ ఏడాది రూ.100 నుంచి రూ.120 వరకు ఖర్చయింది.

పాఠశాలలకు అప్పుడే వచ్చేసింది...

రాజాంఅర్బన్: గణపతి ఉత్సవ సందడి పలు పాఠశాలలకు ముందే వచ్చేసింది.. శ్రీ చైతన్య పాఠశాలలో వినాయక చవితి సంబరాలు గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు వేషధారణలతో ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్ వి.శ్రీనివాస్ చవితి గొప్పదనం, చంద్రుని శాప వృత్తాంతాన్ని వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు. శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో చవితి వేడుకలు నిర్వహించారు. కరస్పాండెంట్ గట్టి పాపారావు మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి గణపతులకు పూజలు చేయాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం గంటా శ్రీదేవి, డైరెక్టర్ పద్మావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





శ్రీ చైతన్య, విద్యా నికేతన్ పాఠశాలల్లో గణనాథుల వేషధారణలు

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

తునివాడ(రేగిడి): తునివాడ ప్రాథమికోన్నత పాఠశాలలో వినాయక చవితి సందర్భంగా గురువారం హెచ్ఎం రౌతు గణపతిరావునాయుడు ఆధ్వర్యంలో 120 మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మట్టి వినాయక ప్రతిమలకు పూజ చేయాలని, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. కార్యక్రమంలో మురపాక గణేష్, ఎ.శ్రీనివాసరావు, యు.పద్మ, వి.మణి పాల్గొన్నారు.



మట్టి ప్రతిమలు అందిస్తున్న ఉపాధ్యాయులు

ఉత్సవాల్లో ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దు

వంగర: గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాల్లో ప్రజలకు ఇబ్బంది కలిగించే ప్రదర్శనలు ఏర్పాటు చేస్తే నిర్వాహకులపై చర్యలు తప్పవని ఎస్ఐ వెంకటేష్ హెచ్చరించారు. గురువారం మగ్గూరు, ఓని, సంగాం, మడ్డువలస, అరసాడ గ్రామాల్లో పర్యటించి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో మాట్లాడారు. అశ్లీల నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేస్తే చర్యలకు వెనుకాడబోమన్నారు. నవరాత్రుల్లో విద్యుత్ వినియోగించే నిర్వాహకులు ముందుగా అనుమతులు తీసుకోవాలని ఏఈ కుమార్ నిర్వాహకులను కోరారు.

గ్యాస్ సమాచారం

లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఉన్న వినియోగదారులు ఈనెల 24 వరకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి శుక్రవారం గ్యాస్ సరఫరా చేస్తామని నిర్వాహకుడు సాయి ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఏవైనా గ్యాస్ సమస్యలుంటే 08941- 251016, 251160, 94905 96519 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

సినిమాలు

రాజాం

అప్సర (ఎ.సి)- ఫిదా

సీతారామా (ఎ.సి)- జయ జానకి నాయక

సీతారామా (మినీ)- నేనేరాజు..నేనేమంత్రి

వ్యాక్సిన్ పంపిణీలో అలసత్వం వద్దు

- నిర్లక్ష్యం వహిస్తే చర్యలే: అడిషనల్ డీఎంహెచ్‌వో

వంగర: ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీలో సిబ్బంది అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని అడిషనల్ డీఎంహెచ్‌వో వెంకటరావు హెచ్చరించారు. గురువారం ఓని, మగ్గూరులోని పాఠశాలలను సందర్శించి పిల్లలకు తట్టు, రూబెల్లా వ్యాక్సిన్ వేసిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. అన్ని గ్రామాల్లో వ్యాక్సిన్ సక్రమంగా పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారి అనిల్‌కు సూచించారు. కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యంతో పూర్తిస్థాయిలో వ్యాక్సిన్ వేయకపోవడాన్ని తెలుసుకున్న ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.



ఆసుపత్రిలో రికార్డులు పరిశీలిస్తున్న అడిషనల్ డీఎంహెచ్‌వో

ఎన్‌టీఎస్‌ఈలో శశికిరణ్ ప్రతిభ

రాజాంఅర్బన్: ఎన్‌టీఎస్‌ఈ జాతీయ స్థాయి పరీక్ష ఫలితాల్లో జిల్లా నుంచి సెకండ్ లెవెల్‌కు వై.శశికిరణ్ ఎంపికవడం ఆనందంగా ఉందని స్థానిక నారాయణ కళాశాల ఏజీఎం బి.రవి, ప్రిన్సిపాల్ టి.సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గురువారం ఆ విద్యార్థిని అభినందించారు. శశికిరణ్ ఎంపికపై తల్లిదండ్రులు, సిబ్బంది హర్షం వ్యక్తంచేశారు.



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

'113 మంది నిర్వాసితుల సర్వే పూర్తి'

ఎల్.ఎన్.పేట: వంశధార ఫేజ్-2 ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితులైన గార్లపాడు గ్రామానికి చెందిన నిర్వాసితులకు మండలంలోని తాయిమాంబపురం వద్ద ఏర్పాటుచేసిన పునరావాస కాలనీలో 113 కుటుంబాల వివరాల సర్వే పూర్తిచేసినట్లు తహసీల్దార్ కె.అప్పారావు తెలిపారు. మరో 17 కుటుంలు సర్వేకు అందుబాటులో లేరని చెప్పారు. వీరిలో ఏడు కుటుంబాలకి నిబంధనల మేరకు ఐదు సెంట్ల స్థలం ఇచ్చినట్లు పేర్కొన్నారు. హిరమండలం తహసీల్దార్ ఇచ్చిన జాబితాలోని 84 నిర్వాసిత కుటుంబాల సర్వే చేస్తున్నప్పుడు కొంతమంది వచ్చి రెవెన్యూ అధికారుల దృష్టికి తమ వివరాలు తీసుకువచ్చి సర్వే చేయించుకున్నారు.

'ఎమ్మెల్యే కలమట మాట నిలబెట్టుకున్నారు'



విలేఖర్ల సమావేశంలో టీడీపీ నేతలు

పాతపట్నం: భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించి ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు పైల లక్ష్మయ్య అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ పాతపట్నంలో 20 కిలోమీటర్ల నిడివిలో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుకు రూ.5 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. ఈ పనులు పూర్తయితే పాతపట్నం రూపురేఖలు మారిపోతాయన్నారు. ఆయన వెంట టీడీపీ నాయకులు పైల బాబ్జీ, బండి రవివర్మ, ఇప్పిలి రాజా, ఎన్.లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

బ్యారేజీ సెంటర్‌లో ఇళ్ల సర్వే



సర్వే చేస్తున్న వంశధార అధికారులు

హిరమండలం: మండల కేంద్రంలోని బ్యారేజీ సెంటర్‌లో ఉన్న ఇళ్లను గురువారం వంశధార అధికారులు సర్వే చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 0 నుంచి 750 మధ్యలో రిజర్వాయర్ పనులు వేగవంతం చేసేందుకు ఈ ప్రాంతలో పనులు చేయాల్సి ఉందని చెప్పారు. అందుకే సర్వే నిర్వహిస్తున్నామన్నారు. సమస్యలు ఉంటే నిర్వాసితులు రెవెన్యూ, భూసేకరణ అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోవాలని సూచించారు. సర్వే నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని డీఈ ప్రభాకర్ చెప్పారు.

కౌలు రైతులకు సాగు ధ్రువీకరణ పత్రాలు



కౌలు రైతులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

మెళియాపుట్టి: కౌలు రైతులకు సాగు ధ్రువీకరణ పత్రాలను వ్యవసాయాధికారి వై.విద్య అందజేశారు. ఈ పత్రాలు ఉంటే బ్యాంకులు రుణాలు ఇచ్చే అవకాశం ఉందని తెలిపారు. దీనివలన ఏ రైతు ఎంత భూమి కౌలుకు చేశాడో తెలుస్తుందని చెప్పారు. రైతులకు ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. పంటలు పోయిన సందర్భాల్లో కౌలు రైతులకు ఈ పత్రాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఆమె వెంట ఏఈవో బి.ప్రభావతి, గాయత్రి తదితరులు ఉన్నారు.

నేటి నుంచి నేత్రదాన వారోత్సవాలు

కొత్తూరు: నేత్రదాన వారోత్సవాన్ని విజయవంతం చేయాలని నేత్ర వైద్య సహాయకుడు జానకిరామయ్య అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ శుక్రవారం నుంచి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి కంటి వ్యాధులపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

కళకళలాడిన మార్కెట్



హిరమండలం మార్కెట్‌లో చవితి సందడి



కొత్తూరు: పూజా సామగ్రి కొంటున్న దృశ్యం



పాతపట్నం: వినాయక ప్రతిమలు

హిరమండలం: వినాయక చవితి సందర్భంగా గురువారం హిరమండలం మార్కెట్ కళకళలాడింది. పూజా సామగ్రి కొనుగోలుకు వచ్చిన వారితో ఉదయం 8 నుంచి రాత్రి 9 గంటల వరకు హిరమండలం కిటకిటలాడింది. రద్దీ పెరగడంతో వ్యాపారులు ధరలను భారీగా పెంచేశారు. కాగా గ్రామాల్లో వినాయక మండపాల ఏర్పాట్లలో యువత బిజీగా ఉంది. వర్షాలు కురుస్తుండడంతో గురువారమే వినాయక విగ్రహాలను గ్రామాలకు తరలించారు. కొన్ని గ్రామాల్లో పోటాపోటీగా ఉత్సవాలకు ఏర్పాట్లు చేశారు.

కొత్తూరులో...

కొత్తూరు: వినాయక చవితి పూజా సామగ్రి కొనుగోలుకు వచ్చిన వారితో స్థానిక మార్కెట్ కళకళలాడింది. సమీప గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలిరావడంతో మార్కెట్, బస్టాండ్ ఆవరణ కిటకిటలాడాయి. పండగల్లో మొదటి పూజ చేసేది వినాయకుడిదే. దీంతో వాడవాడలా మండపాలు ఏర్పాటు చేసి ఉత్సవాలకు అంతా సిద్ధం చేశారు. యువత పోటాపోటీగా విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు.

ఎల్.ఎన్.పేటలో అతి పెద్ద విగ్రహం

మోదుగవలస కాలని(ఎల్.ఎన్.పేట): ఎల్.ఎన్.పేట మండలం మోదుగవలస కాలనీలో 45 అడుగుల మట్టి వినాయక విగ్రహన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ విగ్రహం మండలంలోనే అతిపెద్దదని భావిస్తున్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు. నెల రోజులుగా కష్టపడి యువకులే దీన్ని ఏర్పాటు చేస్తున్నారని సర్పంచ్ జి.రాము తెలిపారు. కాగా మండలంలోని పలు జంక్షన్లలో వినాయక విగ్రహాల విక్రయాలు జోరుగా సాగాయి. దీంతో ఆయా జంక్షన్లలో సందడి కనిపించింది. వీటితో పాటు పూజా సామగ్రి కూడా విక్రయించారు.

భారీ విగ్రహాలవైపే మొగ్గు

పాతపట్నం: మండలంలో వాడవాడలా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. భారీ విగ్రహాల వైపే ఎక్కువ మంది మక్కువ చూపించడంతో వాటికి డిమాండ్ పెరిగింది. పాతపట్నంలోని దాదాపు అన్ని వీధుల్లోనూ మండపాలు ఏర్పాటు చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో భారీ సెట్టింగులు వేస్తున్నారు. పూజా సామగ్రి కొనుగోలుకు వచ్చిన వారితో మార్కెట్ సందడిగా మారింది.

మట్టి విగ్రహాలే ఉత్తమం

● 'ఆంధ్రజ్యోతి' ఆధ్వర్యంలో విగ్రహాల పంపిణీ



మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న గోవిందరావు

పాతపట్నం: పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలనే పూజిద్దామని పాతపట్నం టీడీపీ నాయకుడు మామిడి గోవిందరావు అన్నారు. గురువారం వారు పంచాయతీ కార్యాలయం ఆవరణలో 'ఏబీఎన్ ఆంధ్రజ్యోతి' ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేసి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. పాతపట్నం వాసులు భారీగా తరలివచ్చి మట్టి విగ్రహాలను తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో పైల బాబ్జీ, మండల వ్యవసాయాధికారి ఎల్.వి.మధు, తీమర ఎంపీటీసీ సభ్యుడు బండి రవివర్మ, సవిరిగాన ప్రదీప్, ఎస్.ఎస్. మణుగు సర్పంచ్ కేలం కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

చేపల చెరువులకు గండ్లు

● రూ.5 లక్షల ఆస్తి నష్టం



చేపల చెరువుకు కొట్టిన గండి

ఎల్.ఎన్.పేట: మండలంలోని పెద్దకొల్లివలస సమీపంలో ఉన్న చేపల చెరువులకు అదే గ్రామానికి చెందిన కొందరు రైతులు బుధవారం రాత్రి గండ్లు కొట్టారని మత్స్య శాఖ అభివృద్ధి అధికారి గోపీకృష్ణ, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు జె.అప్పన్న, సభ్యులు ఆరోపించారు. తలసరి ఆదాయంలో వెనుకబడిన మండలం కావడంతో మత్స్యశాఖ అధికారులు చేప పిల్లల పెంపకం యూనిట్లు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా పెద్దకొల్లివలసలో రూ.50 లక్షల వ్యయంతో చేప పిల్లల పెంపకానికి మూడు చెరువులు ఏర్పాటు చేశారు. గత నెల 24న 50 లక్షల చేపపిల్లలు తయారయ్యేలా గుడ్లు విడిచిపెట్టారు. మరో నెల రోజుల్లో చేప పిల్లల్ని ఇక్కడి నుంచి జిల్లా అంతటా పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్న తరుణంలో గ్రామానికి చెందిన కొందరు చెరువులకు గండ్లు కొట్టారని వారు తెలిపారు. చెరువులను ఆక్రమించి వరి సాగుచేస్తున్న వారిని పంట వేయవద్దని చెప్పినా వినలేదని, దీంతో ఆక్రమణలను తొలగించేందుకు నాట్లను ట్రాక్టర్లతో కుమ్మించామని చెప్పారు. ఆ కోపంతోనే చెరువులకు గండ్లు కొట్టారని పేర్కొన్నారు. చెరువులకు గండ్లు కొట్టడంతో చేప పిల్లలు దిగువ ప్రాంతాలకు వెళ్లిపోయయని తెలిపారు. దీంతో సంఘానికి రూ.5 లక్షల నష్టం వాటిల్లిందని, దీనిపై సరుబుజ్జిలి పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నామని తెలిపారు.

'సీసీ రోడ్ల నిర్మాణంలో ప్రమాణాలు పాటించాలి'

మెళియాపుట్టి: సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఈవోపీఆర్‌డీ ప్రసాద్‌పండా తెలిపారు. స్థానిక పొందరవీధిలో వేస్తున్న సీసీ రోడ్డును ఆయన పరిశీలించారు. సీసీ రోడ్లు ఉంటేనే పరిశుభ్రతకు అవకాశం ఉంటుందని తెలిపారు. డ్రైనేజ్‌లు కూడా నిర్మిస్తుండడంతో నీరు నిల్వ ఉండదని చెప్పారు. ఆయన వెంట టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు అనపాన రాజశేఖరరెడ్డి, సర్పంచ్ టి.భారతి గోపి, కార్యదర్శి సువ్వారి రాజేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఎల్.ఎన్.పేటకు 53 ఎన్టీఆర్ గృహాల మంజూరు

ఎల్.ఎన్.పేట: మండలంలోని 19 పంచాయతీలకు 53 ఎన్టీఆర్ గృహలు మంజూరైనాయని గృహ నిర్మాణ శాఖ ఏఈ డి.సత్యనారాయణ తెలిపారు. పాతపట్నం నియోజకవర్గంలోని ఐదు మండలాలకు 202 ఎన్టీఆర్ గృహలు మంజూరు కాగా ఎల్.ఎన్.పేట మండలానికి 53 కేటాయించినట్లు చెప్పారు. వీటిని పంచాయతీల వారీగా లబ్ధిదారులను గుర్తించి అందజేస్తామన్నారు.

పాతపట్నంలో సినిమాలు

ఉమామహల్: వివేకం

హిరమండలంలో..

వరలక్ష్మి : లై

కొత్తూరులో..

గౌరీశంకర : జయ జానకి నాయక

ఉమాశంకర: అర్జున్‌రెడ్డి

కోటి శివ లింగ క్షేత్రం ఏర్పాటుకు సన్నాహాలు

దోమాం(ఎచ్చెర్ల): కుంచాల కురమయ్యపేట పరిధిలో కోటి శివలింగ క్షేత్రం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్టు దేవీ ఆశ్రమం వ్యవస్థాపకులు తేజోమూర్తుల బాల భాస్కరశర్మ గురువారం తెలిపారు. 30 ఎకరాల విస్తీర్ణంలో శివలింగ క్షేత్రం, 9 అడుగుల మహా శివలింగం, 4 వేద పాఠశాలలు, వైద్యాలయం, గోశాల, అన్నదానసత్రం, గ్రంథాలయం, పుష్కరిణి, సంగీత, నృత్యపాఠశాల కూడా ఏర్పాటుచేస్తామని వివరించారు. 11 ఎకరాల్లో పూజలకు వీలుగా హాల్ నిర్మిస్తామన్నారు. 27న ఆధ్యాత్మిక జెండాను జిల్లా జడ్జి నిర్మల గీతాంబ ఆవిష్కరిస్తారన్నారు.

పుస్తకం ప్రియ నేస్తం

ఎచ్చెర్ల: పుస్తకం ప్రియనేస్తమని సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మెండ రాజారావు అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో గురువారం పుస్తక హుండీని ఆయన ప్రారంభించారు. వెయ్యి రూపాయల విలువైన పుస్తకాలను హుండీలో వేసిన అనంతరం మాట్లాడారు. ఒంటరితనాన్ని జయించేందుకు పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పుస్తక పఠనం వల్ల విజ్ఞానం పెంపొందుతుందని చెప్పారు. పంచాయతీ కార్యదర్శి కె.తిరుపతిరావు మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల ఎంతో విలువైన సమాచారాన్ని తెలుసుకోగలుగుతామన్నారు. ఎస్.హరి 4, కె.శ్రీను 2, సంతోష్‌కుమార్ 8, పి.రవి ధర్మన్న 5 పుస్తకాలను అందజేశారు. ఈ కార్య్ర కమంలో గ్రంథాలయ నిర్వాహకుడు తలే రాంబాబు, నిడిగింట్ల రాంబాబు, బగ్గు మల్లేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

అనధికార రొయ్యల చెరువుల తొలగింపునకు చర్యలు

ఎచ్చెర్ల: సముద్ర తీరానికి 500 మీటర్ల లోపు దూరంలో ఎలాంటి తవ్వకాలు జరపరాదు. కోస్టల్ రెగ్యులైజేషన్ జోన్ యాక్ట్‌ను అతిక్రమించి చెరువుల తవ్వకాలు జరిపితే అధికారులు కఠిన చర్యలు తీసుకోనున్నారు. ఎచ్చెర్ల మండలంలో కుప్పిలి, బొంతలకోడూరు, కొయ్యాం, ధర్మవరం రెవెన్యూ గ్రామాలు సముద్ర తీరాన ఉన్నాయి. గతంలో ఒకసారి రెవెన్యూ యంత్రాంగం రొయ్యల చెరువులకు సంబంధించి తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఆ తర్వాత ఆ ఊసే లేకపోవడంతో ఇష్టారాజ్యంగా రొయ్యల చెరువులను తవ్వారు. తాజాగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీఆర్ జడ్ నిబంధనల ప్రకారం తొలగింపు కార్యక్రమం చేపట్టనుండడంతో అక్రమ తవ్వకాలదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఈ నెల 26 నుంచి ఆయా పంచా యతీ కార్యదర్శులు, వీఆర్వోలు, వీఆర్‌ఏల సమక్షంలో అక్రమ తవ్వకాలపై చర్యలు చేపట్టనున్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

జి.సిగడాం: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని...వ్యక్తిగత పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని వైద్యాధికారులు సుజాత, గౌతమీ ప్రియాంకలు సూచించారు. గురువారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వైద్యసిబ్బంది గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలన్నారు. నేలబావులు, బోర్లు వద్ద శానిటేషన్, క్లోరినేషన్ చేయించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో హెల్త్ సూపర్‌వైజర్ త్రినాథరావు, పీహెచ్ ఎన్‌ఎం నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌కు చవితి కళ

రణస్థలం: మండల కేంద్రంలోని మార్కెట్‌కు చవితి కళ కనిపించింది. వినాయక విగ్రహాలు, ఇతర పూజాసామగ్రి కొనుగోలు చేసేందుకు గ్రామాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలిరావడంతో కిటకిటలాడింది. ప్రధాన మార్కెట్లలో ప్రజలు బారులుదీరారు. పత్రి, పూలు, వినాయకున్ని అలంకరించేందుకు అవసరమైన సామగ్రి కొనుగోలు చేసేందుకు క్యూకట్టారు. ధరలు అమాంతం పెరిగాయి. వ్యాపారాలు బాగా జరగడంతో వ్యాపారులు ఆనందం వ్యక్తం చేశారు.

రైతులు సంఘటితం కావాలి

బొంతువలస(లావేరు) : రైతులు సంఘటితం కావాలని బెజ్జిపురం యూత్‌క్లబ్ డైరక్టర్ ఎం.ప్రసాదరావు అన్నారు. గురువారం బొంతువలసలో యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో రైతుక్లబ్ ఏర్పాటుకు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుక్లబ్‌లతో సాంకేతిక వ్యవసాయ విప్లవం సాధ్యపడుతుందన్నారు. సేంద్రియ సాగుతో ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా ఎదుగుదల సాధిస్తారన్నారు. యూత్ క్లబ్ సిబ్బంది లక్ష్మణరావు, శ్రీనివాసరావు, ఎల్.దుర్గారావు పాల్గొన్నారు.

పంపిణీకి సిద్ధంగా ఉద్యాన మొక్కలు

లావేరు : ఎచ్చెర్ల క్లస్టర్ పరిధిలోని లావేరు, ఎచ్చెర్ల, రణస్థలం, ఆమదాలవలసలో రైతులకు 7370 మామిడి, కొబ్బరి మొక్కలు పంపిణీ చేయనున్నామని వెలుగు ఎచ్చెర్ల క్లస్టర్ ఏరియా కో-ఆర్డినేటర్ భూషణం తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ఈ మొక్కలను ప్రభుత్వం బాపట్ల నుంచి తెప్పిస్తుందన్నారు. మొక్కలు వేసిన వారికి మూడేళ్లపాటు ఉపాధిహామీ పథకం ద్వారా నిర్వహణ ఖర్చులు చెల్లించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటసుబ్బయ్యనాయుడు, పీసీలు రమేష్, అసిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.



పంపిణీకి సిద్ధం చేస్తున్న మొక్కలు

ఆదర్శంగా మురపాక కేజీబీవీ

- సర్వశిక్ష అభియాన్ పీవో త్రినాథరావు

మురపాక(లావేరు) : మురపాక కేజీబీవీ పాఠశాల జిల్లాకే కాదు రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా సర్వశిక్ష అభియాన్ పీవో ఎస్.త్రినాథరావు అన్నారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా గురువారం మురపాక కేజీబీవీ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని 32 కేజీబీవీ పాఠశాలల్లో మొక్కలునాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రాష్ట్రంలో సుమారు 350 కేజీబీవీలుండగా వాటన్నింటికంటే మురపాక పాఠశాల ముందంజలో ఉందన్నారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బందిని అభినందించారు. గత విద్యాసంవత్సరంలో ఇక్కడ చదివిన ఏడుగురు విద్యార్థులకు ట్రిపుల్‌ఐటీలో సీట్లు రావడం సంతోషదాయకమని తెలిపారు. కస్తూర్బా పాఠశాలల ఆధ్వర్యంలో వచ్చే ఏడాది నుంచి జిల్లాలో ఏదో ఒక చోట జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని చెప్పారు. ఈ ఏడాది పదోతరగతిలో చదువుతున్న వారంతా 10కి 10 ఉత్తీర్ణత సాధించినట్లు అయితే మురపాకలోనే కళాశాల ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ పాఠదశాలను దత్తత తీసుకున్న మండల ప్రత్యేక ఆహ్వానితులు ఎం.సురేష్, సర్పంచ్ అల్లంశెట్టి రాధకు అభినందనలు తెలిపారు. అనంతరం



మురపాకలో మొక్కలు నాటుతున్న దృశ్యం

ఆయన పాఠశాల ఆవరణలో సాగుచేస్తున్న కూరగాయలను, తరగతి గదులన్నింటినీ సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.కిరణ్‌కుమార్, ఎంఈవో ఎల్.ఈశ్వరరావు, ఈవోఆర్‌డీ శ్యామలకుమారి, వీఆర్వో జి.శ్రీనివాసరావు, పాఠశాల ఎస్‌వో హైమావతి, గ్రామ పెద్దలు మంగయ్యమాస్టార్, జె.జనార్దనరావు, ఎస్‌కే బాషాసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను విరివిగా పెంచండి

లెంకటపేల (రణస్థలం): ప్రతిఒక్కరూ విరివిగా మొక్కలు పెంచాలని రావాడ సర్పంచ్ లెంకశ్యామలరావు, యువనేత నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు గురువారం కేజీబీవీలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనం-మనం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణం, రోడ్లకు ఇరువైపులా, ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను పెంచి, కాలుష్య నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. కేజీబీవీ ప్రాంగణంలో పాఠశాల సిబ్బంది పెంచిన మొక్కలను చూసి సంతృప్తి చుందారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో సౌమ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



రణస్థలం: కేజీబీవీలో మొక్కలు నాటుతున్న దృశ్యం

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఏపీటీఎఫ్ కృషి

జి.సిగడాం: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఏపీటీఎఫ్ ఎంతగానో కృషిచేస్తుందని ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు సీహెచ్‌ఆర్‌కే రంగారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పడాల అప్పన్నలు అన్నారు. గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన ఏపీటీఎఫ్‌ను ప్రతిఒక్కరూ బలోపేతం చేయాలన్నారు. ఏపీటీఎఫ్‌లో సభ్యులుగా చేర్పించేందుకు సంఘ నాయకులు కృషిచేయాలన్నారు. సమావేశంలో సంఘ నాయకులు బి.రమణమూర్తి, వి.వీరయ్య, బి.సత్యారావు, యు.రామారావు, ఎం.సురేష్, మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రంగారావు

వీఆర్‌ఏలపై నిర్లక్ష్య ధోరణి తగదు



ఆందోళన చేస్తున్న వీఆర్‌ఏలు

రణస్థలం: రెవెన్యూ శాఖలో కీలక సేవలందిస్తున్న వీఆర్‌ఏల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని వీఆర్‌ఏల సంఘం ప్రతినిధులు సీతప్పడు, అప్పయ్య, సన్యాసమ్మ, టి.పాపారావు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని... కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని... ఉద్యోగభద్ర కల్పించాలని... కారుణ్య నియామకాలకు అవకాశమివ్వాలని డిమాండ్ చేశారు.

రవాణా సౌకర్యం కల్పించండి

అజ్జరాం(ఎచ్చెర్ల): కుప్పిలి మోడల్ స్కూల్‌కు వెళ్లేందుకు రవాణా సౌకర్యం కల్పించాలని అజ్జరాం పంచాయతీ దారపువానిపేట గ్రామస్థులు కోరుతున్నారు. దారపువానిపేట గ్రామంలో గురువారం హెల్పింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ గ్రామం నుంచి 45 మంది విద్యార్థులు కుప్పిలి మోడల్ స్కూల్‌కు వెళ్తున్నారని, సరైన రవాణా సౌకర్యంలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రానికి శాశ్వత భవనం నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ కార్యదర్శి గురుగుబెల్లి నర్సింహమూర్తి మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాల్సి ఉందన్నారు. ప్రీ స్కూల్‌లో విద్యనభ్యసిస్తున్న 21 మంది పిల్లలున్న అంగన్‌వాడీ కేంద్రానికి శాశ్వత భవనాన్ని నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సంయుక్త కార్యదర్శి తాండ్ర సునీల్, సంస్థ ప్రతినిధులు లక్ష్మి, పట్టాభి, గ్రామ సంఘం సభ్యులు నాయన రమణమ్మ, రాజ్యలక్ష్మి, యామిని, సునీత, సురేష్, రమేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దారపువానిపేట గ్రామస్థులు

ఐటీఐ మూడో విడత కౌన్సెలింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఎచ్చెర్ల: జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో మిగిలిన ఉన్న సీట్ల భర్తీకి మూడో విడత కౌన్సెలింగ్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా కన్వీనర్, ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ కెప్టెన్ ఎస్.రామకృష్ణ గురువారం తెలిపారు. ఈ నెల 28 వరకు దరఖాస్తులు విక్రయం, స్వీకరణ జరుగుతుందన్నారు. జిల్లాలోని ఏ ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో సీటు కోరుకుంటున్నారో దరఖాస్తు చేయాలని సూచించారు. ప్రభుత్వ ఐటీఐల్లో సీట్ల భర్తీకి ఈ నెల 30న, ప్రైవేటు ఐటీఐల్లో సీట్ల భర్తీ ఈ నెల 31న అదే ఐటీఐల్లో కౌన్సెలింగ్ నిర్వహిస్తామని చెప్పారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులకు ప్రత్యేకించి మెసేజ్‌లు ఇస్తామన్నారు.

బీ ఫార్మసీలో శతశాతం సీట్ల కేటాయింపు

ఎచ్చెర్ల: ఎంసెట్ బైపీసీ స్ట్రీమ్‌లో బీ ఫార్మసీ రెండో విడత సీట్ల కేటాయింపు వివరాలను గురువారం కన్వీనర్ ప్రకటించారు. శివానీ ఫార్మసీ కళాశాలలో 68, వెంకటేశ్వరలో 68, ఫార్మా డీలో 16 సీట్లు శతశాతం కేటాయింపులు జరిగాయి.

మట్టి వినాయకులనే పూజించాలని ర్యాలీ

జి.సిగడాం/రణస్థలం: మట్టి విగ్రహాలనే వినియోగించాలని కోరుతూ నాగులవలస, జి.సిగడాంల్లో గురువారం విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా రణస్థలంలో సూర్యా స్కూల్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీరాములు, ఎంపీడీవో కుమార్‌పట్నాయిక్, ఎంఈవో త్రినాథరావు పాఠశాల కరస్పాండెంట్ సీహెచ్‌వీ వెంకటరావు, సత్యమణి తదితరులు పాల్గొన్నారు.

పొందూరులో భారీ వర్షం

పొందూరు: పొందూరులో గురువారం భారీ వర్షం కురిసింది. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో రోడ్లపైకి భారీగా నీరు చేరింది. రాపాక గ్రామంలో రోడ్డుపైన రెండు అడుగుల మేర నీరు నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. అలాగే విద్యుత్ సరఫరాకు స్వల్ప అంతరాయం కలిగింది.



రోడ్డుపై నిలిచిపోయిన వర్షం నీరు

శంకుస్థాపన దశలోనే..

● అటకెక్కిన మహిళా సమాక్య సంఘ భవన నిర్మాణ పనులు

● పదేళ్లు గడుస్తున్నా స్పందించని అధికారులు

దూసి (ఆమదాలవలస రూరల్): మండలంలోని దూసి గ్రామంలో మహిళా సమాక్య సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి పదేళ్లు గడుస్తున్నా పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉన్నాయి. 2007లో అప్పటి ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి దూసిపేట పంచాయతీలో మహిళ సమాక్య భవనం నిర్మాణానికి ఎన్ఆర్‌జీఎస్ నిధులతో శంకుస్థాపన చేశారు. అధికారులు, పాలకులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆభవన నిర్మాణం శంకుస్థాపన దశలోనే నిలిచిపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



భవన నిర్మాణానికి వేసిన శిలాఫలకం

వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేయండి



ధర్నాలో పాల్గొన్న వీఆర్ఏలు

ఆమదాలవలస రూరల్: తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసినట్లే వీఆర్ఏలకు పేస్కేల్ అమలు చేయాలని వీఆర్ఏల సంఘ అధ్యక్షుడు బండి రాజులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు గురువారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్ల రేషన్‌కార్డుకు వీఆర్ఏలను అర్హులుగా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగినవారికి అంటెండర్లుగా, నైట్‌వాచ్ మెన్‌లుగా పదోన్నతి కల్పించాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని, లేకుంటే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్.త్రినాథరావు, కార్యదర్శి రాజేశ్వరరావు, సురేష్, ఎస్.రామారావు, గోవిందరావు, ఎస్.సరస్వతి, శ్రీదేవి, రాజులు పాల్గొన్నారు.

చెట్లే మానవాళి మనుగడకు రక్షణ కవచాలు

ఆమదాలవలస రూరల్: చెట్లు మానవాళి మనుగడకు రక్షణ కవచాలని ఇన్‌చార్జి ఎంపీడీవో ఎంఎ హాబీబ్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఏపీఎం జి.నారాయణరావు అధ్యక్షతన గురువారం వనం-మనం కార్యక్రమంలో భాగంగా మొక్కల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో వాటి సంరక్షణ కూడా అంతే బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎంఎస్ అధ్యక్షురాలు పేడాడ గోవిందమ్మ, సర్పంచ్ జోగి చంద్రశేఖర్, బొడ్డేపల్లి మల్లేశ్వరరావు, కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పొందూరు: మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని ఆర్‌వీఎం ఈఈ పి.సుగుణాకరరావు అన్నారు. మండలంలోని లోలుగు కేజీబీవీ పాఠశాలలో గురువారం నిర్వహించిన వనం-మనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మొక్కలునాటి కాలుష్యం నుంచి పర్యావరణాన్ని కాపాడాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారిణి ఎస్.సుధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మొక్కలు పంపిణీ చేస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీవో హాబీబ్

సేవలతో ఉపాధ్యాయులకు గుర్తింపు



బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

పొందూరు: విద్యార్థులకు అందించిన సేవలే ఉపాధ్యాయులకు గుర్తింపును తీసుకువస్తాయని ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఎంఈవో రామ్మోహనరావు అన్నారు. మండలంలోని తండ్యాం పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఎం.రమణారావు, రామకృష్ణలను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ నర్సింగరావు, ఎంపీటీసీ సభ్యుడు భాస్కరరావు, ప్రధానోపాధ్యాయుడు టి.మురళీ మోహనరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు.

గణనాథుడి పూజకు వేళాయె..

వాడవాడలా ఉత్సవాలకు సర్వం సిద్ధం

ఆమదాలవలస/రూరల్: ఆది దేవుడైన గణనాథుడికి పూజలు అందించేందుకు పల్లె ప్రజలు సిద్ధమయ్యారు. శుక్రవారం నుంచి ప్రారంభమైన గణనాథుడి ఉత్సవాలతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది. ఉత్సవాల్లో శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా పోలీసులు కమిటీ సభ్యులకు ముందుగానే పలు సూచనలు చేశారు.

వ్యాస రచన పోటీలు..

పట్టణంలోని పూజారి పేటలో వినాయక ఉత్సవాలను పురస్కరించుకుని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన 200 విద్యార్థులు పాల్గొన్నారు. వీరికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు ఎంపిక చేసి బహుమతులు అందిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.





పొందూరులో మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న దృశ్యం, విగ్రహాల తయారీ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

మార్కెట్‌కు చవితి శోభ...

వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని ఆమదాలవలస మార్కెట్ గురువారం కొత్త శోభ సంతరించుకుంది. మార్కెట్‌లో వినాయక ప్రతిమలు, పత్రి, వ్రత పుస్తకాలు, పళ్ల బండ్లుతో రహదారి కళకళ లాడింది. మార్కెట్‌లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ముందుగానే పోలీసులు మార్కెట్‌లో వన్‌వే ఏర్పాటు చేశారు.

ఉచితంగా మట్టి విగ్రహాల పంపిణీ

పొందూరు: మండలంలోని కింతలి గ్రామంలో సర్పంచ్ దవళ గణపతి గురువారం మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ మట్టి విగ్రహాలను ఉచితంగా అందించారు.

విగ్రహాల తయారీ పోటీలు..

పొందూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మట్టి విగ్రహాల తయారీ పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా మట్టి విగ్రహాల ఆవశ్యకతను ఉపాధ్యాయులు వివరించారు. ఈ పోటీల్లో 300 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.





ఆమదాలవలసలో వ్యాస రచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం, కళకళలాడుతున్న మార్కెట్

ఆసుపత్రి ఇలా.. సేవలు ఎలా?



నీటిలో మునిగిన పశు వైద్యశాల

పొందూరు: మండలంలోని రాపాక గ్రామంలో పశువైద్యశాల దుస్థితి అధ్వానంగా ఉంది. వర్షం పడిందంటే చాలు ఆసుపత్రి మూడడుగుల నీటిలో మునిగిపోతుంది. ఏ సేవలు అందే పరిస్థితి ఉండదు. దశాబ్ద కాలంగా ఇదే పరిస్థితి. ఇటీవల ఈ రహదారి మరింత ఎత్తు పెరగడంతో భవనం మరింత కిందకు వెళ్లిపోయింది. చిన్న వర్షానికే నీటిలో మునిగిపోయే ఆసుపత్రి.. గురువారం భారీ వర్షం కురవడంతో మొత్తం నీటిలో మునిగిపోయింది.

చవితి ఉత్సవాల్లో నిబంధనలు పాటించండి

ఆమదాలవలస: పట్టణం, గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు చేపడుతున్న నిర్వాహకులు పోలీసుల అనుమతి పొందాలని సీఐ డి.నవీన్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిటీ సభ్యులు మండపాల ఏర్పాటు, నిమజ్జన వివరాలను పూర్తిగా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మండపాల వద్ద రెండు బాక్సులు మాత్రమే ఉండాలని, రాత్రి ఏడు గంటల వరకు మాత్రమే భక్తి గీతాలు పాడించాలని సూచించారు. విద్యుత్ అలంకరణ కూడ నిబంధనలకు లోబడి ఉండాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. వీటిని అతిక్రమించిన కమిటీ సభ్యులపై కేసులు నమోదు చేస్తామన్నారు.

న్యాయవాదుల విధులు బహిష్కరణ

ఆమదాలవలస: 2012 సంవత్సరం లోపు పెండింగ్ ఉన్న కేసులు సత్వరమే పరిష్కరించాలన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలని ఆమదాలవలస బార్ అసోసియేషన్ న్యాయవాదులు గురువారం విధులు బహిష్కరించారు. రాష్ట్ర బార్ అసోసియేషన్ పిలుపు మేరకు రెండు రోజులుగా న్యాయవాదులు విధులను బహిష్కరించారు. కార్యక్ర మంలో ఐలు నాయకుడు బొడ్డేపల్లి మోహనరావు, సీనియర్ న్యాయవాదులు పేడాడ సన్యాసప్పారావు, కింతలి త్రినాథరావు, తమ్మినేని అన్నంనాయుడు, వి.రమణమూర్తి, అల్లాడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



విధులు బహిష్కరించిన న్యాయవాదులు

బ్రాహ్మణులకు 'కాశ్యప్' చేయూత

ఆమదాలవలస: కాశ్యప్ పథకం కింద వృద్ధులైన బ్రాహ్మణ కుటుంబాలకు ఏపీ బ్రాహ్మణ వేల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా పింఛన్లు మంజూరుకు చేస్తామని బ్రాహ్మణ కార్పొరేషన్ నియోజకవర్గ సమన్వయకర్త ఐవీఎస్ సుబ్రమణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రాహ్మణ కుటుంబాల్లో 60 ఏళ్ళు నిండిన వృద్ధులు, 14 సంవత్సరాల అనాథ పిల్లలకు, వితంతువులకు, దివ్యాంగులు ఈనెల 31వతేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు మెయిన్ రోడ్డు శివాలయం ఎదురుగా ఉన్న శ్రీ విజయలక్ష్మి టైపు ఇనుస్ట్యూట్‌లోగాని వెబ్‌సెట్‌లో గాని సంప్రదించాలని ఆయన కోరారు.

బాబా మందిరాల్లో ప్రత్యేక పూజలు

బూరవెల్లి(గార) : మండలంలోని షిర్డీ సాయిబాబా మందిరాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బూరవెల్లిలో నూతనంగా నిర్మించిన మందిరంలో వేకు వజాము నుంచే భక్తులు బాబాను దర్శనానికి బారులు దీరారు. బాబాకు అభిషేకం, విశేష పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ చేపట్టారు. బోరవానిపేట, అంబళ్లవలస, కొయ్యానపేట,వమరవెల్లి, గొర్లెవానిపేట, కళింగపట్నం, బందరువానిపేట, పోగాగువానిపేట తదితర గ్రామాల్లోని మందిరాల్లో పూజలు చేపట్టారు.



నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

సుప్రీంకోర్టు ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలి

శ్రీకాకుళం లీగల్ : కేసుల సత్వర పరిష్కారం పేరుతో సుప్రీంకోర్టు జారీచేసిన ఉత్తర్వులపై క్షేత్రస్థాయి పరిశీలన అవసరమని జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపు సత్యనారాయణ అన్నారు. జిల్లాకోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు చేస్తున్న సమ్మె గురువారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి ఆలోచన లేకుండా జారీ చేసిన ఈ ఉత్తర్వుల వల్ల న్యాయవాదులు ఎంతో మానసిక ఒత్తిడికి గురవుతారన్నారు. తక్షణం వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కడగల రాంబాబునాయుడు, కోశాధికారి తాళి లక్ష్మణరావు, త్రిపురాన వరప్రసాద్, మాజీ అధ్యక్షులు వాన కృష్ణచంద్, ఎన్ని సూర్యారావు, గంగు కృష్ణారావు, సీనియర్ న్యాయవాదులు చింతపల్లి సూర్యనారాయణ, జల్లు తిరుపతిరావు, సాధు శివన్నారాయణ, సంధ్యారాణి, రేవతి, భువనేశ్వరరావు, ప్రతాప్‌చంద్ర, పాడి సీతంనాయుడు, కూన అన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రోణంకి గోపాలకృష్ణను స్ఫూర్తిగా తీసుకోండి

అంపోలు(గార) : జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేసిన ఐఏఎస్ టాపర్ రోణంకి గోపాలకృష్ణను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని సర్పంచ్ గొండు వెంకటరమణమూర్తి పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో గోపాలకృష్ణను సన్మానించారు. సర్పంచ్ వెంకటరమణమూర్తి మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని గోపాలకృష్ణ నిరూపించారన్నారు. గోపాలకృష్ణ మాట్లాడుతూ లక్ష్యం నిర్దేశించుకోవాలని...లక్ష్యంలో స్పష్టత ఉండాలన్నారు. ప్రణాళికాబద్ధంగా క్రమశిక్షణతో చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు గొండు అచ్యుతరావు, చేనేత సహకార సంఘం అధ్యక్షులు కాశిన ప్రసాదరావు, ఎంఈవో మామిడి భాస్కరరావు, జడ్పీ హైస్కూల్ హెచ్ఎం జి.దయానందకుమార్, పెంట శివరామకృష్ణ పాల్గొన్నారు.

చంద్రన్న బీమా పరిహారం పంపిణీ

శ్రీకూర్మం(గార) : శ్రీకూర్మం పంచాయతీ చుక్కపేట గ్రామానికి చెందిన జీరు రామారావు ఇటీవల చనిపోవడంతో ఆయన భార్య లచ్చుపుకు చంద్రన్నబీమా పరిహారం కింద రూ. 5 వేలు నగదును తక్షణ సహాయంగా అందజేశారు. సర్పంచ్ బరాటం రామశేషు, అరసవెల్లి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వీఎస్ గిరి, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ మైగాపు ప్రభాకరరావు, ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి గోర సురేష్, ఎంపీటీసీ సభ్యులు కోరాడ వెంకటరావు, బీమా మిత్ర లావణ్య తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయండి

గార : మట్టి విగ్రహాలను ఏర్పాటుచేసి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని గార జడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఎస్.దాలయ్య కోరారు. ఏపీ మహిళా సమత సొసైటీ ఆధ్వర్యంలో గురువారం గారలో ర్యాలీ నిర్వహించారు. రసాయన రంగులను వాడడం వల్ల కలిగే అనార్థలు గురించి ర్యాలీలో నినాదాలు చేశారు. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధి కల్యాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల గుర్తింపు టీడీపీ ఘనతే

శ్రీకాకుళం రూరల్ : ఆర్ఎంపీలను పారామెడికల్ సిబ్బందిగా గుర్తించింది టీడీపీ ప్రభుత్వమేనని మండల తెలుగు యువత అధ్యక్షులు, ఆర్ఎంపీ వైద్యుల జిల్లా ప్రచార కార్యదర్శి పంగ రమేష్ అన్నారు. గురువారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి కామినేని శ్రీనివాస్, ఎమ్మెల్సీ వీడీ జనార్దన్, ఏపీ రాయపాటి సాంబశివరావు, గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజాసిద్ధార్థల కృషితో 40ఏళ్ల పోరాటానికి ఫలితం లభించిందన్నారు.



పంగ రమేష్

చిన్నపాటి గాలులు వీసినా...చిరుజల్లులు పడినా మత్స్యకార గ్రామాలు అంధకారంలో ఉండాల్సిందే. రోజుల తరబడి విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు నోచుకోకపోవడంతో మత్స్యకారులు పడే బాధ అంతాఇంతా కాదు. ఎప్పుడు సరఫరా ఉంటుందో..ఎప్పుడు ఉండదో తెలియక తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. వీరి వెతలను గమనించిన ప్రభుత్వం కళింగపట్నంలో సబ్‌స్టేషన్ నిర్మాణానికి శ్రీకారంచుట్టింది. యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతుండడం...మరికొద్ది రోజుల్లో అందుబాటులోకి రానుండడంతో కష్టాలు తీరుతాయని మత్స్యకార గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



కీలకమైన ట్రాన్స్‌ఫార్మర్లు అమర్చిన దృశ్యం

తీరనున్న..

విద్యుత్ వెతలు..!

చురుగ్గా సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు
త్వరగా పూర్తిచేయాలని మత్స్యకారుల వినతి

(గార)

కళింగపట్నం, కె.మత్స్యలేశం, బందరువానిపేట, తోణంగి, వమరవిల్లి, బచ్చుపేట తదితర తీర గ్రామాల వారి విద్యుత్ సమస్యలు తీరనున్నాయి. ప్రస్తుతం తూలుగు సబ్‌స్టేషన్ నుంచి ఈ ప్రాంతానికి విద్యుత్ సరఫరా జరుగుతోంది. తుఫాన్లు, వరదలు, ఇతర ప్రకృతి వైపరీత్యాల సమయంలో తీర గ్రామాల్లో తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. ఈ నేపథ్యంలో కళింగపట్నంలో నూతనంగా 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను నిర్మిస్తున్నారు. దీనదయాల్ ఉపాధ్యాయ గ్రామీణ యోజన పథకం ద్వారా రూ.1.89కోట్ల వ్యయంతో ఈ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. పదినెలల కిందట ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, ఎంపీ రామ్మోహన్‌నాయుడు విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.గార సమీపం నుంచి కళింగపట్నం వరకూ ప్రత్యేకంగా విద్యుత్ లైన్ వేశారు. సబ్‌స్టేషన్ కార్యాలయం, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, ఇతర పనులు జరుగుతున్నాయి. మరోకొద్ది నెల్లలో ఈ సబ్‌స్టేషన్ ప్రారంభించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే విద్యుత్ వెతలు తీరుతాయని మత్స్యకారులు భావిస్తున్నారు.



చురుగ్గా జరుగుతున్న సబ్‌స్టేషన్ పనులు

• ఫలించిన ఎదురుచూపులు



వర్షాకాలంలో తీర గ్రామాల్లో విద్యుత్ సమస్యలు అన్నీఇన్నీ కావు. చిన్నపాటి గాలులకు, చిరు జల్లులకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుంటుంది.సబ్‌స్టేషన్ నిర్మాణ పనులతో సమస్య పరిష్కారమవుతుంది.

కృష్ణమూర్తి, సర్పంచ్, కళింగపట్నం

• త్వరగా పనులు పూర్తిచేయాలి



తుఫాన్లు, వర్షాకాలంలో మత్స్యకారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యేవారు.ప్రభుత్వం మత్స్యకారుల గోడును విని సబ్‌స్టేషన్ నిర్మాణం చేపడుతుండడం హర్షించదగ్గ పరిణామం. పనులు త్వరగతిన పూర్తిచేసి సేవలు అందుబాటులోకి తేవాలి.

జేసీ దేవదాస్,
మండల కోఆప్షన్‌సభ్యులు

అవినీతిపై పోలీసులకు ఫిర్యాదు చేయండి

• మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ



మాట్లాడుతున్న అప్పలసూర్యనారాయణ

శ్రీకాకుళం సిటీ: తమ కుటుంబం పేరు చెప్పుకొని ఎవరైనా అవినీతికి పాల్పడినా, అధికారులను బెదిరించినా వెంటనే పోలీసులకు ఫిర్యాదుచేయాలని మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ సూచించారు. గురువారం అరసవల్లిలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజల విశ్వసనీయతతోనే తాను నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, ప్రస్తుతం సతీమణి గుండ లక్ష్మీదేవి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారని చెప్పారు. సమావేశంలో టీడీపీ నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చిట్టి నాగభూషణం, రోణంకి మల్లేశ్వరరావు, కెల్ల కొండలరావు, బుర్రి మధు, ప్రధాన విజయరాం, పేర్ల ప్రకాష్ పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయం

శ్రీకాకుళం సిటీ: అన్నివర్గాల ప్రజలను అభివృద్ధిలో నడిపించడమే చంద్రబాబు ఉద్దేశ్యమని టీడీపీ నగరపార్టీ అధ్యక్షుడు మాదారపు వెంకటేష్ పేర్కొన్నారు. నగరంలోని 24వ డివిజన్ మహలక్ష్మీనగర్ కాలనీలో ఇటీవల మరణించిన శకుంతలమ్మ భర్త బోయిన నారాయణరావుకు చంద్రన్నబీమా ఆర్థికసాయాన్ని గురువారం వెంకటేష్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకంతో పేద కుటుంబాలకు ఆర్థికసాయం అందుతుందన్నారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌ఛార్జ్ సిరిపురం భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి గొర్లె వెంకటరమణ, హరి, పద్మ, మణి తదితరులు పాల్గొన్నారు.

తలాక్‌పై సుప్రీం తీర్పు హర్షణీయం

డైఅండ్‌నైట్ జంక్షన్:తలాక్‌పై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయమని... మహిళల్లో ఆత్మస్థైర్యం పెంపొందుతుందని బీజేపీ మహిళా మోర్చ అధ్యక్షురాలు గంగు శ్రీదేవి అన్నారు. సంవత్సరాలుగా పోరాడుతున్న ముస్లిం మహిళలకు ఈ తీర్పుతో ఓదార్పు లభించిందన్నారు. దేశంలో అన్ని వర్గాల క్షేమం కోరేది బీజేపీ మాత్రమేనని అన్నారు. న్యాయస్థానం తీర్పుపై హర్షం వ్యక్తం చేసిన వారిలో మహిళా మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి భాగ్యలక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు కద్దాల ఈశ్వరమ్మ, తమరాపు రాజేశ్వరి, చల్లా శ్రీలత, అహల్య, చింతపల్లి విజయ ఉన్నారు.

బాల్య వివాహాలను నియంత్రించండి

శ్రీకాకుళం రూరల్ : బాల్య వివాహాలు నేరమని.. చేస్తే కఠినచర్యలు తప్పవని చైల్డ్‌లైన్ ప్రతినిధి శ్రీలక్ష్మి అన్నారు. చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో గురువారం కేజీబీవీ విద్యాలయంలో బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో సర్పంచ్ జీవీ రమణమూర్తినాయుడు మొక్కలు నాటారు. మొక్కలు నాటడమే కాకుండా సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. మొక్కల పెంపకాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలని మండల తెలుగు యువత అధ్యక్షులు పంగ రమేష్ పిలుపునిచ్చారు. కేజీబీవీ ప్రత్యేకాధికారి లలితతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న శ్రీలక్ష్మి

నాలుగు పాఠశాలల్లో బోర్లకు ప్రతిపాదన

వీరఘట్టం: మండలంలో నాలుగు పాఠశాలల ఆవరణల్లో బోర్ల ఏర్పాటుకు ప్రతి పాదనలు పంపినట్లు సర్వ శిక్షా అభియాన్ సైట్ ఇంజినీర్ కె.రాజారావు తెలిపారు. గురు వారం విలేఖరులతో మాట్లాడుతూ.. వీరఘట్టం బీసీ కాలనీ, డెప్పివలస, ఎంవీపురం, కేజీ బీవీ పాఠశాలల ఆవరణల్లో వీటిని ఏర్పాటు చేస్తామన్నారు.

అలాగే రూ.5 లక్షల అంచనా వ్యయంతో వండువ, డెప్పివలస, తెట్టంగి పాఠశాలలు, వీరఘట్టం రెగ్యులర్ పాఠశాల భవనాల మరమ్మతులకు ప్రతిపాదనలు చేశామన్నారు.

మార్కెట్‌కు చవితి శోభ

● తరలి వచ్చిన ప్రజానీకం

పాలకొండ టౌన్: వినాయక చవితి వస్తోందంటే చాలు చిన్న నుంచి పెద్ద వరకు వయసుతో పనిలేకుండా అందరిలో ఒకటే ఉత్సాహం.. గణనాథుని ప్రతిష్ఠించి నవరాత్రులు నిర్వహించేందుకు ఆరాటపడతారు.. బృందాలుగా ఏర్పడి గణపతి ఉత్సవాలు నిర్వహించేందుకు మందిరాల ఏర్పాటు, విగ్రహాల తయారీ, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తారు.. పట్టణంలో ఆ సందడి వచ్చేసింది.. శుక్రవారం విఘ్న వినాయకులను ఏర్పాటు చేసి పూజించేందుకు వస్తువుల కొనుగోలుతో మార్కెట్ కిటకిటలాడింది.. తొలి పూజను అన్ని వర్గాల వారు ఘనంగా నిర్వహించేందుకు కొనుగోలుదారులతో దుకాణాలన్నీ కిటకిటలాడాయి. పాలకొండ పట్టణంతో పాటు మండలంలో పలు గ్రామల నుంచి వినాయక బొమ్మలు, పువ్వులు, పండ్లు, ఇతర వస్తువులు కొనుగోలుకు అధిక సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు.. దీంతో ప్రధాన మార్గాలతో పాటు దుకాణాలు, మార్కెట్ ఇసుక వేస్తే రాలనట్లు తయారైంది. ఉదయం నుంచి వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా మార్కెట్‌లో తమకు అవసరమైన వస్తుసామగ్రి కొనుగోలు చేసుకున్నారు. పట్టణంతోపాటు పలు గ్రామాల్లో ప్రతి సెంటర్‌లో భారీ వినాయక విగ్రహాలను నెలకొల్పి నవరాత్రి ఉత్సవాలను చేపట్టేందుకు యువత సిద్ధమయ్యారు. ఉత్సవ కమిటీలు చందాలను వసూలు చేసి ఉత్సవాలను నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. భారీ గణనాథులు ఇప్పటికే ఆయా మండ పాలకు తరలించారు.



కిటకిటలాడుతున్న మార్కెట్



పూజకు తరలివెళ్తున్న భారీ వినాయక విగ్రహం

ధరలూ అధికమే..

ఉత్సవాలకు ఏ వస్తువు కొనుగోలు చేద్దామన్నా వాటి ధరలు సామాన్యునికి అందు బాటులో ఉండడం లేదు. అయినా తప్పని సరి పరిస్థితుల్లో అప్పులు చేసి మరీ కొనుగోలు చేసుకుంటున్నారు. వినాయక బొమ్మలు రూ.10 నుంచి రూ.20 వేల వరకు అందుబాటులో ఉన్నాయి. ఈ ఏడాది చిన్న మట్టి విగ్రహాలను స్వచ్ఛంద సంస్థలు, విద్యా సంస్థలు, యువ జన సంఘాలు ఉచితంగా పంపిణీ చేయడంతో వ్యాపారులు అమ్మకా నికి ఉంచిన విగ్ర హాలు కొంతమేర చెల్ల లేదు. పండ్ల ధరలు కూడా ఆకాశాన్నంటాయి.

గణనాథునికి ఇష్టమైన వెలగ కాయ, బత్తాయి, ఆపిల్, ద్రాక్ష, అరటిపండ్లు, కొబ్బరి కాయలు తదితరాల ధరలు ఎక్కువ గానే ఉన్నాయని పలువురు చెబుతున్నారు. పూజా కార్యక్రమంలో విధిగా విని యోగించే బంతి, చామంతి, గులాబి, కనకాంబరాలు తదితర పువ్వుల ధరలు ఎక్కువగానే ఉన్నాయి. మారేడు దళాలు, కలువపువ్వులు, ఉసిరిక పత్రి తదితర రకాల పత్రులు కూడా కట్టలుగా కట్టి విక్రయించారు.

మట్టి ప్రతిమలపై అవగాహన ర్యాలీ



విద్యార్థినులు తయారు చేసిన మట్టి విగ్రహాలు

వీరఘట్టం: మట్టి వినాయక విగ్రహాలకు పూజించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలో హైస్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి దోహదం చేస్తుందని నినాదాలు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ రామారావుకు మట్టి విగ్రహాన్ని అందజేశారు. ఈసందర్భంగా జీవశాస్త్ర ఉపాధ్యాయుడు మరిచర్ల అప్పలనాయుడు మాట్లాడుతూ.. మట్టి విగ్రహాల ప్రాధాన్యతను వివరించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి విఘాతం కలుగుతుందన్నారు. ఈ విగ్రహాలు నీటిలో కరగకుండా ఉండడం వల్ల నీరు కలుషితం అవుతుందన్నారు. అందువల్ల మట్టి గణపతులకు పూజించాలని కోరారు. కార్యక్రమం లో హెచ్‌ఎం ఎంవీ నర్సింగరావు, పీడీ ఎస్. ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయులు నగేష్, లలితకుమారి, సుధీర్, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాల పంపిణీ

సీతంపేట రూరల్: హడ్డుబంగి ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు తయారు చేసిన మట్టి వినాయక విగ్రహాలను గ్రామస్థులకు గురువారం పంపిణీ చేశారు. మట్టి వినాయక విగ్రహాలకు పూజించాలని కోరుతూ హడ్డుబంగి, జామితోట, బంగిగూడ గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. 500 వరకు మట్టి విగ్రహాలను అందజేశారు. రెండేళ్లుగా పాఠశాల విద్యార్థినులు మట్టి విగ్రహాలను తయారు చేసి గ్రామస్థులకు అందజేస్తున్నారని హెచ్‌ఎం లిల్లీరాణి తెలిపారు.



ఎస్‌ఐకి మట్టి విగ్రహాన్ని అందిస్తున్న ఉపాధ్యాయులు

2న జిల్లా స్థాయి భజన పోటీలు

పాలకొండ రూరల్: సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సెప్టెంబరు 2న జిల్లాస్థాయి భజన పోటీలు నిర్వహిస్తున్నట్టు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పల్లా కొండలరావు తెలిపారు. ఆసక్తి ఉన్న బృందాలు ఆరోజున హాజరుకావాలన్నారు. ప్రథమ బహుమతి రూ.3 వేలు, ద్వితీయ రూ.2 వేలు, తృతీయ రూ.1000 నగదు పురస్కారాలను అందిస్తామని చెప్పారు.

వ్యాక్సిన్ అమలు లక్ష్యం సాధిస్తాం

సీతంపేట రూరల్: ఎంఆర్ వ్యాక్సిన్ అమలులో ప్రథమస్థానంలో నిలుస్తామని ఐటీడీఏ డిప్యూటీ డీఈవో డాక్టర్ నరేష్ తెలిపారు. ఈనెల 21న 'ఆంధ్రజ్యోతి'లో 'ఎంఆర్ వ్యాక్సిన్‌కు గిరిజనుల ఎదురుచూపు' అనే శీర్షికతో వచ్చిన కథనానికి ఆయన స్పందించారు. ఐటీడీఏ పరిధిలో 1.58 లక్షల మందికి ఈ వ్యాక్సిన్లులక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటి వరకు 90 శాతం వేయడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 8 నాటికి శతశాతం వేస్తామన్నారు.

సినిమాలు

పాలకొండ

శ్రీరామ-నేనే రాజు నేనే మంత్రి
శ్రీవెంకటగౌరి- జయ జానకి నాయక

వీరఘట్టం

బీఎంఆర్- జయ జానకి నాయక

పీవో సుడిగాలి పర్యటన

సీతంపేట: ఏజెన్సీ ప్రాంతంలో పలు గిరిజన గ్రామాల్లో ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ గురువారం సుడిగాలి పర్యటన చేసి అభివృద్ధి పనులను పరిశీలించారు. తాబేళ్లవలస, కీసరజోడు, చినబగ్గ గ్రామాల్లో గిరిజన మత్స్యకారులకు 17 వేల చేప పిల్లలను పంపిణీ చేశారు. చిన బగ్గలో పౌల్ట్రీ యూనిట్‌ను ప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పంపిణీ చేయాలన్నారు. తాబేళ్లవలసలో వెలుగు ద్వారా సీసీడీపీ నిధుల నుంచి కోడి పిల్లలను పంపిణీ చేశారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే అనేక రోడ్లు మంజూరు చేశామన్నారు. డిసెంబర్ నెలాఖరు నాటికి అన్ని గ్రామాలకు రహదారుల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. కీసరజోడు, దిగువకలువరాయి గ్రామాల్లో రోడ్లకు ఇరు వైపులా నాటిన మొక్కలను పరిశీలించారు. కార్యక్ర మంలో వెలుగు ఏపీడీ విజయ్‌కుమార్, ఏపీఎం ఉషశ్రీ, డీపీఎం నారాయణరావు, ఏపీఎం ప్రసాదరావు, వెలుగు సీసీలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.



గిరిజనులకు కోళ్లను పంపిణీ చేస్తున్న పీవో

పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

పాలకొండ రూరల్: పట్టణ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్టు చైర్‌పర్సన్ పల్లా విజయనిర్మల పేర్కొన్నారు. స్థానిక నగరపంచాయతీ కార్యాలయంలో గురువారం పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పట్టణ ప్రజలకు అవసరమైన తాగునీటి కల్పన, పారిశుధ్య నిర్వహణ తదితర పనులపై వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అపడమిక్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని పారిశుధ్యం మెరుగుకు స్పెషల్‌డ్రైవ్ చేపట్టాలన్నారు. అన్ని వార్డులకు సమాన ప్రాతిపదికన అభి వృద్ధి నిధులను మంజూరు చేశామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 3వ వార్డు లో సీసీ రోడ్డు, కాలువల నిర్మాణానికి రూ.2 లక్షల మేర నిధులు మంజూరుకు, పట్టణం లోని సామూహిక మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. సమావేశంలో కమీషనర్ పి.బాలాజీప్రసాద్, వైస్ చైర్‌పర్సన్ ఎస్.చూడా మణి, అభివృద్ధి కమిటీ సమన్వయకర్త పల్లా కొండలరావు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ విజయనిర్మల

ప్రజలకు మెరుగైన సేవలందించండి

పాలకొండ టౌన్: డివిజన్‌లో అన్ని గ్రామాల ప్రజలకు రెవెన్యూ శాఖ పరంగా సక్రమంగా సేవలు అందించాలని ఆర్డీవో ఆర్.గున్నయ్య ఆదేశించారు. గురువారం తన కార్యాలయంలో తహసీ ల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'రైతు సేవలో రెవెన్యూశాఖ'లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. నాలా, నీటితీరువా వసూలుపై దృష్టిసారించాలని సూచించారు నిబంధ నల మేరకు సకాలంలో ధ్రువపత్రాలను అందించాలన్నారు. నిరంతరం ప్రజల సమస్య లపై స్పందించి వారి నుంచి మన్ననలు పొందాలన్నారు. రికార్డుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. సమావేశంలో ఏవో వీర్రాజు, డీఎస్‌వో లిల్లీపుష్పనాథం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో గున్నయ్య

నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించండి

పాలకొండ రూరల్: ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వీఆర్‌ఏలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఆ సంఘ నాయకులు జామి దుర్గారావు, వై.ప్రసాద్ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమస్యలపై ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. పనికి తగ్గ వేతనం అందించకపోవడం అన్యాయమన్నారు. ధర్నాలో ఎన్.లక్ష్మణ రావు, అప్పల స్వామి, సీహెచ్ రాంబాబు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న వీఆర్‌ఏలు

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయండి

నరసన్నపేట: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని డీఈవో ఆబోతుల ప్రభాకరరావు అన్నారు. శుక్రవారం స్థానిక బోర్డు పాఠశాలను ఆయన పరిశీలించారు. గతేడాది వలే ఈఏడాది ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేయాలన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో ప్రభాకరరావు

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

● కస్తుర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో మొక్కలు నాటే కార్యక్రమం ● ఉత్సాహంగా పాల్గొన్న నాయకులు



సారవకోట, పోలాకి.. గంగివలస, జలుమూరు కేజీబీవీల్లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

సారవకోట: మొక్కలు నాటి వాటిని సంరక్షించినప్పుడే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని టీడీపీ మండల అధ్యక్షుడు వరుదు రాఘవేంద్ర అన్నారు. స్థానిక కేజీబీవీలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. సుమారు వంద మొక్కలు నాటారు. ఈయనతో కేజీబీవీ ప్రత్యేకాధికారిణి అరుణనాయుడు, టీడీపీ ప్రచార కార్యదర్శి మెండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన టీడీపీ నాయకులు

స్థానిక కేజీబీవీ ప్రాంగణంలో టీడీపీ నాయకులు బుధవారం మొక్కలు నాటారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదు చిన్నికృష్ణంనాయుడు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి సురవరపు తిరుపతిరావు, పార్టీ నాయకులు చిన్నాల మాధవరావు, పట్ట ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గంగివలస(పోలాకి): మొక్కలునాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని గంగివలస సర్పంచ్ బంకా చక్రధర్ సూచించారు. స్థానిక కేజీబీవీ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించి మొక్కలు నాటారు. అటవీ శాఖ అధికారులు 160 మొక్కలను సరఫరా చేశారని ఎస్వో ఎం.సూర్యకళ చెప్పారు.

జలుమూరు: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి రక్షణ చర్యలు చేపట్టాలని ఆర్వీఎం సీఎంవో ఎం.శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక కేజీబీవీ పాఠశాల ఆవరణలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఏఈ బి.చంద్రమౌళి, కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారిణి జి.లత, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేజీబీవీల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం



మాట్లాడుతున్న కమ్యూనిటీ మొబలైజేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు

సారవకోట: జిల్లాలోని కేజీబీవీల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని కమ్యూనిటీ మొబలైజేషన్ కోఆర్డినేటర్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. ఆయన స్థానిక కేజీబీవీని గురువారం పరిశీలించారు. విద్యాలయ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో విద్యార్థి గణన 5వ స్థానంలో ఉందని తెలిపారు. జిల్లాలో 62శాతం వరకు విద్యార్థి గణన సేకరించామన్నారు. జిల్లాలో ఇంత వరకు రూ.4కోట్లు పైచిలుకు నిధులు ఆయా పాఠశాలలు వివిధ రూపాల్లో సేకరించాయని తెలిపారు. సెప్టెంబరు 1 నుంచి 15వరకు స్వచ్ఛ విద్యాలయాల పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. అలాగే సెప్టెంబరులో ఎస్ఎంసీ సభ్యులకు శిక్షణ ఇస్తామని తెలియజేశారు. ఈయనతో ఎ.సంజీవరావు, ఎస్వో అరుణనాయుడు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట



బోరు తవ్వకాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

నరసన్నపేట: పేదల అభ్యున్నతికి టీడీపీ పెద్దపీట వేస్తుందని జడ్పీటీసీ సభ్యురాలు చింతు శకుంతల అన్నారు. స్థానిక శివానగర్ కాలనీ, పాత బస్టాండ్‌లో 14వ ఆర్థిక సంఘ నిధులతో చేపట్టిన బోరు బావుల నిర్మాణాన్ని ఆమె శుక్రవారం ప్రారంభించారు. సర్పంచ్ గొద్దు చిట్టిబాబు మాట్లాడుతూ పంచాయతీలో 127 బోరుబావులు, ఐదు పథకాలతో తాగునీరు అందిస్తున్నామన్నారు. ఎంపీటీసీ సభ్యుడు తాళాభక్తుల గోవిందరావు, కింజరాపు రామారావు, బోయన సతీష్, గనగళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిరంతర కృషితోనే ఉజ్వల భవిష్యత్

నరసన్నపేట: విద్యార్థులు జీవితంలో స్థిరపడేందుకు నిరంతరం కృషి చేయాలని శ్రీకాకుళం మహిళా కళాశాల ప్రిన్సిపాల్ కణిత శ్రీరాములు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఫ్రెషర్స్‌డేలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం అధ్యాపకుల ఆధ్వర్యంలో భవిష్యనిధిని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ దుర్యోధనరావు, అధ్యాపకులు సురేఖ, పాత్రో, రవికుమార్, తిరుపతిరావు పాల్గొన్నారు.

ఓర్వలేకే మోహనరెడ్డిపై దాడి

నరసన్నపేట: నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహనరెడ్డి గెలుస్తారని ఓర్వలేక టీడీపీ నాయకులు దాడులకు పాల్పడ్డారని వైసీపీ నాయకులు ఆరంగి మురళీధర్, చింతు రామారావులు ఆరోపించారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. వైసీపీ అభ్యర్థి గెలుస్తారనే భయంతోనే దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

పోలాకి: పోలాకి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి ఇటీవల బదిలీపై వెళ్లిన పలువురు ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సత్కరించారు. బి.మల్లేశ్వరరావు, టి.పద్మావతి, యూ.సాయిశంకర్‌బాబు, బి.వెంకటరమణ, సీహెచ్.అరుణ, వి.మల్లేశ్వరరావు, ఎం.మాలతీభాయిలను ప్రధానోపాధ్యాయుడు బసవరాజు అధ్యక్షతన ఘనంగా సన్మానం చేశారు. సర్పంచ్ ప్రతినిధి లుకలాపు రాంబాబు, ఎస్ఎంసీ చైర్మన్ ఎం.బంగారుబాబు, వసతి గృహ సంక్షేమాధికారి వేణుగోపాలరావు, సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మణరావు, బి.రాజేంద్రనాయుడు, శ్రీనివాసరావు, సీఆర్పీ ఉష, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

వ్యవసాయ విస్తరణాధికారిగా శారద

జలుమూరు:మండల వ్యవసాయ విస్తరణాధికారిగా కూన శారద గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ వ్యవసాయ విస్తరణాధికారిగా పనిచేసిన పి.సుధారాణి బదిలీపై వెళ్లగా ఆ స్థానంలో శారద బాధ్యతలు చేపట్టినట్లు ఏవో డి.విజయభాస్కరరావు తెలిపారు.

వాడవాడలా చవితి శోభ

● ముమ్మరంగా మట్టి విగ్రహాల పంపిణీ
● ఉత్సవాలకు సర్వం సిద్ధం
● నిర్వాహకులకు పోలీసుల సూచనలు

జలుమూరు/నరసన్నపేట: వినాయక చవితి వేడుకలకు వాడ వాడలా వేదికలు సిద్ధమయ్యాయి. ముఖ్యంగా యువత వినాయక పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. వినాయక చవితి సందర్భంగా గురువారం నరసన్నపేట మార్కెట్‌తో పాటు మెయిన్ రోడ్డు జనంతో కిటకిటలాడింది.

ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

నరసన్నపేట మండలంలోని స్థానిక పుంబుకార్ ఫ్యాషన్స్ షాపు ఆధ్వర్యంలో గురువారం ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. షాపు యజమాని మురళీకృష్ణ ఆధ్వర్యంలో 2000 మట్టి వినాయక విగ్రహాలతో పాటు వినాయక వ్రత కల్పం పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నారాయణశెట్టి చంద్రమౌళి, బోయన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక హీరో షోరూం వద్ద అమ్మా భగవాన్ కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధి సడగాన సింహాచలం ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి బొమ్మలను పంపిణీ చేశారు.



జలుమూరు, నరసన్నపేటలలో మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

జనసేన ఆధ్వర్యంలో..

జలుమూరు మండలంలోని చల్లవానిపేట జంక్షన్‌లో గురువారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. లింగాలవలస గ్రామానికి చెందిన జనసేన అధ్యక్షుడు తంగి కృష్ణారావు ఆధ్వర్యంలో వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. మట్టి వినాయక విగ్రహాలతోపాటు నేరడు, మారేడు, ఉసిరికి పత్రిని భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో జనసేన సభ్యులు పాల్గొన్నారు.

చిట్టిచేతుల్లో మట్టి గణనాథులు

పోలాకి/సారవకోట: గంగివలస కేజీబీవీ బాలికలంతా సీఆర్టీ జ్యోతి ఆధ్వర్యంలో మట్టితో గణనాథుని విగ్రహాలను తయారు చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ బంకా చక్రధర్, ఎస్వో ఎం.సూర్యకళ చిన్నారులకు అభినందనలు తెలిపారు. అలాగే సారవకోట కేజీబీవీలో మట్టి విగ్రహాలు తయారు చేసిన విద్యార్థినులను టీడీపీ మండల అధ్యక్షుడు వరుదు రాఘవేంద్ర అభినందించారు.

అనుమతి తప్పనిసరి

జలుమూరు/ పోలాకి: గ్రామాల్లో నిర్వహిస్తున్న గణనాథుని వేడుకలకు పోలీసుల అనుమతి తప్పనిసరని జలుమూరు ఎస్ఐ ఎం.గోవింద తెలిపారు. అలాగే పోలాకి ఎస్ఐ ఎస్.అబ్రహం నిర్వాహకులకు పలు హెచ్చరికలు చేశారు. ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని, అశ్లీల చిత్రాలు, అసభ్యకర డాన్సులు చేయించరాదని హెచ్చరించారు.



మట్టి విగ్రహాల తయారీలో గంగివలస కేజీబీవీ విద్యార్థులు,
సారవకోట కేజీబీవీలో మట్టి విగ్రహాలు తయారు చేసిన విద్యార్థులను అభినందిస్తున్న స్థానిక నాయకులు

'ప్రభుత్వానికి అండగా ఉంటాం'



మాట్లాడుతున్న ఆర్ఎంపీ సంఘ నాయకులు

నరసన్నపేట: ఆర్ఎంపీ వైద్యులకు గుర్తింపు ఇచ్చిన టీడీపీ ప్రభుత్వానికి అండగా ఉంటామని ఆర్ఎంపీ వైద్యుల సంఘ నాయకులు కూర్మారావు, ప్రసాద్‌లు అన్నారు. వారు శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తమకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చేవిధంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

మాతృభాషపై మమకారం పెంచేందుకు కృషి

నరసన్నపేట: మాతృభాషపై మమకారం పెంచేందుకు విద్యార్థుల్లో అవగాహన పెంచుతున్నామని శ్రీజ్ఞానజ్యోతి పాఠశాల ప్రిన్సిపాల్ వెలమల భాస్కరరావు అన్నారు. స్థానిక శ్రీజ్ఞానజ్యోతి పాఠశాలలో ఈనెల 28న మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం వ్యాచరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు బోర రామారావు, పోగోటి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

నరసన్నపేట: స్థానిక హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు ఈనెల 20న బుక్‌చేసిన వారికి, ఈనెల 19న బుక్ చేసిన ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు మంగళవారం గ్యాస్ పంపిణీ చేయనున్నారు.

నరసన్నపేటలో సినిమాలు

శ్రీదేవి - నేనే రాజు.. నేనే మంత్రి
రాజేశ్వరి - వివేకం
శ్రీవెంకటేశ్వర - జయ జానకి నాయక